



# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక PEN POWER TELUGU DAILY ప్రశ్నించడం మన హక్కు




సంపుటి : 11 సంచిక : 222 పేజీలు :12 సంపాదకులు : గంట్యాడ అప్పారావు ప్రచురణ : ఒంగోలు శుక్రవారం 18 ఏప్రిల్ 2025 వెల : 5/-రూ॥
VOLUME :11 ISSUE : 222 PAGES :12 EDITOR : GANTYADA APPARAO PUBLISHED :ONGOLE FRI 18 APRIL 2025 PRICE : 5/- RS
Simultaneously Published form Ongole, Kakinada, Visakhapatnam, Circulated by Srikakulam, Vizianagaram, Eluru, Vijayawada, Guntur, Nelloru, Chittur, YSR Kadapa, Kurnool, Anantapur

## అమరావతికి వస్తున్న మోదీ... ఈ ప్రశ్నలకు సమాధానాలు చెప్పిన తర్వాతే రావాలి




- అమరావతికి మోదీ చేసిన సాయం చెంబుడు నీళ్లు, గుప్పెడు మట్టి మాత్రమేనన్న షర్మిల
- ఇప్పుడు మళ్లీ సున్నం కొట్టడానికి వస్తున్నారని విమర్శ
- హామీలన్నీ బుట్ట దాఖలు చేసి ఏ ముఖం పెట్టుకుని వస్తున్నారని ప్రశ్న

పెన్ పవర్ డెస్క్: ప్రధాని మోదీ మే 2న అమరావతిలో పర్యటించనున్న సంగతి తెలిసిందే. రాజధాని అమరావతి పునఃనిర్మాణ పనులను ఆయన ప్రారంభించనున్నారు. ఈ నేపథ్యం లో ఏపీ కాంగ్రెస్ చీఫ్ వైఎస్ షర్మిల కీలక వ్యాఖ్యలు చేశారు. అమరావతికి మోదీ చేసిన సాయం చెంబుడు నీళ్లు, గుప్పెడు మట్టి మాత్రమేనని ఆమె అన్నారు. ఆనాడు గాలి మోటార్లో తిరిగి ఆంధ్రుల నెత్తి మీద మట్టి కొట్టారని... ఇప్పుడు మళ్ళీ సున్నం కొట్టడానికి వస్తున్నారని విమర్శించారు. చివరకు ఆంధ్రుల ఆత్మగౌరవ ప్రతీక అమరావతిని 'మోదీ శంకుస్థాపనల ప్రాజెక్ట్' కింద మార్చేశారని మండిపడ్డారు. ఎక్స్ వేదికగా ఆమె ఈ వ్యాఖ్యలు చేశారు. లరాజధాని నిర్మాణంపై

వివరాలు 2లో..

## నీకు, నీ అన్నకు పదవులు ఇస్తే చాలా...
# ఇక మాట్లాడరా?

- తిరుమలలో జరుగుతున్న అపచారాలపై పవన్ మాట్లాడటం లేదన్న రోజా
- గోవుల మరణాలను బయటపెట్టిన భూమనపై కేసులు పెట్టాలనడం సరికాదని వ్యాఖ్య
- గోవులు చనిపోతుంటే పవన్ స్పందించడం లేదని మండిపాటు
- ప్రభుత్వ తప్పుల్లో పవన్ భాగస్వామ్యం ఉందన్న రోజా గోశాల పరిస్థితి ప్రజలందరికీ తెలియాలని వ్యాఖ్య




పెన్ పవర్ డెస్క్:మీకు, మీ అన్నకు పదవులు, ప్యాకేజీలు ఇస్తే చాలా? మీ నోరు పెగలదా? అంటూ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పై వైసీపీ నాయకురాలు, మాజీ మంత్రి రోజా మండిపడ్డారు. సనాతన ధర్మం గురించి మాట్లాడే మీరు... ఈరోజు తిరుమలలో ఎన్నో అపరాచాలు, ఘోరాలు జరుగుతున్నా ఎందుకు మాట్లాడటం లేదని ప్రశ్నించారు. ప్రభుత్వాన్ని ఎందుకు నిలదీయడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. సనాతన ధర్మంలో గోమాతలను పూజిస్తారని... ఈరోజు గోశాలలో గోవులు చనిపోతుంటే ఎందుకు స్పందించడం లేదని రోజా అన్నారు. దేవుడితో ఎవరూ పెట్టుకోవద్దని చెప్పారు. తిరుమల విషయంలో ఎవరు తప్పులు చేసినా ఎంత పెద్దవారైనా కేసులు పెట్టాలని... కానీ, గోశాలలో జరిగిన విషయాన్ని బయటపెట్టిన భూమన కరుణాకర్ రెడ్డిపై కేసులు పెట్టాలని అనడం సరికాదని అన్నారు. గోశాల పరిస్థితికి కారణమైన వారిపై కేసులు పెట్టి, అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. కూటమి ప్రభుత్వం చేస్తున్న తప్పుల్లో పవన్ కల్యాణ్ కు కూడా భాగస్వామ్యం ఉందని రోజా అన్నారు. పవన్ ఏడు కొండల మెట్లను కడగాలని చెప్పారు. టీటీడీ గోశాలలో వందకు పైగా గోవులు మరణించాయని భూమన కరుణాకర్ రెడ్డి ఆరోపించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో గోశాల వద్దకు రావాలంటూ కూటమి నేతలు సవాల్ విసిరారు. కేవలం గన్ మన్లతోనే గోశాలకు వెళ్లాలని, అనుచరులతో కలిసి వెళ్లవద్దని భూమనకు పోలీసులు షరతు విధించారు. కానీ, పెద్ద సంఖ్యలో అనుచరులతో కలిసి గోశాలకు వెళ్లేందుకు భూమన ఇంటి నుంచి బయటకు రావడంతో వారిని పోలీసులు అడ్డుకున్నారు. దీంతో భూమన, వైసీపీ ఎంపీ రోడ్డుపై పడుకుని నిరసన వ్యక్తం చేశారు. వారికి మద్దతుగా రోజా అక్కడకు వెళ్లి నిరసనలో పాల్గొన్నారు. దీనిపై రోజా మాట్లాడుతూ... మీరు చెప్పినట్టుగా గోశాలకు భూమన ఒక్కరినే రమ్మంటే వస్తారని... లేదా మమ్మల్ని అందరినీ రమ్మంటే వస్తామని అన్నారు. గోశాలలోని పరిస్థితి ప్రజలకు తెలవాలని చెప్పారు. కలియుగ దైవం వేంకటేశ్వరస్వామితో పెట్టుకుంటే ఏమవుతుందో అందరికీ తెలుసని... చంద్రబాబుకు కూడా ఆ విషయం తెలుసని, పవన్ కల్యాణ్ కు ఈ మధ్యనే కొంచెం అర్థమయిందని అన్నారు.

వివరాలు 2లో..

## మా కూటమి ప్రభుత్వానికి సహకరించండి

### బ్యాంకర్స్ కు మంత్రి నాదెండ్ల మనోహర్ పిలుపు

- మంత్రి నాదెండ్ల అధ్యక్షత బ్యాంకర్స్ తో సమావేశం
- రేషన్ కోసం ప్రజలు ప్రతి నెలా ఎదురుచూస్తున్నారని వెల్లడి
- రేషన్ అవసరమైన ప్రజలకు, రైతులకు బ్యాంకర్లు అండగా ఉండాలని విజ్ఞప్తి



పెన్ పవర్ డెస్క్: ప్రభుత్వం అందించే రేషన్ కోసం చాలామంది ప్రజలు ప్రతినెలా ఎదురుచూ స్తున్నారని, రేషన్ అందించేందుకు, రైతుకు అండగా నిలబడేందుకు బ్యాంకర్స్ సహకరించాలని మంత్రి నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు. విజయవాడ కానూరులో సివిల్ సప్లైస్ భవన్ లో మంత్రి నాదెండ్ల మనోహర్ అధ్యక్షతన బ్యాంకర్స్ తో సమావేశం జరిగింది. గత ప్రభుత్వం రైతులకు చెల్లించవలసిన బకాయిలు చెల్లించకుండా... 1,674 కోట్ల రూపాయల బకాయిలను వదిలి వెళ్ళిందని అన్నారు. కూటమి ప్రభుత్వం

వివరాలు 2లో..

## హైకోర్టులో మిథున్ రెడ్డికి కొంత ఊరట, కొంత ఎదురుదెబ్బ

- ఏపీ లిక్కర్ స్కామ్ కేసు
- సిట్ విచారణకు మిథున్ తరపు న్యాయవాదులను అనుమతించిన హైకోర్టు
- ఆడియో, వీడియో రికార్డింగ్ కు ఆదేశాలివ్వాలన్న అభ్యర్థనను తిరస్కరించిన న్యాయస్థానం




పెన్ పవర్ డెస్క్:ఏపీ లిక్కర్ స్కామ్ లో ఆరోపణలు ఎదుర్కొంటున్న వైసీపీ ఎంపీ మిథున్ రెడ్డికి ఏపీ హైకోర్టులో కొంత ఊరట, కొంత ఎదురుదెబ్బ తగిలింది. మద్యం కుంభంకోణం కేసుకు సంబంధించిన రేపు ఉదయం తమ ముందు విచారణకు హాజరుకావాలంటూ సిట్ అధికారులు నోటీసులు జారీ చేశారు. ఈ క్రమంలో ఏపీ హైకోర్టులో మిథు న్ రెడ్డి వేసిన పిటిషన్ పై ఈరోజు విచారణ జరిగింది. తనను న్యాయ వాదుల సమక్షంలో విచారించాలనే మిథున్ రెడ్డి విన్నపం పట్ల హైకోర్టు సానుకూలంగా స్పందించింది. విచారణ అధికారులు చేయి చేసుకుని,

వివరాలు 2లో..

## భూమన కుమారుడు అభినయ్ రెడ్డిని అదుపులోకి తీసుకున్న పోలీసులు

- టీటీడీ గోశాలలోకి అడుగు పెట్టేందుకు యత్నించిన భూమన అభినయ్ రెడ్డి
- ఛాలెంజ్ ను స్వీకరించి వచ్చామన్న అభినయ్ రెడ్డి
- భూమన కరుణాకర్ రెడ్డి ఇంటి వద్ద ఉద్రిక్తత



పెన్ పవర్ డెస్క్: వైసీపీ నేత, టీటీడీ మాజీ ఛైర్మన్ భూమన కరుణా కర్ రెడ్డి కుమారుడు భూమన అభినయ్ రెడ్డిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. టీటీడీ గోశాలలోకి అడుగు పెట్టేందుకు యత్నించిన అభినయ్ ను అదుపులోకి తీసుకుని అక్కడి నుంచి తరలించారు. ఈ సందర్భంగా అభినయ్ రెడ్డి మాట్లాడుతూ... గోశాలకు రావాలంటూ టీడీపీ చేసిన ఛాలెంజ్ ను స్వీకరించి గోశాలకు వచ్చామని... కానీ, అధికారాన్ని అడ్డం పెట్టుకుని టీడీపీ తమను అడ్డుకుందని విమర్శించారు. సవాళ్లను స్వీకరించి వచ్చినప్పుడు పోలీసులతో తమను అడ్డుకోవడం ఏమిటని ప్రశ్నించారు. రమ్మంటారు...

వివరాలు 2లో..

## ఏపీలో ఎస్సీ వర్గీకరణ ఆర్డినెన్స్ జారీ

- ఇటీవలే ఎస్సీ వర్గీకరణ ముసాయిదా ఆర్డినెన్స్ కు కేబినెట్ ఆమోదం
- తాజాగా గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ ఆమోదంతో గెజిట్‌ను జారీ
- ఈ మేరకు న్యాయశాఖ కార్యదర్శి ప్రతిభాదేవి ఉత్తర్వులు





పెన్ పవర్ డెస్క్: రెండు రోజుల కిందట ఏపీ సీఎం చంద్రబాబు అధ్యక్షతన సమావేశమైన రాష్ట్ర కేబినెట్ పలు కీలక నిర్ణయాలు తీసుకున్న విషయం తెలిసిందే. ఇందులో భాగంగా సుదీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న షెడ్యూల్డ్ కులాల (ఎస్సీ) వర్గీకరణకు సంబంధించిన ముసాయిదా ఆర్డినెన్స్‌కు మంత్రిమండలి ఆమోదం తెలిపింది. ఈ క్రమంలో, ఈరోజు ఏపీ ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ ఆర్డినెన్స్ జారీ చేసింది. గవర్నర్

వివరాలు 2లో..

## రాష్ట్రపతికి సుప్రీంకోర్టు ఆదేశాలు...


### 'అణు క్షిపణి' అంటూ ఉపరాష్ట్రపతి ఘాటు వ్యాఖ్యలు

- ఇటీవల బిల్లుల ఆమోదంపై రాష్ట్రపతికి గడువు విధిస్తూ సుప్రీం తీర్పు
- న్యాయవ్యవస్థపై ఉపరాష్ట్రపతి జగ్‌దీప్ ధన్‌ఖడ్ విమర్శలు
- రాష్ట్రపతిని కోర్టులు ఆదేశించలేవని, ఆర్టికల్ 142 దుర్వినియోగమవుతోందని వ్యాఖ్య
- ఢిల్లీ హైకోర్టు జడ్జి నివాసంలో నగదు పట్టివేత కేసు దర్యాప్తు జాప్యంపై ప్రశ్నలు
- న్యాయమూర్తులపై ఎఫ్ఐఆర్ నమోదుకు ప్రత్యేక విధానాన్ని తప్పుపట్టిన ఉపరాష్ట్రపతి



వివరాలు 2లో..

## లిక్కర్ కేసు... సిట్ విచారణకు డుమ్మా కొట్టిన విజయసాయిరెడ్డి



- విచారణకు వస్తానని సిట్ అధికారులకు తెలిపిన విజయసాయిరెడ్డి
- విజయసాయి విచారణ కోసం అన్ని ఏర్పాట్లు చేసిన సిట్ అధికారులు
- తాను ఈరోజు విచారణకు రావడం లేదని సమాచారం పంపిన విజయసాయి

పెన్ పవర్ డెస్క్:ఏపీ లిక్కర్ స్కామ్ కేసులో సిట్ విచారణకు రాజ్యసభ మాజీ సభ్యుడు విజయసాయిరెడ్డి డుమ్మా కొట్టారు. ఈ నెల 18వ తేదీన విచారణకు రావాలంటూ విజయసాయికి సిట్ అధికారులు నోటీసులు పంపారు. అయితే, 18వ తేదీన విచారణకు రాలేనని... ఆ రోజున తనకు ముందే నిర్ణయించుకున్న పనులు ఉన్నాయని... తాను ఒక రోజు ముందుగానే 17వ తేదీన విచారణకు వస్తానని సిట్ అధికారులకు విజయసాయి సమాచారం పంపారు. దీనికి సిట్ అధికారులు అంగీకరించారు. విజయసాయి విచారణ కోసం విజయవాడ పోలీస్ కమిషనర్ ఆఫీస్ లోని సిట్ కార్యాలయంలో అన్ని ఏర్పాట్లు చేశారు. సీపీ కార్యాలయం ఎదుట కూడా భారీ భద్రతను ఏర్పాటు చేశారు. సిట్ విచారణ బృందం కూడా అక్కడకు చేరుకుంది. మధ్యాహ్నం అయినప్పటికీ విజయసాయి అక్కడకు చేరుకోలేదు. విచారణకు విజయసాయి డుమ్మా కొట్టారు. అయితే, కొన్ని

వివరాలు 2లో..

## 2029 తర్వాత నరేంద్ర మోదీ ఉండేది జైల్లోనే

### 'ఏయ్ మోదీ' అంటూ అద్దంకి దయాకర్ సంచలన వ్యాఖ్యలు

- బ్రిటీష్ వాళ్లకే భయపడని పార్టీ కాంగ్రెస్ అన్న అద్దంకి దయాకర్
- మోదీ, అమిత్ షా కేడీలు అంటూ ధ్వజం
- దేశం కోసం ప్రాణాలు అర్పించిన కుటుంబం మీద కక్ష కట్టారని ఆరోపణ

పెన్ పవర్ డెస్క్:2029 తర్వాత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జైలులోనే ఉంటారని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. హైదరాబాద్‌లోని ఈడీ కార్యాలయం ఎదుట కాంగ్రెస్ పార్టీ చేపట్టిన ధర్నాలో ఆయన పాల్గొన్నారు.

వివరాలు 2లో..




## కశ్మీర్ ఎప్పటికీ మా జీవనాడి

- ఇస్లామాబాద్‌లో ఓవర్సీస్ పాకిస్థానీస్ కన్వెన్షన్
- కశ్మీర్ ను విస్మరించబోమని పాక్ ఆర్మీ చీఫ్ జనరల్ అసిమ్ మునీర్ పునరుద్ఘాటన
- విదేశాల్లోని పాకిస్థానీయులు దేశ రాయబారులని వ్యాఖ్య
- పాకిస్థాన్ ఏర్పాటు గాథను పిల్లలకు చెప్పాలని సూచన

వివరాలు 2లో..



## ఎడిటర్ వ్యూ

### తవ్వకాలకు ఇంకా సమయం ఉందట.. ప్రస్తుతం టన్నెల్ లో ఏం జరుగుతుందంటే?

శ్రీశైలం ఎడమ కాల్వ సొరంగంలో సహాయక చర్యలు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. నేటికి సహాయక చర్యలు యాభై ఐదు రోజులకు చేరుకున్నాయి. సొరంగంలోపల నిన్నటి నుంచి తవ్వకాలు ప్రారంభమయినట్లు అక్కడ సహాయక పనులను పర్యవేక్షిస్తున్న ఉన్నతాధికారులు తెపారు. సొరంగం లోపు బండరాళ్లు, బురదను, టీబీఎం మిషన్ శిధిలాలను తొలగించే ప్రక్రియలో కూడా వేగం అందుకుంది. ఎప్పటికప్పుడు సహాయక బృందాలతో సమీక్షలు జరుపుతూ చర్యలు తీసుకుంటున్నారు. మరో ఆరుగురి మృతదేహాలను వెలికి తీసేంత వరకూ సహాయక చర్యలు కొనసాగుతాయని ఉన్నతాధికారులు చెబుతున్నారు. కానీ అక్కడ పరిస్థితులు మాత్రం అంత అనుకూలంగా లేవు.

**సహాయక బృందాలు...**

ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్, హైడ్రా, సింగరేణి, దక్షిణ మధ్య రైల్వేతో పాటు అనేక బృందాలు నిరంతరం పనిచేస్తున్నాయి. కేంద్రం నుంచి వచ్చి యాభై నాలుగు రోజు ల నుంచి ఇక్కడే ఉన్న ఎన్డీఆర్ఎఫ్ సిబ్బంది కూడా ఈ ఆపరేషన్ ను వీలయినంత మేరకు త్వరగా పూర్తి చేయాలన్న ఛాలెంజ్ ను తీసుకుని పనిచేస్తుంది. అన్ని రకాలుగా ప్రయత్నిస్తుంది. అత్యాధునిక పరికరాలను ఉపయోగించి టన్నెల్ లో పనులు చేపట్టారు. టన్నెల్ లోపల చిక్కుకున్న వారు బతికే అవకాశం లేదు. ఎందుకంటే ఇప్పటికే ప్రమాదం జరిగి యాభై ఐదు రోజులు అవుతుండటంతో బతికే ఛాన్సే లేదు. కనీసం మృతదేహాలు పాడయి పోకముందే వాటిని బంధువులకు అప్పగించాలన్న ఉద్దేశ్యంతో సహాయక బృందాలు పనిచేస్తున్నాయి.

**ఇంకా తవ్వాల్సి ఉంది....**

మరో యాభై మీటర్ల పొడవు, మూడు మీటర్ల ఎత్తులో సహాయక చర్యలు చేపట్టాల్సి ఉంది. ఇప్పటికే కన్వేయర్ బెల్ట్ ను సిద్ధం చేయడంతో మట్టిని, బండరాళ్లను వేగంగా బయటకు తరలిస్తున్నట్లు అధికారులు తెలిపారు. అలాగే టీబీఎం మిషన్ శకలాలను కూడా జాగ్రత్తగా బయటకు తీసుక వస్తున్నరు. దీనికి లోకో ట్రైన్ ను ఉపయోగిస్తున్నారు. లోపల ఉన్న నీటిని తొలగించే ప్రక్రియ కూడా వేగంగా జరుగుతుందని అధికారులు చెబుతున్నారు. ఎప్పటికప్పుడు రాష్ట్ర ప్రభుత్వానికి పనుల పరోగతిపై అప్ డేట్ ఇస్తున్నామని, వారి నుంచి సలహాలు తీసుకోవడమే కాకుండా, నిపుణుల సూచనల మేరకు సహాయక చర్యలు కొనసాగిస్తున్నట్లు ప్రత్యేక అధికారి శివశంకర్ తెలిపారు.

# ఏపీలో ఎస్సీ వర్గీకరణ ఆర్డినెన్స్ జారీ

- మొదటి పేజీ తరువాయి

జస్టిస్ అబ్దుల్ నజీర్ ఆమోదం అనంతరం ఇందుకు సంబంధించిన గెజిట్‌ను న్యాయశాఖ జారీ చేసింది. ఈ మేరకు న్యాయశాఖ కార్యదర్శి ప్రతిభాదేవి ఉత్తర్వులు ఇచ్చారు. ఇక, ఎస్సీ వర్గీకరణ ముసాయిదా ఆర్డినెన్స్ ప్రకారం 59 ఉపకులాలను మూడు గ్రూపులుగా విభజించినట్లు మంత్రి డోలా బాలవీరాంజనేయస్వామి ఇటీవల మీడియాకు తెలిపారు. గ్రూప్-1లోని 12 ఉపకులాలకు 1 శాతం, గ్రూప్-2లోని 18 ఉపకులాలకు 6.5 శాతం, గ్రూప్-3లోని 29 ఉపకులాలకు 7.5 శాతం రిజర్వేషన్లు వర్తింపజేయనున్నట్లు ఆయన వివరించారు. విద్య, ఉద్యోగాల్లో రిజర్వేషన్ ఫలాలు అన్ని ఉపకులాలకు సమానంగా అందేలా 200 పాయింట్ల రోస్టర్ విధానాన్ని అమలు చేయనున్నట్లు మంత్రి పేర్కొన్నారు.

**గ్రూప్-1 (1% రిజర్వేషన్)**

ఈ గ్రూపులో రెల్లి కులంతో పాటు మొత్తం 12 ఉపకులాలు ఉన్నాయి. వీటికి కలిపి 1 శాతం రిజర్వేషన్‌ను కేటాయించారు.

ఈ గ్రూపులోని ఉపకులాలు: బవురి, చచాటి, చండాల, దండాసి, డొమ, ఘాసి, గొడగలి, మెహతర్, పాకీ, పామిడి, రెల్లి, సాప్రు.

**గ్రూప్-2 (6.5% రిజర్వేషన్**

మాదిగ కులంతో పాటు మొత్తం 18 ఉపకులాలను గ్రూప్-2గా వర్గీకరించారు. ఈ గ్రూపునకు 6.5 శాతం రిజర్వేషన్లు దక్కనున్నాయి.

ఈ గ్రూపులోని ఉపకులాలు: అరుంధతీయ, బిందల, చమార్, చంభార్, దక్కల్, ఢోర్, గొదారి, గోసంగి, జగ్గాలి, జంబువులు, కొలుపులవాండ్లు, మాదిగ, మాదిగ దాసు, మాంగ్, మాంగ్ గరోడి, మాతంగి, సమగార, సింధోలు.

**గ్రూప్-3 (7.5% రిజర్వేషన్)**

మాల కులంతో పాటు అత్యధికంగా 29 ఉపకులాలు ఈ గ్రూపులో ఉన్నాయి. గ్రూప్-3కి అత్యధికంగా 7.5 శాతం రిజర్వేషన్లు కేటాయించడం జరిగింది.

ఈ గ్రూపులోని ఉపకులాలు: ఆది ద్రవిడ, అనముక్, అరయ మాల, అర్వ మాల, బారికి,

బ్యాగర, చలవాది, ఎల్లమలవార్, హొలేయ, హొలేయ దాసరి, మదాసి కురువ, మహర్, మాల, మాల దాసరి, మాల దాసు, మాల హన్నాయి, మాలజంగం, మాల మస్తి, మాల సాలె, మాల సన్యాసి, మన్నే, మండల, సంబన్, యాతల, వల్లువన్, ఆది ఆంధ్ర, మస్తి, మిట్టా అయ్యలవార్, పంచమ.

# కశ్మీర్ ఎప్పటికీ మా జీవనాడి

**పెన్ పవర్ డెస్క్:**పాకిస్థాన్ ఆర్మీ చీఫ్ జనరల్ అసిమ్ మునీర్ మరోసారి కశ్మీర్ అంశంపై కీలక వ్యాఖ్యలు చేశారు. కశ్మీర్ తమకు జీవనాడి వంటిదని, దాన్ని ఎన్నటికీ విస్మరించే ప్రసక్తే లేదని ఆయన స్పష్టం చేశారు. ఇస్లామాబాద్‌లో జరిగిన ఓవర్సీస్ పాకిస్థానీస్ కన్వెన్షన్‌లో మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. అంతర్జాతీయ వేదికలపై పలుమార్లు వ్యతిరేకత ఎదురైనప్పటికీ, కశ్మీర్ విషయంలో పాకిస్థాన్ తన పాత వైఖరినే కొనసాగిస్తున్నట్లు మునీర్ మాటలు సూచిస్తున్నాయి. కశ్మీర్ అంశంపై తమ వైఖరి చాలా స్పష్టంగా ఉందని మునీర్ పునరుద్ఘాటించారు. "కశ్మీర్ సోదరులను మేం అలా వదిలేయం" అంటూ కశ్మీర్‌పై తమ విధానంలో మార్పు లేదని ఆయన తేల్చిచెప్పారు. ఈ వ్యాఖ్యల ద్వారా కశ్మీర్ అంశాన్ని పాకిస్థాన్ అంత తేలిగ్గా వదిలిపెట్టదని ఆయన మరోసారి సంకేతాలు పంపారు. ఈ సమావేశంలో విదేశాల్లో నివసిస్తున్న పాకిస్థానీయులను ఉద్దేశించి మునీర్ ప్రసంగించారు. "విదేశాల్లో ఉన్న మీరంతా పాకిస్థాన్ రాయబారులు. మీరు ఉన్నతమైన భావజాలం, సంస్కృతికి చెందినవారనే విషయాన్ని మర్చిపోవద్దు. హిందువులతో పోలిస్తే మన సంస్కృతి, సంప్రదాయాలు, ఆశయాలు భిన్నమని మన పూర్వీకులు భావించారు. అదే రెండు దేశాల సిద్ధాంతానికి పునాది వేసింది. ఈ దేశం కోసం మన పెద్దలు ఎంతో పోరాడారు. ఈ గాథను తర్వాతి తరాలకు చెప్పడం మర్చిపోవద్దు. అప్పుడే వారికి పాకిస్థాన్‌తో ఉన్న బంధం బలంగా ఉంటుంది" అని అన్నారు. దేశంలో ఉగ్రవాద కార్యకలాపాల వల్ల పెట్టుబడులు రాకపోవచ్చని కొందరు భయపడుతున్నారని ప్రస్తావిస్తూ, "ఉగ్రవాదులు దేశ భవిష్యత్తును హరించగలరని మీరు భావిస్తున్నారా?" అని మునీర్ పరోక్షంగా ప్రశ్నించారు. పాకిస్థాన్‌కు బలోచిస్థాన్ గర్వకారణమని కూడా ఆయన వ్యాఖ్యానించారు.

# 2029 తర్వాత నరేంద్ర మోదీ ఉండేది జైల్లోనే

- మొదటి పేజీ తరువాయి

ఈ సందర్భంగా మాట్లాడుతూ, నరేంద్ర మోదీ పదవీకాలం 2029 వరకేనని అన్నారు. ఆ తర్వాత ఆయనను తరిమికొట్టే రోజులు వస్తాయని హెచ్చరించారు. ఏఐసీసీ అగ్ర నాయకుడు రాహుల్ గాంధీని రాజకీయంగా ఎదుర్కోలేక కేంద్ర ప్రభుత్వం ఆయనపై అక్రమ కేసులు పెడుతోందని దయాకర్ ఆరోపించారు. "ఏయ్ మోదీ, బీజేపీ మోదీ, బ్రిటిష్ వారికే భయపడని కాంగ్రెస్ ఇది. బీజేపీకి భయపడుతుందని ఎలా అనుకుంటున్నారు? మోదీ, అమిత్ షా కేడీలు. దేశం కోసం ప్రాణాలర్పించిన కుటుంబం మీద వీరు కక్ష కట్టారు" అని తీవ్రంగా విమర్శించారు. స్వతంత్ర్య సంగ్రామంలో బీజేపీ పాత్ర ఎక్కడ ఉందో చెప్పాలని నిలదీశారు. సెంటు భూమి, ఇల్లు కూడా లేని గాంధీ కుటుంబం మీద కేసులు పెట్టి బెదిరించాలని చూస్తున్నారని ఆరోపించారు. తాము అధికారంలోకి వచ్చాక మోదీపై కేసు పెట్టి జైలుకు పంపలేమా? అని ప్రశ్నించారు. దొంగతనం చేసి రాహుల్ గాంధీ, సోనియా గాంధీపై కేసులు పెడతారా

అని ధ్వజమెత్తారు. మోదీ వంటి నాయకుడిని ఆరెస్సెస్ దేశానికి ఇచ్చిందని విమర్శించారు. ఆరెస్సెస్ విధానం ఇదేనా అని ప్రశ్నించారు.కాంగ్రెస్ ప్రేమను పంచుతుంటే, మోదీ ద్వేషం పంచుతున్నారని వ్యాఖ్యానించారు. విడగొట్టే మోదీని తరిమికొట్టేది కాంగ్రెస్ మాత్రమేనని అన్నారు. మోదీ ప్రజాస్వామ్య ద్రోహి అని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీకి లోక్‌సభ ఎన్నికల్లో 99 సీట్లు వస్తేనే బీజేపీ భయపడుతోందని, ఇక గెలిస్తే ఎలా ఉంటుందోనని ఆందోళన చెందుతున్నారని ఆయన అన్నారు.

# హైకోర్టులో మిథున్ రెడ్డికి కొంత ఊరట, కొంత ఎదురుదెబ్బ

- మొదటి పేజీ తరువాయి

దుర్భాషలాడే ప్రమాదం ఉందని మిథున్ రెడ్డి కోర్టు దృష్టికి తీసుకొచ్చారు. దీంతో, విచారణ సమయంలో మిథున్ తరపు న్యాయవాదులను సిట్ కార్యాలయంలోకి అనుమతించాలని కోర్టు ఆదేశించింది. అయితే, విచారణకు న్యాయవాదులు ఆటంకం కలిగించవద్దని తెలిపింది. విచారణ సందర్భంగా ఆడియో, వీడియో రికార్డు చేసేలా ఆదేశాలు ఇవ్వాలన్న మిథున్ రెడ్డి విన్నపాన్ని కోర్టు తిరస్కరించింది. సీసీటీవీలో కనిపించేలా విచారణ జరపాలని సిట్ ను ఆదేశించింది. ఆడియో, వీడియో రికార్డింగ్ కు అనుమతిని ఇవ్వలేమని పిటిషనర్ కు తెలిపింది. మిథున్ రెడ్డి రేపు ఉదయం 10 గంటలకు విజయవాడ సీపీ కార్యాలయంలోని సిట్ కార్యాలయానికి రావాల్సి ఉంది.

మరోవైపు మిథున్ రెడ్డికి సుప్రీంకోర్టు ఇప్పటికే స్వల్ప ఊరటను కల్పించింది. తాము తదుపరి ఉత్తర్వులు ఇచ్చేంత వరకు మిథున్ రెడ్డిని అరెస్ట్ చేయవద్దని ఆదేశాలు జారీ చేసింది. విచారణకు సహకరించాలని మిథున్ రెడ్డిని ఆదేశించింది.

# రాష్ట్రపతికి సుప్రీంకోర్టు ఆదేశాలు... 'అణు క్షిపణి' అంటూ ఉపరాష్ట్రపతి ఘాటు వ్యాఖ్యలు

- మొదటి పేజీ తరువాయి

భారత ఉపరాష్ట్రపతి జగ్‌దీప్ ధన్‌ఖడ్ న్యాయవ్యవస్థ పనితీరుపై, సుప్రీంకోర్టు ఇటీవల ఇచ్చిన కొన్ని తీర్పులపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. రాష్ట్రపతి, గవర్నర్‌లు బిల్లులను ఆమోదించడానికి సుప్రీంకోర్టు గడువు నిర్దేశించడాన్ని, అలాగే ఢిల్లీ హైకోర్టు న్యాయమూర్తి నివాసంలో భారీ నగదు పట్టుబడిన ఘటనపై దర్యాప్తు జరుగుతున్న తీరును ఆయన బహిరంగంగా ప్రశ్నించారు. రాజ్యసభ ఇంటర్న్‌ల ఆరవ బ్యాచ్‌ను ఉద్దేశించి ప్రసంగించిన ధన్‌ఖడ్, ఇటీవల సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును ప్రస్తావిస్తూ, రాష్ట్రపతికి కోర్టులు ఆదేశాలు జారీ చేసే పరిస్థితి ఉండకూడదని అన్నారు. "రాజ్యాంగాన్ని పరిరక్షిస్తానని, సంరక్షిస్తానని, కాపాడతానని ప్రమాణం చేసిన రాష్ట్రపతి అత్యంత ఉన్నత స్థానంలో ఉంటారు. అలాంటిది ఇటీవల ఒక తీర్పు ద్వారా రాష్ట్రపతికి ఆదేశాలు జారీ అయ్యాయి. మనం ఎటువైపు వెళుతున్నాం? దేశంలో ఏం జరుగుతోంది?" అని ప్రశ్నించారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 142 (సుప్రీంకోర్టుకు ప్రత్యేక అధికారాలు) న్యాయవ్యవస్థ చేతిలో 24 గంటలూ అందుబాటులో ఉండే 'అణు క్షిపణి'గా మారిందని, ఇది ప్రజాస్వామ్య శక్తులకు వ్యతిరేకంగా ఉందని ఆయన ఘాటుగా వ్యాఖ్యానించారు. న్యాయమూర్తులే చట్టాలు చేసే, కార్యనిర్వాహక విధులు నిర్వర్తించే, సూపర్ పార్లమెంటుగా వ్యవహరించే పరిస్థితి ఏర్పడుతోందని, వారికి చట్టం వర్తించకపోవడంతో జవాబుదారీతనం లోపిస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు.

శాసనసభ రెండోసారి ఆమోదించిన బిల్లులపై రాష్ట్రపతి లేదా గవర్నర్ నిర్ణీత గడువులోగా నిర్ణయం తీసుకోవాలని, లేదంటే అవి చట్టాలుగా పరిగణించబడతాయని సుప్రీంకోర్టు తమిళనాడు కేసులో ఇటీవల పేర్కొన్న నేపథ్యంలో ఉపరాష్ట్రపతి ఈ వ్యాఖ్యలు చేయడం ప్రాధాన్యత సంతరించుకుంది. రాష్ట్రపతి విధులు కూడా ఆర్టికల్ 201 ప్రకారం న్యాయ సమీక్షకు లోబడి ఉంటాయని ఆ తీర్పులో ధర్మాసనం పేర్కొంది.

మార్చి 14-15 తేదీల్లో ఢిల్లీ హైకోర్టు న్యాయమూర్తి నివాసంలో భారీగా నగదు పట్టుబడిన ఘటనను కూడా ధంకర్ ప్రస్తావించారు. ఈ ఘటన మార్చి 21న ఒక పత్రిక కథనంతో గానీ వెలుగులోకి రాలేదని, ఈ జాప్యం ఆమోదయోగ్యమేనా అని ప్రశ్నించారు. ఈ వ్యవహారంలో సుప్రీంకోర్టు నుంచి అధికారిక సమాచారం వచ్చిందని,

అది తప్పు జరిగిందనే సూచనలు ఇచ్చిందని, విచారణ అవసరాన్ని నొక్కి చెప్పిందని అన్నారు. అయితే, నెల రోజులు గడిచినా ఈ కేసులో పురోగతి లేకపోవడంపై ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు. "ఈ దేశంలో ఎవరిపైనైనా, నాతో సహా ఏ రాజ్యాంగ పదవిలో ఉన్న వ్యక్తిపైనైనా ఎఫ్ఐఆర్ నమోదు చేయవచ్చు. కానీ న్యాయమూర్తుల విషయంలో మాత్రం నేరుగా ఎఫ్ఐఆర్ నమోదు చేయలేని పరిస్థితి ఉంది" అని ధన్‌ఖడ్ అన్నారు. రాజ్యాంగం ప్రకారం విచారణ నుంచి మినహాయింపు కేవలం రాష్ట్రపతి, గవర్నర్లకు మాత్రమే ఉందని, న్యాయమూర్తులకు ఈ రక్షణ ఎలా లభించిందని ఆయన ప్రశ్నించారు. "ఈ ఘటన నా ఇంట్లో జరిగి ఉంటే, దర్యాప్తు రాకెట్ వేగంతో జరిగేది. కానీ ఇప్పుడు కనీసం ఎడ్లబండి వేగంతో కూడా సాగడం లేదు" అని ధన్‌ఖడ్ వ్యాఖ్యానించారు.

# మా కూటమి ప్రభుత్వానికి సహకరించండి

- మొదటి పేజీ తరువాయి

వచ్చిన తర్వాత రైతులు చెల్లించవలసిన బకాయిలను చెల్లించడం జరిగిందని వివరించారు. కూటమి ప్రభుత్వం వచ్చిన 9 నెలల కాలంలో దాదాపు 24 వేల కోట్ల రూపాయలను చెల్లించిందని చెప్పారు. సంస్కరణల్లో భాగంగా నూతన సాంకేతిక విధానం అవలంబించి ధాన్యం కొనుగోలుకు వాట్సాప్ విధానం ప్రవేశపెట్టిందన్నారు. వాట్సాప్ విధానంలో 17 వేల మంది రైతులు ధాన్యం అమ్మకం జరిపారన్నారు.. ఖరీఫ్ మాసంలో ఆరు లక్షల మంది రైతుల నుంచి 38 లక్షల మెట్రిక్ టన్నులు ధాన్యం కొనుగోలు చేసినట్టు తెలిపారు. ధాన్యం కొనుగోలు జరిగిన 24 గంటల్లో రైతుల ఖాతాలో నగదు జమ కావడంతో వారు ఆనందంగా ఉన్నారన్నారు. అదేవిధంగా రేషన్ పక్కదారి పట్టకుండా రేషన్ మాఫియాపై ఉక్కు పాదం మోపడం జరిగిందని నాదెండ్ల మనోహర్ వెల్లడించారు. నూతన సాంకేతిక విధానంతో కొత్త రేషన్ కార్డులు అందించబోతున్నామని తెలిపారు. ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ ఉపయోగించి ప్రతి వేర్ హౌస్ గోడౌన్ వద్ద ఏఐ కెమెరాలను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. రాష్ట్రంలో పారదర్శక పాలన అందిస్తున్నామని, కాబట్టి బ్యాంకర్స్ వడ్డీ రేటు తగ్గించుకొని ప్రభుత్వం నిర్వహిస్తున్న అభివృద్ధి కార్యక్రమాలకు సహకరించాలని కోరారు.

## లిక్కర్ కేసు... సిట్ విచారణకు డుమ్మా కొట్టిన విజయసాయిరెడ్డి

- మొదటి పేజీ తరువాయి

కారణాల వల్ల ఈరోజు విచారణకు హాజరుకాలేక పోతున్నానని సమాచారం పంపారు. విచారణకు ఎప్పుడు వస్తాననేది తెలియజేస్తానని చెప్పారు.

మరోవైపు మద్యం కేసులో గతంలో సీఐడీ విచారణకు హాజరైన సందర్భంగా మీడియాతో విజయసాయి మాట్లాడుతూ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈ వ్యవహారం అంతా కసిరెడ్డి కనుసన్నల్లోనే నడిచిందని ఆయన వెల్లడించారు. దీనికి సంబంధించి ఎలాంటి సమాచారం కావాలన్నా అధికారులకు అందిస్తానని చెప్పారు.

## భూమన కుమారుడు అభినయ్ రెడ్డిని అదుపులోకి తీసుకున్న పోలీసులు

- మొదటి పేజీ తరువాయి

వస్తే అడ్డుకుంటారు... ఇదేనా మీ సంస్కారం? అని మండిపడ్డారు. మరోవైపు తిరుపతిలోని భూమన ఇంటి వద్ద ఉద్రిక్తత నెలకొంది. ఎంపీ గురుమూర్తితో పాటు పెద్ద సంఖ్యలో వైసీపీ కార్యకర్తలతో కలిసి గోశాలకు వెళ్లేందుకు బయల్దేరిన భూమనను పోలీసులు అడ్డుకున్నారు. కేవలం గన్ మన్లతోనే గోశాలకు వెళ్లాలని, అనుచరులతో వెళ్లేందుకు అనుమతి లేదని పోలీసులు చెప్పారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించవద్దని కోరారు. ఈ క్రమంలో అక్కడ పోలీసులతో వైసీపీ శ్రేణులు వాగ్వాదానికి దిగారు.

## అమరావతికి వస్తున్న మోదీ... ఈ ప్రశ్నలకు సమాధానాలు చెప్పిన తర్వాతే రావాలి

- మొదటి పేజీ తరువాయి

బీజేపీ చేస్తున్నది ఘరానా మోసమని షర్మిల అన్నారు. ఏపీకి బీజేపీ ద్రోహం చేస్తోందని విమర్శించారు. పోలవరం ఎత్తు తగ్గించి తీరని అన్యాయం చేసి.. రూ. 15 వేల కోట్లు అప్పు ఇచ్చి రాజధానిని ఉద్ధరించినట్లు గొప్పలు చెప్పడం సిగ్గుచేటని అన్నారు. నిజంగా అమరావతిపై మోదీకి చిత్తశుద్ధి ఉంటే 9 ఏళ్లు గాడిదలు కాశారా? అని ప్రశ్నించారు. రాజధాని పనులపై ఒక్కనాడైనా బాధ్యతగా అడిగారా? ఒక్క రూపాయి నిధులైనా అమరావతికి కేటాయించారా? త్రీడీ గ్రాఫిక్స్ అమలు సంగతేంటని చంద్రబాబును ప్రశ్నించారా? గత వైసీపీ ప్రభుత్వం మూడు రాజధానుల పేరుతో మూడు ముక్కలాట ఆడుతుంటే వేడుక చూసింది మీరు కాదా? ఇది తప్పని మీ దత్తపుత్రుడిని ఎందుకు వారించలేదు? అమరావతి రైతుల ఉద్యమం ఢిల్లీ దాకా పాకితే కనీసం స్పందించలేదు.. ఎందుకు? ఢిల్లీని మించిన రాజధాని కట్టిస్తామని ఇచ్చిన హామీ మరిచిపోయారా? అని ప్రశ్నించారు.

ఇచ్చిన హామీలన్నీ బుట్టదాఖలు చేసి ఇప్పుడు మళ్ళీ ఏ మొహం పెట్టుకొని రాజధాని శంకుస్థాపనకు వస్తున్నారో మోదీ సమాధానం చెప్పాలని షర్మిల డిమాండ్ చేశారు. 10 ఏళ్లు దాటినా రాష్ట్రానికి రాజధాని లేదంటే... ఇందుకు ప్రధాన ముద్దాయి A1 మోదీ, A2 చంద్రబాబు, A3 జగన్ మోహన్ రెడ్డి అని అన్నారు. "ఏపీ నూతన రాజధాని నిర్మాణం విభజన హామీలలో ఒకటి. కేంద్రమే పూర్తి నిధులతో నిర్మించాల్సిన ప్రాజెక్ట్. ఆంధ్రుల రాజధాని అమరావతికి పూర్తి స్థాయి నిధులు ప్రకటన చేయాలి. 10 ఏళ్లు ప్రత్యేక హోదా ఇస్తామని ఇచ్చిన హామీ నిలబెట్టుకోవాలి. వైజాగ్ స్టీల్ ప్లాంటును సెయిల్ లో విలీనం చేయడంతో పాటు, కడప స్టీల్, వెనుకబడిన ప్రాంతాలకు ప్రత్యేక ప్యాకేజీ, ఇండస్ట్రియల్ కారిడార్ల ఏర్పాటు లాంటి పెండింగ్ విభజన హామీలపై మీ వైఖరి తేల్చాలి. పోలవరం ఎత్తు 45 మీటర్లా? లేక 41 మీటర్లకే పరిమితమా? వీటిపై అమరావతి పనుల పునఃప్రారంభానికి వస్తున్న మోదీ క్లారిటీ ఇవ్వాలి" అని షర్మిల డిమాండ్ చేశారు.

పెన్ పవర్ ప్రకాశం

# వాట్సాప్ గవర్నెన్స్ పై అవగాహన కల్పించాలి

**– జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా**

**స్టాఫ్ రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ ఏప్రిల్ 17**

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన మన మిత్ర (వాట్సాప్ గవర్నెన్స్), శక్తి యాప్ లపై క్షేత్ర స్థాయిలో ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా, అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన మన మిత్ర (వాట్సాప్ గవర్నెన్స్), శక్తి యాప్ లపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు రూపొందించిన బ్రోచర్ ను జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా, జిల్లా అధికారులతో కలిసి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్



సిఈఓ చిరంజీవి, డిపిఓ వెంకట నాయుడు, ఒంగోలు మునిసిపల్ కమిషనర్ వెంకటేశ్వర రావు, ఇరిగేషన్ ఎస్ ఈ వరలక్ష్మి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణ సమస్యకు నేటితో పరిష్కారం

## కూటమి ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి చంద్రబాబుకు కృతజ్ఞతలు



**కందుకూరు పెన్ పవర్, ఏప్రిల్ 17:**

కందుకూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఎస్సీ వర్గీకరణ ఆర్డినెన్స్ పై బుధవారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎస్సీ లను ఏ బి సి డి లుగా వర్గీకరించాలనే డిమాండ్ తో పద్మ శ్రీ మందా కృష్ణ మాదిగ మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి పేరుతో ఉద్యమాన్ని మొదలుపెడితే ఆనాటి నుండే ఎస్సీ వర్గీకరణకు తెలుగుదేశం పార్టీ కట్టుబడి ఉందని ప్రకటించడమే కాకుండా అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందించిన ఏకైక నాయకుడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అని అన్నారు. 1999 – 2004 మధ్యకాలంలో ఆనాటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎస్సీలను ఏ బి సి డి లు గా వర్గీకరించి ఎస్సీల మధ్య విభేదాలు లేకుండా విద్య ఉద్యోగ రంగాలలో సమన్యాయం చేశారన్నారు. 2004లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఎస్సీ వర్గీకరణ చేసే అధికారం రాష్ట్ర ప్రభుత్వాలకు లేదని సుప్రీంకోర్టు ద్వారా వర్గీకరణను రద్దు చేయడం జరిగిందని తద్వారా మలిదశ ఉద్యమాన్ని మొదలుపెట్టిన మంద కృష్ణ మాదిగ కు చంద్రబాబు నాయుడు సహకారం అందించి మాదిగలకు అండగా నిలిచారు. 2014లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత మాదిగలకు సంక్షేమ రంగాలలో అవకాశాలు కల్పించాలనే సహృదయంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జీవో నెంబర్ 25 తీసుకువచ్చి ఎస్సీలకు సమన్యాయం చేశారు. 2024 ఆగస్టు ఒకటో తేదీన సుప్రీంకోర్టు వర్గీకరణ చేసుకునే అవకాశం రాష్ట్ర ప్రభుత్వాలకు ఉందని తీర్పునివ్వడం ద్వారా ఎన్ డి ఏ కూటమి ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ చేసి సమన్యాయం చేయాలనే ఆలోచనతో డాక్టర్ రాజీవ్ రంజాన్ మిశ్రా తో ఏకసభ్య కమిషన్ ను నియమించడం ద్వారా ఉమ్మడి 13 జిల్లాలలో పర్యటించిన కమిషన్ రాష్ట్ర ప్రభుత్వానికి నివేదిక సమర్పించిన వెంటనే ఎస్సీలను ఏ బి సి మూడు గ్రూపులుగా క్యాబినెట్ ఆమోదంతో ఆర్డినెన్స్ ద్వారా వర్గీకరణ చేయడం జరిగిందని ఎస్సీ వర్గీకరణ చేయడం ద్వారా ఎస్సీలలోని 59 ఉపకులాలకు సమన్యాయం జరిగిందని ఎస్సీలు సంతోషాన్ని వ్యక్తంచేశారు. ఈ సందర్భంగా ఎస్సీ వర్గీకరణకు సహకరించిన ఎన్డీఏ కూటమి ప్రభుత్వానికి , ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు , ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు, కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావుకు ఎస్సీ నాయకులు ధన్యవాదాలు తెలియజేశారు.

ఈ కార్యక్రమములో కందుకూరు పట్టణ పార్టీ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు రాయపాటి శ్రీనివాసరావు ,ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి చదలవాడ కొండయ్య ,నెల్లూరు పార్లమెంటు తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి గోచిపాతల మోషే, , ముస్లిం మైనార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి షేక్ రఫీ, గుడ్లూరు మండలం ఎస్సీ సెల్ అధ్యక్షులు తాటిపర్తి రామకృష్ణ , మాజీ ఎంపీపీ కావలి ఏసుదాసు , పట్టణ ఎస్సీ సెల్ అధ్యక్షులు పులి నాగరాజు , తెలుగుయువత అధ్యక్షులు బద్దిపూడి శిఖామణి , అక్కిలగుంట ప్రకాశం , ఆలూరి ఆనంద్ , సుదర్శి శ్యామ్ , పాలేటి కోటేశ్వరరావు , దార్ల సుబ్బారావు , మట్టిగుంట శ్రీనివాసరావు , దాసరి ప్రమోద్ , ఉచ్చులూరి సుబ్బారావు , నవరత్నం, మెండా లెనిన్ బాబు ఉచ్చులూరి నిరంజన్ , ఎండ్లూరి పుల్లయ్య, మాధవ, దార్ల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్య మంత్రికి జన్మదిన శుభాకాంక్షలు



**కలెక్టరేట్ ఒంగోలు, పెన్ పవర్ ఏప్రిల్ 17**

ఈ నెల 20 వ తేదీ ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు 75 వ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని విదేశీ పర్యటన జరుపనున్నారు. దానిలో భాగంగా గురువారం ఢిల్లీకి చేరుకున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి, ఇతర పార్లమెంట్ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి కేకు కోయించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

# వీధి వ్యాపారుల అంశం పై మాగుంట సమీక్ష



**కలెక్టరేట్ ఒంగోలు, పెన్ పవర్ ఏప్రిల్ 17**

ఢిల్లోలోని పార్లమెంట్ భవనంలో కమిటీ హాల్ లో గృహ, పట్టణ వ్యవహారాల కమిటీ సమావేశంలో భాగంగా కమిటీ చైర్మన్, ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి అధ్యక్షతన గురువారం సమావేశం నిర్వహించారు. ప్రధాని వీధి వ్యాపారుల ఆత్మనిర్భర్ నిధి ( పియం స్వనిధి) పథకం పురోగతి నగరాలలోని వీధి వ్యాపారుల కోసం వ్యాపార మండలాల ప్రణాళిక, కేటాయింపు, సృష్టి మరియు అభివృద్ధితో పాటు పలు అంశాలపై సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. గృహ మరియు పట్టణ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ప్రతినిధులు కమిటీ సభ్యులు, పలువురు అధికారులు పాల్గొన్నారు.

# 25 మందితో జిల్లా కాంగ్రెస్ పార్టీ నూతన కార్యవర్గం



**కలెక్టరేట్ ఒంగోలు, పెన్ పవర్ ఏప్రిల్ 17**

ప్రకాశం జిల్లా కాంగ్రెస్ పార్టీ నూతన కార్యవర్గాన్ని ఏపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల రెడ్డి 25 మందితో నూతన కార్య వర్గానికి ఆమోదం. తెలిపారు. ఈ మేరకు గురువారం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ సైదా నూతన కార్యవర్గ జాబితాను పత్రికలకు విడుదల చేశారు.9 మంది ఉపాధ్యక్షులు, 13 మంది ప్రధాన కార్యదర్శులు,3 కార్యదర్శుల తో నూతన కార్యవర్గాన్ని ప్రకటించడం జరిగింది. ఉపాధ్యక్షులుగా మెడ బలమి వెంకటేశ్వరరావు , షేక్ రసూల్, తాతా శ్రీనివాసు రావు, గోరంట్ల కోటేశ్వరరావు, పిల్లి వెంకటేశ్వర రెడ్డి, తుమ్మల సుబ్బారావు, వేణు కాకర్లపూడి, ఎం. సంజీవరెడ్డి, పసుమర్తి సుధాకర్, ప్రధాన కార్యదర్శులుగా పాలపర్తి విజేష్ రాజ్ (సంస్థాగత) పిల్లి భాస్కర్ రెడ్డి, షేక్ సుభాని, ఇరిగినేని వెంకట నరసయ్య, సొంటి శ్రీనివాసరెడ్డి, ఎన్ ప్రసాద్, పయనం మధు, శ్రీమతి పగడాల వెంకట కుమారి, పి.పాలంక రెడ్డి, ఎం. జాకబ్, షేక్ అబ్దుల్ రవూఫ్, వి ,మోషే, కాటం వెంకటరమణారెడ్డి, కార్యదర్శులుగా షేక్ బాషా (టైలర్) కొప్పుల సాయి, పోలు మరియమ్మలతోపాటు ఇతర కార్యవర్గాన్ని ప్రకటించారు. నూతన కార్యవర్గాన్ని ఆమోదించిన రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల రెడ్డి కి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ సైదా కృతజ్ఞతలు తెలియజేశారు.

## పెయింటింగ్ సమ్మర్ క్యాంప్

# బ్రోచర్ ఆవిష్కరణ

**కార్పొరేషన్ పెన్ పవర్, ఒంగోలు ఏప్రిల్ 17**

సృష్టి ఆర్ట్ అకాడమీ ఆధ్వర్యంలో పెయింటింగ్ సమ్మర్ క్యాంప్ బ్రోచర్ ని ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ ఆవిష్కరించారు. ,నేషనల్ హ్యూమన్ రైట్స్ డిప్యూటీ చైర్మన్ డా. టి. భానుచందర్ ఆధ్వర్యం ఈ కార్యక్రమం జరిగిందని సృష్టి ఆర్ట్ అకాడమీ అధ్యక్షులు డా. తిమ్మిరి రవీంద్ర ఒక ప్రకటన లో తెలిపారు. ఈనెల 26 వ తేదీ నుండి జూనియర్స్, సీనియర్స్, ప్రొఫెషనల్ విభాగాలుగా ఎటువంటి వయస్సుతో నిమిత్తం లేకుండా శ్రీనివాస దియేటర్ రోడ్ లో ని సెయింట్ థెరెస్సా హైస్కూల్ నందు 36 రోజుల పాటు శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. ఈ శిక్షణలో అవుట్ లైన్ డ్రాయింగ్ నుండి పెయింటింగ్ వరకు, వివిధ రకాలైన స్ప్రెస్ పెయింటింగ్, తంబ్ పెయింటింగ్, డాట్ పెయింటింగ్, కొల్లాజ్ వర్క్స్, విజెటబుల్ గ్రాఫిక్స్ అలాగే వాటర్ కలర్స్, యాక్రిలిక్ కలర్స్, ఆయిల్ కలర్స్ తో శిక్షణ, జాతీయ, అంతర్జాతీయ పెయింటింగ్ పోటీలు, పెయింటింగ్ ప్రదర్శన లలో పాల్గొనుటకు శిక్షణ ఇస్తున్నట్లు 22 సంవత్సరాల అనుభవం గల చిత్రకారులచే ఈ శిక్షణ ను ఇస్తున్నట్లు డా.తిమ్మిరి రవీంద్ర, తూనుగుంట నాగమణి, తిమ్మిరి శిరీష పాల్గొంటారని ఆసక్తి గల చిత్రకారులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని కోరారు. ఇతర వివరాలకు 82970 90007 ని సంప్రదించాలని తెలిపారు. గత 22 సంవత్సరాలుగా చిత్రకళలో జాతీయ, అంతర్జాతీయ స్థాయి పోటీలు, ప్రదర్శనలు, సమ్మర్ క్యాంప్ లు, నిర్వహిస్తూ పెయింటింగ్ లో ప్రపంచ రికార్డులు సాధించినందుకు సృష్టి కల్చరల్ సొసైటీ ని ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ అభినందించి భవిష్యత్తులో పెయింటింగ్ లో ఇంకా మంచి కార్యక్రమాలు చేయాలని అభినందించారు.






# త్రాగునీటి సమస్య రానీయవద్దు

## – అధికారులకు జిల్లా కలెక్టర్ ఆదేశం

**స్టాఫ్ రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ ఏప్రిల్ 17**

తాగునీటి సమస్య పరిష్కారంలో నిర్లక్ష్యాన్ని ఎంత మాత్రమూ సహించబోనని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా స్పష్టం చేశారు. ఆర్ .డబ్ల్యూ.ఎస్. అధికారులతో గురువారం ప్రకాశం భవనంలో ఆమె ప్రత్యేక సమావేశం నిర్వహించి జిల్లాలో తాగునీరు సరఫరా అవుతున్న తీరుపై సమీక్షించారు. వచ్చే మూడు నెలలు అప్రమత్తంగా ఉండాలని అధికారులను, సిబ్బందిని ఆమె ఆదేశించారు. అవసరమైన ఇతర శాఖలతో సమన్వయం చేసుకొని క్షేత్రస్థాయి సమస్యలను పరిష్కరించాలని చెప్పారు. అవసరమైన మోటార్ల మరమ్మతులు, విద్యుత్తు ట్రాన్స్ఫార్మర్ల మరమ్మతులు తక్షణమే చేపట్టాలని ఆదేశించారు. ఆయా విషయాల్లో ప్రజాప్రతినిధుల సహకారం తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. స్థానికంగా ఉన్న రక్షిత మంచినీటి పథకాలను సద్వినియోగం చేసుకోవాలని, అలా కాకుండా అవసరం లేని చోట ట్యాంకర్ల ద్వారా సరఫరా చేసినట్లు తన దృష్టికి వస్తే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటానని కలెక్టర్ హెచ్చరించారు. అవసరమైన చోట ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా వివరాలను ప్రభుత్వం నిర్దేశించినట్లుగా ప్రత్యేక యాప్ లో మాత్రమే నమోదు చేయాలని చెప్పారు. అలా విరుద్ధంగా నోట్ క్యామ్ లో నమోదు చేస్తే అందుకు బాధ్యులైన అధికారులే కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. తాగునీటి సమస్య ఉందని ప్రజలు కాల్ సెంటరుకు గానీ, అధికారులకు కానీ ఫోన్ చేస్తే వారితో దురుసుగా ప్రవర్తించినట్లు గుర్తిస్తే బాధ్యులపై చర్యలు తీసుకుంటానని కలెక్టర్ హెచ్చరించారు. స్థానికంగా ఉన్న పైప్ లైన్ల మరమ్మతుల పనుల పురోగతిపై ఈ సందర్భంగా ఆమె ఆరా తీశారు. ఈ సమావేశంలో ఆర్డబ్ల్యూఎస్. ఎస్.ఈ. బాల శంకరరావు, పబ్లిక్ హెల్త్ ఈ.ఈ. శ్రీనివాస సంజయ్, మునిసిపల్ కమిషనర్లు, ఆర్.డబ్ల్యూ. ఎస్.ఈ. ఈ. లు, డి.ఈ. ఈ లు , ఏ.ఈ. ఈ. లు, ఇతర అధికారులు పాల్గొన్నారు.





# పొదిలి ఏఎంసీ ఛైర్మన్ డాక్టర్ ఇమాంస కు పలువురి అభినందనలు









**పొదిలి, పెన్ పవర్, ఏప్రిల్ 17**

పొదిలి మార్కెట్ కమిటీ ఛైర్మన్ గా నియమితులైన మాజీ ఎంపీటీసీ, తెలుగుదేశం నాయకులు స్థానిక ప్రముఖ ఆర్ఎంపి వైద్యులు సయ్యద్ ఇమాంస కు పలువురు అభినందనలు తెలిపారు మార్కెట్ కమిటీ ఛైర్మన్ పదవికి ఇమాంస పేరు ప్రకటించడంతో పట్టణంలోని వివిధ రాజకీయ పక్షాలకు చెందిన నాయకులు డాక్టర్ ఇమాంసాను కలసి తమ అభినందనలు తెలియజేశారు గురువారం నాడు పట్టణంలోని ఇమాంస క్లినిక్ వద్దకు పలువురు వెళ్లి సేవలు, పూలదండలు, పూల బొకేలతో సన్మానించడంతోపాటు తమ శుభాకాంక్షలు తెలియజేశారు.

## మామిడి తోటలు పరిశీలించిన ఉద్యాన శాఖ అధికారి కుసుమ



**చంద్రశేఖరపురం, పెన్ పవర్ ఏప్రిల్ 17**

చంద్రశేఖరపురం మండలంలోని పెద్ద గోగులపల్లి గ్రామంలో మామిడి తోటలను ఉద్యాన శాఖ అధికారి కుసుమ పరిశీలించారు.మామిడిలో తామర పురుగు, తేనెమంచు పురుగు అధికంగా ఉన్నప్పుడు ఫిప్రోనిల్ లేదా హోస్టాథియాన్ 2 మి.లీ. లేదా ఎసిఫేట్ 1.5 గ్రా. లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి. వీటితో పాటు మాంకోజెబ్ 2 గ్రా. లేదా బినోమిల్ 1 గ్రా. లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి. . పండు ఈగ ఆశించే తోటల్లో 2 మి.లీ. మలాథియాన్ మరియు 2 మి.లీ. మిథైల్ యుజినాల్ లీటరు నీటికి కలిపి ఎర ద్రావణం తయారుచేసుకొని ఒక్కొక్క ప్లాస్టిక్ పళ్లెంలో 250 మి.లీ. పోసి ఎకరానికి 4 చోట్ల ఉంచాలని రైతులకు సూచించారు

## పొదిలిలో పోలీసుల విస్తృత తనిఖీలు





**పొదిలి, పెన్ పవర్, ఏప్రిల్ 17**

పొదిలిలో గురువారం నాడు పోలీసులు పలు ప్రాంతాల్లో విస్తృతంగా తనిఖీలు జరిపారు పట్టణ శివారు ప్రాంతాలైన పిచ్చిరెడ్డి తోట, జగనన్న కాలనీ, రైల్వే ట్రాక్ ప్రాంతం తో పాటు దర్శి , మార్కాపురం రోడ్లలో సోదాలు నిర్వహించారు కార్డెన్ సెర్చ్ పేరుతో పోలీసులు ఆయా ప్రాంతాల ను ముమ్మరంగా తనిఖీలు జరిపారు ఈ సందర్భంగా సరైన పత్రాలు లేని 35 ద్విచక్ర వాహనాలను పట్టుకున్నారు దర్శి డివైఎస్పీ లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో పొదిలి పోలీసు సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు, పొదిలి పోలీసు సబ్ ఇన్స్పెక్టర్ వివేమనల తో పాటు ఒంగోలుకు చెందిన స్పెషల్ పోలీసులు, స్పెషల్ పోలీసు అధికారులు ఈ తనిఖీల్లో పాల్గొన్నారు.

## పొగాకు రైతులకు గిట్టుబాటు ధరలు కల్పించాలి

### మాజీ ఎమ్మెల్యే అన్నా రాంబాబు

**పొదిలి, పెన్ పవర్, ఏప్రిల్ 17**

పొగాకు రైతులకు గిట్టుబాటు ధరలు కల్పించాలని మాజీ ఎమ్మెల్యే, మార్కాపురం నియోజకవర్గ వైకాపా సమన్వయకర్త అన్నా రాంబాబు కోరారు గురువారం నాడు ఆయన పొదిలి పట్టణంలోని పొగాకు బోర్డును సందర్శించారు ఈ సందర్భంగా అక్కడ జరుగుతున్న పొగాకు వేలం ప్రక్రియను రాంబాబు పరిశీలించడంతోపాటు పొగాకుబేళ్ళకు పలుకుతున్న ధరలను కూడా ఆయన నిశితంగా పరిశీలించారు అనంతరం రాంబాబు మాట్లాడుతూ పక్షమప్రాంత రైతులకు పొగాకు సాగు ప్రధాన పంట అని చెప్పారు ఈ ఏడాది పొగాకు పండించడంలో రైతులు అధిక వ్యయ ప్రయాసలు పడ్డారని, ఆయా ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని పొగాకు పండించిన రైతులకు గిట్టుబాటు ధరలు లభించే విధంగా పొగాకు బోర్డు అధికారులు, పొగాకు కంపెనీల ప్రతినిధులు చూడాలని ఆయన కోరారు అలాగే పొగాకు బోర్డు అధికారులతో రాంబాబు మాట్లాడి రైతుల పట్ల తీసుకోవాల్సిన చర్యల గురించి చర్చించారు ఈ కార్యక్రమంలో అన్నా రాంబాబు తో పాటు వైకాపా నాయకులు సానికొమ్ము శ్రీనివాసరెడ్డి, కె.వి రమణారెడ్డి, వై వెంకటేశ్వరరావు, జి శ్రీనివాసులు, కళ్ళం వెంకట సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## చిన్నారులను పాఠశాలల్లో చేర్పించి వారి బంగారు భవిష్యత్తును తీర్చిదిద్దేందుకు సహకరించండి

**చిన్నారుల తల్లిదండ్రులకు ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు విజ్ఞప్తి.**

**పాఠశాలలో ఎన్రోల్మెంట్ పెంచే కార్యక్రమంలో భాగంగా గురువారం తాటిచర్ల గ్రామంలో నిర్వహించిన క్యాంపెయినింగ్.**

**తాటిచెర్ల మోటు సిఆర్పి ఆంజనేయులు పర్యవేక్షణలో సాగిన క్యాంపెయినింగ్.**



**కొమరోలు పెన్ పవర్ అక్టోబర్ 17.**

చిన్నారులను పాఠశాలల్లో చేర్పించి వారి బంగారు భవిష్యత్తును తీర్చిదిద్దేందుకు సహకరించాలని కోరుతూ తాటిచెర్ల ,తాటిచెర్ల మోటు లోని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, సిఆర్పి ఆంజనేయులు పర్యవేక్షణలో గురువారం క్యాంపెయినింగ్ నిర్వహించారు. తాటిచెర్ల మోటు స్కూల్ కాంప్లెక్స్ ఛైర్మన్ టి. శ్రీనివాసులు ఆ పాఠశాల ఉపాధ్యాయులు, తాటిచెర్ల గ్రామంలోని మోడల్ మండల ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, అంగన్వాడి కార్యకర్తలు గురువారం సిఆర్పి ఆంజనేయులు తో కలిసి ఇంటింటికి వెళ్లి విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశ నిర్వహించి చిన్నారులను పాఠశాలల్లో చేర్పించాలని కోరారు. వచ్చే విద్యా సంవత్సరం నుంచి చిన్నారులందరినీ తాటిచెర్లలోని మండల పరిషత్ మోడల్ ప్రాథమిక పాఠశాలలో, తాటిచెర్ల మోటు లోని జిల్లా పరిషత్ ప్రాథమిక హై స్కూల్ లో చేర్పించాలని విజ్ఞప్తి చేశారు. అంతేకాక రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పాఠశాలల అభివృద్ధి, విద్యార్థులకు కల్పిస్తున్న డొక్కా సీతమ్మ నాణ్యమైన మధ్యాహ్న భోజనం పథకం తో పాటు విద్యార్థుల కు పాఠ్యపుస్తకాలు, నోటు బుక్స్, బెల్టు, టై తదితర వస్తువులతో అందిస్తున్న కిట్ల ల గురించి విద్యార్థుల తల్లిదండ్రులకు వివరించారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యను అందించడమే కాకుండా విద్యార్థులకు అవసరమైన అన్ని సౌకర్యాలను కల్పిస్తున్నట్లుగా వారు వివరించారు. నేడు ప్రభుత్వ పాఠశాలలు కార్పొరేట్ పాఠశాలలకు తీసిపోని విధంగా అన్ని సౌకర్యాలతో నిర్వహిస్తున్నారని తెలిపారు. కావున బడి వయస్సు గల చిన్నారుల అందరిని బడులలో తప్పనిసరిగా చేర్పించాలని, అంతేకాక అర్ధాంతరంగా చదువులు మానివేసిన విద్యార్థులందరిని తిరిగి పాఠశాలల్లో చేర్పించి, వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేసేందుకు సహకరించాలని ఉపాధ్యాయులు కోరారు. అలాగే ఐదు సంవత్సరాల లోపు వయసు గల చిన్నారులందరినీ అంగన్వాడి కేంద్రాలలో చేర్పించి వారి ఉజ్వల భవిష్యత్తుకు పునాదులు వేసేందుకు సహకరించాలని వారు కోరారు. ఆ కార్యక్రమంలో తాటిచెర్ల లోని మండల ప్రాథమిక మోడల్ పాఠశాల, తాటిచెర్ల మోటు లోని జిల్లా పరిషత్ హై స్కూల్ స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ ఛైర్మన్లు, అంగన్వాడీ టీచర్లు, ఆయాలు కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## కొమరోలు పోలీస్ స్టేషన్కు డ్రోన్ కెమెరా అందజేసిన ఎన్ఆర్ఐ ముత్యాల రామిరెడ్డి

**గిద్దలూరు రూరల్ సీఐ రామకోటయ్య ,కొమరోలు ఎస్సై నాగరాజు విజ్ఞప్తి మేరకు డ్రోన్ కెమెరాను తన సోదరుడు సుబ్బారెడ్డి ద్వారా అందజేయుటకు ఏర్పాటుచేసిన రామిరెడ్డి.**

**గురువారం మార్కాపురంలో జరిగిన పోలీసు ఉన్నతాధికారుల సమావేశంలో జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ కు డ్రోన్ కెమెరా అందజేసిన ముత్యాల సుబ్బారెడ్డి.**

**ఎన్ఆర్ఐ ముత్యాల రామి రెడ్డి, ఆయన సోదరుడు సుబ్బారెడ్డిని అభినందించిన జిల్లా ఎస్పీ ఆర్ దామోదర్.**

**కొమరోలు పెన్ పవర్ ఏప్రిల్ 17.**

కొమరోలు మండలంలో శాంతి భద్రతల పరిరక్షణ, ఆకతాయిల ఆగడాలు, రోడ్డు ప్రమాదాల సంబంధించిన వివరాలు సేకరణ దొంగతనాల నివారణ, తదితర వాటిని సకాలంలో పర్యవేక్షించుటకు అవసరమైన డ్రోన్ కెమెరాను అందజేయవలసిందిగా, గిద్దలూరు రూరల్ సీఐ జే. రామకోటయ్య కొమరోలు ఎస్సై జక్కుల నాగరాజు చేసిన విజ్ఞప్తికి స్పందించిన కొమరోలు మండలం పురుషోత్తమనపల్లి గ్రామానికి చెందిన ప్రవాస భారతీయుడు ముత్యాల రామిరెడ్డి రెండు లక్షల రూపాయల విలువ చేసే డ్రోన్ కెమెరాను తన తమ్ముడు ముత్యాల సుబ్బారెడ్డి ద్వారా అందజేశారు. అమెరికాలో ఉన్న ఎన్నారై ముత్యాల రామిరెడ్డి సోదరుడు పురుషోత్తమ పల్లి లో ఉంటున్న ముత్యాల సుబ్బారెడ్డికి పోలీస్ స్టేషన్ కు డ్రోన్ కెమెరా ఆవశ్యకతను వివరిస్తూ ఎస్సై నాగరాజు వివరించారు, సుబ్బారెడ్డి సూచనల మేరకు ఎస్సై నాగరాజు అమెరికాలో ఉన్న ముత్యాల రామిరెడ్డికి ఫోన్ ద్వారా డ్రోన్ కెమెరా ఆవశ్యకతను వివరించి కొమరోలు పోలీస్ స్టేషన్ కు డ్రోన్ కెమెరాను అందించవలసిందిగా విజ్ఞప్తి చేశారు. అందుకు స్పందించిన ముత్యాల రామిరెడ్డి రెండు లక్షల రూపాయల విలువ చేసే డ్రోన్ కెమెరాను కొనుగోలు చేసి కొమరోలు మండలం పురుషోత్తముని పల్లెలో నివాసముంటున్న తన సోదరుడు ముత్యాల సుబ్బారెడ్డికి పంపించారు. కాగా గురువారం మార్కాపురం లోని డీఎస్పీ కార్యాలయంలో జిల్లాస్థాయి పోలీస్ అధికారుల సమావేశం నిర్వహించారు. ఆ సమావేశానికి ముఖ్య అతిథిగా జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్ హాజరయ్యారు .ఆ సందర్భంగా గిద్దలూరు రూరల్ సీఐ జే



రామకోటయ్య, కొమరోలు ఎస్సై జె నాగరాజు డ్రోన్ కెమెరా దాత ముత్యాల రామి రెడ్డి సోదరుడైన సుబ్బారెడ్డిని జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్ కు పరిచయం చేశారు. ఆ సందర్భంగా ముత్యాల సుబ్బారెడ్డి డ్రోన్ కెమెరాను ఎస్పీ దామోదర్ కు అందజేశారు. అందుకు స్పందించిన ఎస్పీ దామోదర్ డ్రోన్ కెమెరా దాత ఎన్నారై ముత్యాల రామిరెడ్డిని, ఆయన సోదరుడు ముత్యాల సుబ్బారెడ్డిని ప్రత్యేకంగా అభినందించారు. కొమరోలు పోలీస్ స్టేషన్ కు డ్రోన్ కెమెరా సమకూర్చడానికి కృషి చేసిన గిద్దలూరు సీఐ రామకోటయ్య కొమరోలు ఎస్సై నాగరాజును ఎస్పీ అభినందించారు.

## పొదిలి ఏఎంసి ఛైర్మన్ ఇమాంసాకు పలువురి శుభాకాంక్షలు

**పొదిలి, పెన్ పవర్, ఏప్రిల్ 17**

పొదిలి మార్కెట్ కమిటీ ఛైర్మన్ గా నియమితులు అయిన డాక్టర్ సయ్యద్ ఇమాంసాకు పలువురు శు భాకాంక్షలు తెలియజేశారు గురువారం నాడుమాజీ పంచాయతీ వార్డు సభ్యురాలు షేక్ కరిమున్ తన కుటుంబ సభ్యులతో ఇమాంస వైద్యశాలకు వెళ్లి, ఆయనకు స్వీట్ తినిపించి తమ అభినందనలు తెలియజేశారు భవిష్యత్తులో ఇమాంస మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించి, ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని కరీమున్ ఆకాంక్షించారు.



## సీజనల్ వ్యాధుల పట్ల అందరూ అప్రమత్తంగా ఉండాలి

### జిల్లా వైద్యశాఖ అధికారులు



**పొదిలి, పెన్ పవర్, ఏప్రిల్ 17**

సీజనల్ వ్యాధుల పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు చెప్పారు గురువారం నాడు మండలంలోని ఉప్పలపాడు గ్రామాన్ని వైద్య శాఖ అధికారులు సందర్శించారు ఆ గ్రామానికి చెందిన డి సుబ్బారెడ్డి అనే వ్యక్తి డెంగ్యూ లక్షణాలతో ఇటీవల మరణించడం జరిగింది. ఈ సమాచారం తెలుసుకున్న జిల్లా వైద్య శాఖ అధికారులు ఉప్పలపాడు గ్రామాన్న సందర్శించి, పారిశుద్ధ్యపు కార్యక్రమాలను పరిశీలించారు అలాగే అక్కడి ప్రజలకు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వైద్య శాఖ అధికారులు వివరించారు జ్వరం లాంటి లక్షణాలు కనిపిస్తే, వెంటనే వైద్యుల వద్దకు వెళ్లి అవసరమైన చికిత్స పొందాలని వారు సూచించారు ఈ కార్యక్రమంలో జిల్లా మలేరియా అధికారి తో పాటు ఉప్పలపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి సుగుణ కుమార్, ఆరోగ్యశాఖ సూపర్వైజర్లు, పంచాయతీ కార్యదర్శి, ఏఎన్ఎంలు తదితరులు పాల్గొన్నారు.

## బంగారు బాల్యం ప్రాజెక్టు -డిస్ట్రిక్ట్ నోడల్ ఆఫీసర్గా రాచర్ల ఎంఈఓ గిరిధర శర్మ



**గిద్దలూరు పెన్ పవర్ ఏప్రిల్ 17**

జిల్లా కలెక్టర్ మరియు మెజిస్ట్రేట్ ప్రకాశం జిల్లాలో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న "బంగారు బాల్యం" ప్రాజెక్టునకు జిల్లా నోడల్ ఆఫీసర్ గా రాచర్ల మండల విద్యాశాఖ అధికారి వి గిరిధర శర్మ ను నియమించడం జరిగినది. జిల్లా స్థాయి వివిధ డిపార్ట్మెంట్ అధికారుల సమన్వయంతో బడి ఈడు గల బాలలకు సంబంధించి న అంశాలైన బాల కార్మికులు, బాల్యవివాహాలు, బడి మానిన పిల్లల వివరాలు, పోషకాహార లోపం గల పిల్లలు, జననము, ఆధార్ సంబంధిత సమస్యలు,పిల్లలు ఎదుర్కొంటున్న లైంగిక పీడన చర్యలు వంటి సమస్యల పట్ల, జిల్లా వ్యాప్తంగా బాధ్యతలు నిర్వహించవలసి ఉంటుంది. శర్మ నియామకం పట్ల పలువురు మండల విద్యాశాఖ అధికారులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు అభినందనలు తెలియజేసి హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## ఉపాధ్యాయ వృత్తికి మార్గదర్శకుడు



**పొన్నలూరు పెన్ పవర్ ఏప్రిల్ 17**

స్థానిక జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల, పొన్నలూరు నందు ప్రధానోపాధ్యాయులు బి. వెంకటరావు గారి అధ్యక్షతన సర్వేపల్లి రాధాకృష్ణన్ వర్ధంతి నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు బి వెంకట్రావు మాట్లాడుతూ సర్వేపల్లి రాధాకృష్ణన్ గారి యొక్క సేవలను గుర్తుచేసుకొని, ఉపాధ్యాయ వృత్తికి ఆయన గొప్ప మార్గదర్శకుడని కొనియాడడం జరిగింది. సాధారణ మధ్యతరగతి కుటుంబంలో పుట్టి ఉపాధ్యాయ వృత్తికి వన్నెతెచ్చి రెండు పర్యాయాలు ఉపరాష్ట్రపతి పదవి చేపట్టి, తరువాత రాష్ట్రపతిగా ఒక పర్యాయం పదవిని చేపట్టి, భారతదేశం అత్యంత క్లిష్టకాలంలో ప్రధానులకు మార్గనిర్దేశం చేసిన ఘనుడు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు సిబ్బంది పాల్గొన్నారు.

# రాజీ మార్గమే రాజమార్గం

## అధికంగా కేసులు పరిష్కారం అయ్యేలా చూడాలి -ప్రిన్సిపల్ జూనియర్ ఓంకార్






**గిద్దలూరు పెన్ పవర్ ఏప్రిల్ 17**

మే 10 వ తేదీన జరగబోయే జాతీయ లోక్ అదాలత్ నందు ఎక్కువ కేసుల పరిష్కారం కొరకు గిద్దలూరు బార్ అసోసియేషన్ న్యాయవాదులతో ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి, మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ ఏ. ఓంకార్ సమీక్ష సమావేశం నిర్వహించారు. కేసులను త్వరితగతిన పరిష్కరించు కోవటానికి రాజీ మార్గము ఉత్తమమని తెలియజేశారు.ఇరు పార్టీలకు ఆమోదయోగ్యమైన షరతులను అవార్డుతో పొందుపరచుకోవడం ద్వారా, ఇరు పార్టీలు గెలిచినట్లు అని తెలియజేశారు .సమస్యలను సాంప్రదాయ వాతావరణం లో పరిష్కరించుకోవడం ద్వారా, సమాజంలో శాంతి నెలకొంటుందని తెలియజేశారు. సమయము , ధనము ఆదా అవుతాయని, కావున కక్షిదారులు ఈ అవకాశమును సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గిద్దలూరు అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి బి. మేరీ సారా దానమ్మ, బార్ అసోసియేషన్ అధ్యక్షులు పి.ఎన్ .శేషశయనారెడ్డి ,వైస్ ప్రెసిడెంట్ ఎస్.కె. ఉస్మాన్ షరీఫ్, ట్రెజరర్ ఎం. రంగారెడ్డి, సీనియర్ న్యాయవాదులు వి.వి. రామిరెడ్డి ,పి .రాజశేఖర్ రెడ్డి, టి.ఈ.ఆంజానీ కుమార్,కె.హిమశేఖర్ రెడ్డి ,ఎస్. వి .భాస్కరరావు ,డి. సంగీతరావు ,ఎస్ .వి. చలపతిరావు, కె. నిరంజన్ కుమార్, సిహెచ్ పోలయ్య,బి.ప్రకాశ్, మొగల్ హాజరాంబి ,కె పోలయ్య ,బి .ఐ జాక్, ఏ. తిరుమల ప్రసాద్ ,జూనియర్ న్యాయవాదులు ఎం. పిచ్చయ్య డి. సంధ్యారాణి ,పి. లావణ్య, బి. రాజ్ కుమార్ నాయక్, వి.వి.ఎన్ సుధీర్ కుమార్ ,రంగమోహన్, డి. సిద్దయ్య , కె. విక్రమాదిత్య రెడ్డి, యస్.కె.ఫాజిల్ ,పారా లీగల్ వాలంటీర్ అద్దంకి. మధుసూధన రావు. పాల్గొన్నారు. ఇదే సమయంలో కక్షిదారుల సౌకర్యార్థమై గిద్దలూరు నగర పంచాయతీ సౌజన్యంతో కోర్టు ప్రాంగణం లో ఏర్పాటు చేసిన చలివేంద్రమును న్యాయమూర్తులు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఏ. ఓంకార్, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి బి.మేరీ సారా దానమ్మ చలివేంద్రమును ప్రారంభించారు.

## సర్వసభ్య సమావేశంలో సమస్యల గళం



**కొనకనమిట్ల పెన్ పవర్ ఏప్రిల్ 17**

ఉపాధి హామీ పథకంలో అవకతవకలు జరుగుతుంటే క్షేత్ర స్థాయిలో పర్యవేక్షణ చెయ్యాల్సిన అధికారులు ఏమి చేస్తున్నారంటూ ఏపిఓ బుల్లెన రావు నీ వైస్ ఎంపిపి మెట్టు వెంకటరెడ్డి ప్రశ్నించారు.మండల పరిషత్ సర్వ సభ్య సమావేశం గురువారం నిర్వహించారు.ఈ సందర్భంగా పలు శాఖలు చేపట్టిన అభివృద్ధి పనుల గురించి సమావేశంలో చదివి వినిపించారు. ఏపీఓ ఉపాధి హామీ పనులు వివరాలను వివరిస్తుండగా.. ఉపాధి హామీ పనులలో అవకతవకలు జరుగుతుంటే క్షేత్ర స్థాయిలో అధికారులు ఏమి చేస్తున్నారని వైస్ ఎంపిపి నిలదీశారు.సామాజిక అటవీశాఖ ఇన్చార్జి రేంజ్ ఆఫీసర్ హానోక్ అటవీశాఖ నర్సరీలలో మొక్కల గురించి వివరించారు.ఈ సందర్భంగా పలువురు కలగచేసుకొని అడవిలోని జంతువులను వేటాడి చంపేస్తున్నట్లు రేంజ్ ఆఫీసర్ దృష్టికి తీసుకెళ్లారు.స్పందించిన ఆయన ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి జంతువులను వేటాడకుండా పలు చర్యలు తీసుకుంటామని అన్నారు.పలు గ్రామాలలో నీటి సరఫరా నిలిచిపోయి తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని సర్పంచులు ఆగ్రహం వ్యక్తం చేశారు.సంబంధిత అధికారులు నీటి సమస్యను పరిష్కరించాలని పలువురు ఈ సమావేశంలో కోరారు.ఈ సందర్భంగా ఎంపిపి మురళీ మాట్లాడుతూ..మండలంలో ఉన్న సమస్యల పరిష్కారానికి అధికారులంతా చిత్త శుద్ధితో పనిచేయాలన్నారు. ఈ సమావేశంలో ఎంపిడిఓ ఈశ్వరమ్మ ,జెడ్పీటీసీ ఏడుకొండలు, వైస్ ఎంపిపి మెట్టు వెంకటరెడ్డి, ఈఓపీఆర్డి శ్రీదేవి,ఎంపీటీసీ సభ్యులు, సర్పంచులు,పంచాయితీ కార్యదర్శులు,తదితర అధికారులు పాల్గొన్నారు.

## అనాధ సంజీవనీవృద్ధాశ్రమానికి ప్లేట్స్ ,గ్లాసుల బహుకరణ

### మానవ సేవయే మాధవసేవ

**గిద్దలూరు పెన్ పవర్ ఏప్రిల్ 17**

యువ ప్రగతి పథం స్వచ్ఛంద సంస్థ సభ్యుల సొంత నిధులతో గిద్దలూరు లోని సంజీవనీ అనాథ వృద్ధాశ్రమంలో ఉన్న వృద్ధులకు ఆహారం భుజించుటకు అవసరమైన కంచాలు +ప్లేట్స్ణ గ్లాసులు వితరణ చేశారు మరియు చల్లటి మజ్జిగ ప్యాకెట్లను గురువారం అందచేశారు. ఈ సందర్భంగా అధ్యక్షులు పగిడి వేణుగోపాల్ మాట్లాడుతూ సొంత వారి ప్రేమకు దూరమై వృద్ధా శ్రమాల్లో అనాథ ఆశ్రమాల్లో తలదాచు కుంటున్న వృద్ధులకు నేటితరం యువత అండగా నిలిచి సమాజ సేవ అనేది ఆత్మసంతృప్తినీ కలిగించే ఉత్తమమార్గమని ప్రతి ఒక్కరు సాటి మనిషిని ప్రేమించడం అలవర్చుకొని ఆపదలో ఉన్నవారికి చేత నైనంత సహాయం చేయటం ప్రతి ఒక్కరి విధి అన్నారు. ఈ కార్యక్రమంలో సంజీవని అనాధ వృద్ధాశ్రమ నిర్వాహకులు రాజా శేఖర్ యువ ప్రగతి పథం సంస్థ సభ్యులు రత్నం సిద్దయ్య కుశాంత్ రెడ్డి భార్గవ్ శ్రీనివాసరెడ్డి పిరయ్య శ్రీనివాసులు నాయబ్ కాశయ్యలు పాల్గొన్నారు.



## వెదురు సాగుపై వెలుగు వివోఏ లకు శిక్షణ





**గిద్దలూరు,పెన్ పవర్, ఏప్రిల్17**

వెదురు సాగుపై మహిళా రైతులను ప్రోత్సహించడానికి రాష్ట్ర ఇండస్ట్రీ ఫౌండేషన్ , సెర్ప్ సంయుక్తంగా ఓ కార్యక్రమ నిర్వహణకు రూపకల్పన చేశాయి. డి.ఆర్.డి-వెలుగు గిద్దలూరు క్లస్టర్ పరిధిలో గిద్దలూరు, రాచర్ల, కొమరోలు, బేస్తవారిపేట, అర్ధవీడు మండలాల్లో స్వయం సహాయక సంఘాల మహిళలతో వెదురు సాగుకు నిర్ణయించారు. ఆ మేరకు గిద్దలూరు, కొమరోలు, రాచర్ల మండలాల వెలుగు వివోఏలకు స్థానిక మండల మహిళా సమాఖ్య కార్యాలయంలో గురువారం శిక్షణ,అవగాహన నిర్వహించారు. ప్రత్యేక యాప్ ద్వారా ఆసక్తి ఉన్న మహిళా రైతుల వివరాలను సేకరించాలి. వ్యవసాయ బోరుబావి సౌకర్యం ఉన్న పొలంలో 30 సెంట్ల విస్తీర్ణంలో సాగుకు 60 వెదురు మొక్కలను అందిస్తారు. గిద్దలూరు క్లస్టర్ లో 1000మంది రైతుల ఎంపిక లక్ష్యంగా పెట్టుకున్నారు. క్షేత్ర స్థాయిలో మహిళా రైతులను ప్రోత్సహించి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి వివోఏ లు కృషి చేయాలని డిఆర్డీఏ వెలుగు గిద్దలూరు క్లస్టర్ కో-ఆర్డినేటర్ కె.లక్ష్మీరెడ్డి కోరారు.కార్యక్రమ నిర్వహణ పర్యవేక్షణలో వెలుగు సిబ్బంది కీలకంగా వ్యవహరించాలని ఆయన కోరారు. ఈ శిక్షణకు ట్రైనర్లుగా కుసుమ కుమారి,శ్రీనివాస శెట్టి వ్యవహరించగా కార్యక్రమంలో డిపిఎం పి. డేవిడ్, ఎఫ్.పి.ఓ ఎ.పి.ఎం జె. నారాయణ రావు, గిద్దలూరు, కొమరోలు, రాచర్ల ఎపిఎం లు కె. నరేశ్,కె. రఘునాథ బాబు, పి.రమేశ్, మూడు మండలాల సీసీలు, వివోఏలు పాల్గొన్నారు.

## నేరాల నియంత్రణ కట్టడి కి డ్రోన్ కెమెరాలతో ప్రత్యేక నిఘా



**పీసీపల్లి పెన్ పవర్ ఏప్రిల్ 17**

ప్రకాశం జిల్లా పరిధిలో లా అండ్ ఆర్డర్, నేరాలు మరియు ట్రాఫిక్ నియంత్రణ, అసాంఘిక కార్యకలాపాలపై నిఘా, విపత్తు నిర్వహణ మరియు ఇతర పోలీసింగ్ అవసరాల కొరకు పీసీ పల్లి మండలం, లక్ష్మక్క పల్లి గ్రామానికి చెందిన బద్దల రత్నారెడ్డి గురువారం మార్కాపురంలోని సౌజన్య కన్వెన్షన్ హాల్ లో నేర సమీక్ష సమావేశంలో జిల్లా ఎస్పీ కి అత్యాధునిక సాంకేతికత కూడిన డిజెఐ %జురిజీ% 3 ఎస్ డ్రోన్ కెమెరాలను అందజేశారు . జిల్లా పోలీస్ శాఖకు సామాజిక బాధ్యత, సేవా స్ఫూర్తితో పోలీస్ శాఖకు డ్రోన్ లను బహుకరించడం అభినందనీయమన్నారు. డ్రోన్ ను పీసీ పల్లి పోలీస్ స్టేషన్ కు జిల్లా ఎస్పీ అందచేశారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ డ్రోన్ టెక్నాలజీని వినియోగించి, నేరాల కట్టడికి చర్యలు చేపడుతున్నట్లు, ప్రతీ పోలీసు స్టేషన్ పరిధిలో చైన్ స్నాచింగ్స్, ఈవ్ టీజింగు, రహదారి ప్రమాదాలు, దొంగతనాలు, రద్దీ ఏరియాలు, అసాంఘిక కార్యకలాపాలు జరిగే ప్రాంతాలు, ఇతర నేరాలు జరిగేందుకు అవకాశం ఉన్న శివారు/నిశిత ప్రాంతాలను, బహిరంగ ప్రదేశాలను ముందుగా గుర్తించి, ఆయా ప్రాంతాలపై డ్రోన్స్ పంపి నిఘా ఏర్పాటు చేస్తున్నామన్నారు. విఐపిల బందోబస్తులలో ఎక్కడ ఎటువంటి అవాంఛనీయలు జరగకుండా డ్రోన్ కెమెరాలను ఉపయోగించడం జరుగుతుందని, ముఖ్య కూడళ్ళలో ట్రాఫిక్ నియంత్రణ, సుదూర ప్రాంతాల్లో ఉన్న వ్యక్తులపై నిఘా పెట్టేందుకు డ్రోన్స్ వినియోగిస్తున్నట్లు తెలిపారు. పీసీ పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో నేరాల నియంత్రణ మరియు శాంతి భద్రతల కొరకు ప్రజలకు డ్రోన్ కెమెరాలు మీద పి.సి పల్లి కానిస్టేబుల్ పత్తి వెంకటేశ్వరరెడ్డి అవగాహన కల్పించి పోలీస్ స్టేషన్ పరిధిలో డ్రోన్ కెమెరా మరియు సీసీ కెమెరాలు ఏర్పాటు చేయించారు. జిల్లా ఎస్పీ పీ.సీ పల్లి కానిస్టేబుల్ పత్తి వెంకటేశ్వరరెడ్డి ను అభినందించి ప్రశంస పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో కనిగిరి డిఎస్పి ఈశ్వర్ సాయి యశ్వంత్, కనిగిరి సీఐ ఖాజావలి, పీసీ పల్లి ఎస్ఐ కోటయ్య బద్దెల రత్నారెడ్డి, బంధువులు అంజిరెడ్డి సర్పంచ్ మాలకొండయ్య మరియు సిబ్బంది పాల్గొన్నారు.




## వక్ఫ్ చట్టంపై స్టేటస్ కో ఇచ్చిన సుప్రీంకోర్టు

హర్షం వ్యక్తం చేస్తున్న ముస్లింలు.
తదుపరి ఉత్తర్వులు జారీ చేసేంతవరకు వాక్ఫ్ చట్టంపై యధావిది పరిస్థితిని కొనసాగించాలన్న సుప్రీం.
వక్ఫ్ ఆస్తులలో ఎలాంటి మార్పులు చేయవద్దు.
వక్ఫ్ బోర్డులో కొత్త నియామకాలు చేయవద్దని సుప్రీంకోర్టు ఆదేశాలు.
సుప్రీంకోర్టు ఆదేశాలను టీవీ ప్రసారల ద్వారా వీక్షించి హర్షం వ్యక్తం చేస్తున్న కొమరోలు మండల ముస్లింలు.



**కొమరోలు పెన్ పవర్ ఏప్రిల్ 17**

వక్ఫ్ చట్టంపై స్టేటస్ కో విధిస్తూ సుప్రీంకోర్టు ఆదేశాలు జారీ చేసినట్లుగా టీవీ ప్రసారాలు ద్వారా తెలుసుకున్న కొమరోలు మండలంలోని ముస్లింలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. వక్ఫ్ చట్టంలో మార్పులు చేర్పులు చేస్తూ కేంద్ర ప్రభుత్వం ఇటీవల ప్రత్యేక చట్టాన్ని అమలు చేసింది .కేంద్ర ప్రభుత్వం తీసుకున్న చర్యలు, అమలు చేసిన చట్టంపై దేశవ్యాప్తంగా నిరసనలు వ్యక్తం అయ్యాయి .ఆ సందర్భంగా కొందరు ప్రతిపక్ష పార్టీల నాయకులు ,ముస్లిం సంఘాలు సుప్రీం కోర్టును ఆశ్రయించాయని, రెండు రోజులు పాటు సాగిన వాదోపవాదాలను విన్న సుప్రీంకోర్టు గురువారం ముస్లింలకు అనుకూలంగా స్టేటస్కో ఇవ్వటం అభినందనీయమని ,హర్షనీయమని కొమరోలు ముస్లిం మత పెద్దలు తెలిపారు. తదుపరి ఉత్తర్వులు జారీ చేసేంతవరకు పాత చట్టాన్ని అమలు చేస్తూ వాక్ఫ్ చట్టంపై యధావిధి స్థితిని కొనసాగించాలని, ఎలాంటి మార్పులు చేయవద్దని, వక్ఫ్ బోర్డులో కొత్త నియామకాలు చేపట్టవద్దని పేర్కొంటూ సుప్రీంకోర్టు ఆదేశాలు ఇవ్వడం తమకు ఎంతో సంతోషాన్ని, ఆనందాన్ని కలిగిస్తున్నదని ముస్లిం మత పెద్దలు హర్షం వ్యక్తం చేస్తూ తోటి ముస్లిం లతో సంతోషం పంచుకున్నారు.

## కాటూరి వారి పాలెం లో సోలార్ విద్యుత్ పట్ల అవగాహన సదస్సు



**పొదిలి, పెన్ పవర్, ఏప్రిల్ 17**

పొదిలి పట్టణ శివారు లోని కాటూరి వారి పాలెం గ్రామంలో గురువారం నాడు సోలార్ విద్యుత్ పట్ల అవగాహన సదస్సు జరిగింది ఈ సదస్సులో పాల్గొన్న విద్యుత్ అధికారులు సోలార్ విద్యుత్ పట్ల గ్రామస్తులకు అవగాహన కల్పించారు అలాగే ప్రభుత్వం సోలార్ విద్యుత్ ను ప్రోత్సహిస్తున్న విధానాల గురించి ప్రజలకు వివరించారు ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పి శ్రీనివాసరావు, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, హరిబాబు, పొదిలి విద్యుత్ శాఖ అసిస్టెంట్ ఇంజనీర్ కె మోహన్ రెడ్డి, సబ్ ఇంజనీర్ రాజేష్, విద్యుత్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## యాదవుల జోలికి వస్తే నీ ఖర్మ అనుభవిస్తావు

### కేంద్ర సహాయక మంత్రి శ్రీనివాస వర్మకు యాదవ నాయకుల హెచ్చరిక



**ఆర్ సి ఇంచార్జ్ యర్రగొండపాలెం పెనపవర్ ఏప్రిల్ 17**

యాదవ కులానికి చెందిన తమ పార్టీకి మాజీ మంత్రి కారుమూరి నాగేశ్వరావు పై, అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర సహాయక మంత్రి శ్రీనివాస వర్మ నోరు అదుపులో పెట్టుకోక పోతే ఖర్మ అనుభవించక తప్పదని,వైసీపీ యాద వ సామాజిక వర్గానికి చెందిన నాయకులు హెచ్చరించారు.ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం లో జరిగిన సమావేశం లో వారు మాట్లాడారు.సర్పంచ్ ఆదినారాయ న మాట్లాడుతూ రాష్ట్రం లో మతకలహాలు సృష్టించిగొడవలు పెట్టి, రెడ్బుక్ రాజ్యాంగం అమలు చేసే కుట్ర చేస్తున్నారని అన్నారు. ఎన్నికల సమయంలో సూపర్ సిక్స్ హామీలు అమలు చేయకపోతే కాలర్ పట్టుకోమని అన్నారని,ఇప్పుడు పట్టుకోమంటారా అని ప్రశ్నించారు. జగనన్న రాజకీయం చేయలేదని ప్రజాసేవ చేసారని, కూటమి ప్రభుత్వం రాక్షసరాజకీయం చేస్తుందని అన్నారు. మండల పార్టీ అధ్యక్షులు తోకల ఆవులయ్య యాదవ్ మాట్లాడుతూ దమ్ము,దైర్యం ఉంటే నిజాలు మాట్లాడాలి యాదవకులాన్ని కించ పరిచేలా మాట్లాడటం, రౌడీ డైలాగులు వల్లే వేయడం నాయకుడి లక్షణం కాదన్నారు. గుమ్మా యల్లేష్ యాదవ్, ఎం బాలగూరవయ్య, మూరారి గాలేయ్య యాదవ్, దోమకాయల వెంకటేశ్వర్లు,గుర్రం ముత్యాలయ్య, తదితరులు పాల్గొని మాట్లాడారు.

# టి బి రహిత దేశంగా తీర్చి దిద్దాలి

## – ప్రభుత్వ వైద్య కళాశాలలో మెడికల్ కాలేజీ

## – ప్రిన్సిపాల్ డాక్టర్ ఏడుకొండలరావు






**కలెక్టరేట్ ఒంగోలు, పెన్ పవర్ ఏప్రిల్ 17**

భవిషత్ లో భారతదేశాన్ని టీబీ రహిత దేశంగా చేయాలన్న తలంపుతో వై. టి.బి స్కిన్ టెస్ట్ చేయడం కార్యక్రమం చేపట్టడం జరిగిందని ఒంగోలు ప్రభుత్వ వైద్య కళాశాలలో మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ ఏడుకొండలరావు అన్నారు. గురువారం ఒంగోలు ప్రభుత్వ వైద్య కళాశాలలో మెడికల్ కాలేజీ బోధన, బోధనేతన సిబ్బందికి సి.వై. టి.బి స్కిన్ టెస్ట్ కార్యక్రమం నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఏడుకొండలరావు ఆధ్వర్యములో సిబ్బందికి అందరికి సి.వై. టి.బి స్కిన్ టెస్ట్ చేయడం జరిగినది. ఈ సందర్భముగా ప్రిన్సిపాల్ డాక్టర్ ఏడుకొండలరావు మాట్లాడుతూ క్షయవ్యాధి ఒక వృత్తిపరమైన వ్యాధిగా అభివృద్ధి చెందే ప్రమాదం ఆరోగ్య సంరక్షణ కార్మికులలో బాగా స్థిరపడిందన్నారు. రోగనిర్ధారణ, గుర్తించబడని అంటు టి.బి వ్యాధి ఉన్న రోగులకు తరచుగా బహిర్గతం కావడం వల్ల ఈ ప్రమాదం ఎక్కువగా ఉంటుందని తెలిపారు. రోగులకు ఇంకా చికిత్స అందించకపోతే లేదా చికిత్స అసమర్థంగా ఉంటే, కొనసాగుతున్న ప్రసార ప్రమాదం ఉందని తెలిపారు. స్థానిక టీబీ తో సంబంధం లేకుండా, ఆరోగ్య–సంరక్షణ సెట్టింగ్‌లలో టీబీ నుండి టీబీ హెల్త్ కార్ వర్కస్ లకు ప్రసారం చేయడం ప్రపంచంలోని దాదాపు ప్రతి దేశం నుండి నివేదించబడిందని పేర్కొన్నారు. భారతదేశం నుండి జరిపిన అధ్యయనాలు కూడా ఆరోగ్య కార్యకర్తలలో టి.బి సంభవం గణనీయంగా ఎక్కువగా ఉన్నట్లు చూపించాయని,ప్రసార ప్రమాదం సెట్టింగ్, వృత్తిపరమైన సమూహం, టి.బి భారం, రోగుల జనాభా, టి.బి సంక్రమణ నియంత్రణ చర్యల ప్రభావం ద్వారా మారుతూ ఉంటుందని తెలిపారు.ప్రమాదం ఎక్కువగా ఉన్న మొదటి వృత్తిపరమైన సమూహంగా నర్సులు గుర్తించబడ్డారని, ఇది వారికి, రోగులకు మధ్య సుదీర్ఘమైన తరచుగా సన్నిహిత సంబంధాన్ని కలిగి ఉండటంలో ఆశ్చర్యం లేదన్నారు. ఈ సందర్భముగా జిల్లా టిబి లెప్రసీ ఎయిడ్స్ ఇంచార్జ్ డాక్టర్ శ్రీవాణి మాట్లాడుతూ లేటెంట్ టిబి కనుగొనడానికి సి.వై. టి.బి స్కిన్ టెస్ట్ ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ టెస్ట్ ముంజేతికి 0.1 ఎం.యల్ ద్వారా పరీక్ష చేసి 42 నుంచి 72 గంటల లోపల పరీక్షచేసిన ప్రాంతములో 5 యమ్.యమ్ ఉంటే వారికీ టి.బి ఇంఫాషన్ అని గుర్తించి వారికీ కళ్ళె పరీక్ష, ఎక్సరే పరీక్ష చేసి వీటిలో పాజిటివ్ కనుక వచ్చినట్లు అయితే వారికీ టి.బి. కి సంబంధించిన మందులను పెట్టడం జరుగుతుందని తెలిపారు. ఇది కేవలం టిబికి సంబంధించిన ప్రాథమిక దశలోనే సి.వై. టి.బి స్కిన్ టెస్ట్ మాత్రమేనని తెలిపారు . కావున మెడికల్ కాలేజీ బోధన, బోధనేతన సిబ్బందికి అందరు ఫ్రంట్ లైన్ వర్కర్స్ విధిగా పరీక్ష చేసుకోవాలని తెలిపారు. డాక్టర్ టి. వెంకటేశ్వర్లు జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి మాట్లాడుతూ ప్రతి ఫ్రంట్ లైన్ వర్కర్స్ విధిగా పరీక్ష చేసుకోవాలని భారత దేశాన్ని టి.బి.రహిత దేశంగా మార్చేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిజిహెచ్ డిప్యూటీ సూపరిండెంట్ డాక్టర్ కిరణ్ కుమార్, డాక్టర్ మాధవీలత సి.ఎస్.ఆర్.యమ్.ఓ., డాక్టర్ తిరుమలరావు ఎస్.పి.యమ్.హెచ్.ఓ.డి, పి. సాంబశివరావు పాలమానాలజీ డిపార్ట్మెంట్, ఎస్.రత్నాకుమారి టి.బి. జిల్లా కోర్డినేటర్, సురేష్ బాబు, కోటేశ్వరావు, కాలేషాబాబు, జయరామిరెడ్డి, డి. శ్రీనివాసులు, జిల్లా మాస్ మీడియా అధికారి తదితరులు పాల్గొన్నారు.

## భూ రికార్డుల ఆధునికరణ పై సెక్రటరీలకు శిక్షణా కార్యక్రమం





**కార్పొరేషన్ పెన్ పవర్, ఒంగోలు ఏప్రిల్ 17**

క్విజ్ సాఫ్ట్వేర్, అడ్వాన్స్ సర్వే మెతడాలజీ ద్వారా నగరములో గ్రౌండ్ ట్రూతింగ్ పద్ధతిపై ప్రతి ఇంటి ఖచ్చితత్వం కోసం లేటెస్ట్ టెక్నాలజీతో లీగల్ సమస్యలు లేకుండా సులభతరముగా భూ రికార్డులను ఆధునీకరించడంపై నగరపాలక సంస్థ వార్డు ప్లానింగ్ అండ్ రెగ్యులేషన్ సెక్రటరీలకు, ఇతర సర్వే సంబంధిత సెక్రటరీలకు గురువారం నగరంలోని క్విజ్ కాలేజ్ నందు ఒక రోజు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. భారత గ్రామీణాభివృద్ధి మంత్రిత్వశాఖ డిపార్టుమెంటు ఆఫ్ ల్యాండ్ వారు పట్టణ భూ రికార్డులను ఆధునీకరించడం లక్ష్యంగా నక్ష (నేషనల్ జియో స్పేసియల్ నాలెడ్జ్– బెస్ట్ ల్యాండ్ సర్వే ఆఫ్ అర్బన్ హ్యాబిటేషన్) క్రింద భారత దేశం లోని 152 నగరాలు పట్టణాలను ఎంపిక చేసిన సంగతి విదితమే. అందులో భాగంగా రాష్ట్రం నుండి 10 పట్టణ స్థానిక సంస్థలు ( ఏలూరు, కాకినాడ, మంగళగిరి, తాడేపల్లి, గుంటూరు, ఒంగోలు, నెల్లూరు, కర్నూలు, తిరుపతి, అనంతపురం, కుప్పం మున్సిపాలిటి) ఎంపిక చేయబడ్డాయి. నక్షా సర్వేలో భాగంగా నగరంలోని అన్ని డివిజన్లలో 14 టీములు ఏర్పాటుచేసి వారిపై 5 సూపర్ వైజర్ల ద్వారా 15 రోవర్లతో ప్రతి రోజు సర్వే చేయడం జరుగుతుంది. ఈ కార్యక్రమానికి డి.టి.సి.పి డిప్యూటీ డైరెక్టర్ శ్రీనివాస్, ప్రవీణ్, వెంకటేశ్వర్లు, జి.ఐ.యస్ టీమ్ తో పాటు ఒంగోలు నగర పాలక సంస్థ కమిషనర్ డా. కోడూరి వెంకటేశ్వర రావు, ఒంగోలు నగరపాలక సంస్థ, పట్టణ ప్రణాళికా విభాగపు జడ్. సుధాకర్, ఎ.సి.పి ఇ. శ్రీలక్ష్మీ, ఎ.సి.పి–2, శ్రీ కె. బాబురావు, టౌన్ ప్లానింగ్ ఆఫీసర్, టౌన్ ప్లానింగ్ సూపర్వైజర్స్ పాల్గొన్నారు.

## నీటి తొట్టెల నిర్మాణంలో జాప్యాన్ని సహించేది లేదు

### – జిల్లా కలెక్టర్ స్పష్టీకరణ





**స్టాఫ్ రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ ఏప్రిల్ 17**

వేసవి దృష్ట్యా పశువులకు దాహం తీర్చే నీటితొట్టెల నిర్మాణంలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటానని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా హెచ్చరించారు. గురువారం ప్రకాశం భవనంలో డ్వామా అధికారులతోనూ, ఎంపీడీవోలతోనూ ఆమె ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఉపాధి హామీ పథకం కింద చేపట్టిన పనుల పురోగతిపై సమీక్షించారు. ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యం ఇస్తున్న నీటితొట్టెల నిర్మాణంలో జాప్యాన్ని సహించబోనని కలెక్టర్ స్పష్టం చేశారు. మంజూరు అయిన నీటితొట్టెల నిర్మాణాలను ఈ నెల 22వ తేదీ నాటికి పూర్తి చేయాలని ఆదేశించారు. వీటితో పాటు ఫారం పాండ్స్ నిర్మాణంపైనా దృష్టి సారించాలని చెప్పారు. ఉపాధి హామీ పనులు చేపట్టడానికి వేసవి కాలం అనుకూలం అయినందున పనుల్లో స్పష్టమైన పురోగతి కనిపించాలని అన్నారు. వచ్చే మూడు నెలలను సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు. లేబర్ మొబిలైజేషన్ పైనా ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్నారు. మెటీరియల్ కాంపోనెంట్ నిధుల మంజూరుకు లేబర్ మొబిలైజేషన్ కీలకం అని ఆమె స్పష్టం చేశారు. కూలీలకు రోజువారి సగటు వేతనం రూ. 290 కు తగ్గకుండా చూడాలని చెప్పారు. చేపట్టిన పనులను ఎప్పటికప్పుడు యాప్ లో నమోదు చేయాలని అన్నారు. ఈ విషయాల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు. సిబ్బంది ప్రతిరోజూ ఫీల్డ్ లో ఉండాలని ఆమె స్పష్టం చేశారు. కాగా , ఆయా పనులలో పురోగతిని పి.డీ. జోసఫ్ కుమార్ కలెక్టరుకు వివరించారు. ఈ సమావేశంలో ఏ.పి.డి.లు, ఏ.పి.ఓ.లు, ఈ.సి.లు పాల్గొన్నారు.

## మైకు చేతిలో ఉందని ఇష్టం వచ్చినట్టు మాట్లాడితే సహించేది లేదు కావూరి శ్రీనివాసరెడ్డి





**పెన్ పవర్ బ్యూరో బాపట్ల ఏప్రిల్ 17:**

మైకు చేతిలో ఉంది కదా అని ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే సహించేది లేదని తెలుగుదేశం పార్టీ మాజీ మండల అధ్యక్షుడు కావూరి శ్రీనివాసరెడ్డి మాజీ ఎమ్మెల్యే కోన రఘుపతి నీ హెచ్చరించారు. తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన ప్రసంగించారు. 27 వేల ఓట్ల మెజార్టీతో గెలుపొందిన ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ పై విమర్శలు చేయడం మానుకొని మీ పార్టీకి దూరమైన ఓటర్లను దగ్గర చేసుకునేందుకు ప్రయత్నించి పార్టీని బలోపేతం చేసుకోవాలని ఈ సందర్భంగా ఆయన సూచించారు. దేశం కోసం అసువులు బాసిన జస్వంత్ రెడ్డి విగ్రహాన్ని పట్టణంలో ఏర్పాటు చేయనీయకుండా అడ్డుకున్న ఘనత మీకే దక్కుతుందని అన్నారు. రెడ్డి సామాజిక వర్గాన్ని నియోజకవర్గంలో అణచివేయడానికి పాల్పడింది మీరు కాదా అని ప్రశ్నించారు. బాపట్ల మండలం ఓసి అయితే ఎస్టీ చేయించింది మీరు కాదా అని ప్రశ్నించారు. తెలుగుదేశం పార్టీ విజయం కోసం 9 సంవత్సరాలు కష్టపడి పని చేశారని అటువంటి వ్యక్తికి ప్రజలు పట్టం కట్టారని ఈ విజయం కూటమి విజయమని అన్నారు. ఓడిపోయామని ఈర్షతో ఏదేదో మాట్లాడితే కుదరదని అన్నారు. మైక్ ఉంది కదా అని ఇష్టం వచ్చినట్టు మాట్లాడితే చప్పట్లు వస్తున్నాయని అనుకుంటే సరికాదని తమ వద్ద కూడా మాట్లాడే వక్తలు ఉన్నారన్న విషయాన్ని గుర్తుపెట్టుకోవాలని పేర్కొన్నారు. ఎండిఓ కార్యాలయాన్ని అధికారంలోకి వచ్చిన వెంటనే కూలదోసి ఇప్పటివరకు కూడా నిర్మించలేదన్న విషయం మరిచిపోయారా అని ప్రశ్నించారు. ఎమ్మెల్యే నరేంద్ర వర్మ పై ఆరోపణలు చేయడం మానుకోవాలని ప్రెస్మిట్ పెట్టీ మాట్లాడటం కార్యకర్తలతో మాట్లాడించడం చేస్తే తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు చూస్తూ ఊరుకోరని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు తానికొండ దయా బాబు, శ్రీనివాసరావు, బొడుగు నాగేశ్వరరావు నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొని ప్రసంగించారు.

## వర్గీకరణ బిల్లు ఆమోదం 59 ఎస్సీ వర్గాలలకు ప్రయోజనం

### ఎస్సీ సెల్ అధ్యక్షులు మందా సుబ్బారావు

### –మూడు కేటగిరీల వారీగా కేటాయింపు

### ముఖ్యమంత్రికి ధన్యవాదములు తెలుపుతూ

### తీర్మానం చేసిన అద్దంకి నియోజకవర్గ ఎస్సీ సెల్ నాయకులు




**పెన్ పవర్, ఏప్రిల్ 17,అద్దంకి**

రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ చేసి ఆర్డినెన్స్ జారీ చేయడం ఎస్సీ వర్గాలకు ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందని బాపట్ల పార్లమెంట్ ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి అశోక్ అన్నారు. గురువారం నియోజకవర్గ కేంద్రమైన అద్దంకి పట్టణంలోని పోతురాజు గండిలోని నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో తెదేపా ఎస్సీ విభాగం నేతలు మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు మందా సుబ్బారావు మాట్లాడుతూ ఎన్డీఏ కూటమిలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబునాయుడు మంత్రివర్గ క్యాబినెట్ సమావేశంలో ఆమోదం తెలిపిన ఎస్సీలల్లో ఉన్నటువంటి 59 కులాలకు న్యాయం జరగాలన్న ఉద్దేశ్యం తో ఎస్సీలను మూడు విభాగాలు గా విభజించారన్నారు , ఈ మూడు గ్రూప్లలో ఒకటి లో రెల్లి మరియు 12 ఉపకులాలాలకు 1శాతం,గ్రూప్ 2 లో మాదిగ మరియు 18 ఉప కులాలకు 6.5 శాతం, గ్రూప్ 3 లో మాల మరియు 29 ఉప కులాలకు 7.5 శాతం రిజర్వేషన్లను అమలు చేసిందన్నారు . ఈ రిజర్వేషన్లు త్వరలో విడుదల చేస్తున్న మెగా డీఎస్సీ ఉపాధ్యాయ పోస్టుల నుండే అమలు జరిగేలా ఆంధ్ర రాష్ట్రంలో ఆర్డినెన్స్ తీసుకురావటంపై టిడిపి ఎస్సీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చిత్తశుద్ధితో వర్గీకరణ సాధ్యమైందని దళితుల అభివృద్ధి కూటమి ప్రభుత్వంలో జరిగిందన్నారు. సమాజంలో అన్యాయానికి గురికాబడిన అట్టడుగున ఉన్న సామాజిక వర్గాలకి న్యాయం చేసే దానిలో భాగంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, అదేవిధంగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు,జనసేన పార్టీ అధ్యక్షులు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ,అద్దంకి నియోజకవర్గ శాసనసభ్యులు, రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ లకు ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలియజేస్తూ తీర్మానం చేయడం జరిగిందన్నారు . ఈ కార్యక్రమంలో అద్దంకి నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు వలపర్ల సుబ్బారావు, కొరిశపాడు మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు మందా నాగేశ్వరావు, బల్లికురవ మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు వేల్పుల అబ్రహం, బాపట్ల పార్లమెంటరీ నియోజకవర్గం ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి కత్తి అశోక్, తెలుగు దేశం పార్టీ సీనియర్ నాయకులు ఎంజే స్టాలిన్, పూనూరి నెహేమియా, అద్దంకి పట్టణ ఎస్సీ సెల్ అధ్యక్షులు పసుమర్తి సామ్యూల్, గోల రాజశేఖర్, పసుమర్తి కోటయ్య, పునూరి నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## 19 న ఈ – చెక్ కార్యక్రమం జిల్లా కలెక్టర్






**కలెక్టరేట్ ఒంగోలు, పెన్ పవర్ ఏప్రిల్ 17**

స్వర్ణాంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా ఈ నెలలో " ఈ – చెక్ " ఇతివృత్తంతో కార్యక్రమాన్ని నిర్వహించబోతున్నట్లు జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా చెప్పారు. ప్రతినెలా మూడో శనివారం ప్రత్యేక ఇతివృత్తంతో పరిసరాల పరిశుభ్రత కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న నేపథ్యంలో ఈ నెల 19 న చేపట్టే కార్యక్రమంపై అన్ని శాఖల జిల్లా అధికారులతో గురువారం ప్రకాశం భవనంలో కలెక్టర్ ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ప్రభుత్వ కార్యాలయాలలోనూ, ప్రజల వద్ద ఉన్న ఈ–వ్యర్థాలను రీసైక్లింగ్ చేసే విధానము, నిర్వహణపై అవగాహన కల్పించాలని అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ప్రభుత్వం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన రీసైక్లింగ్ కేంద్రాలకు వీటిని తరలించేలా చర్యలు తీసుకోవాలని చెప్పారు. ఈ సమావేశంలో డిఆర్ఓ బి. చిన ఓబులేసు, అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## గురుకుల విద్యార్థులకు వ్యక్తిత్వ వికాసంపై అవగాహన

**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, ఏప్రిల్ 17 :**

యడ్లపాడు: మండలంలోని బోయపాలెం గ్రామంలోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ బాలుర గురుకుల పాఠశాలలో గురువారం వ్యక్తిత్వ వికాసంపై విద్యార్థులకు అవగాహన సదస్సును నిర్వహించారు. నరేంద్ర సువర్ణ కుమారి ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో విద్యార్థులకు వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత, క్రమశిక్షణ, ఆహారపు అలవాట్లపై ఆరోగ్యపరమైన సరికొత్త అంశాలపై అవగాహన అందించారు. సదస్సు అనంతరం జనరల్ క్విజ్ పోటీలు నిర్వహించారు. విజేతలకు ప్రోత్సాహక బహుమతులు అందించి ప్రోత్సహించారు. విద్యాలయ ప్రిన్సిపల్ దాసరి ప్రభకర్ అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ అధ్యక్షురాలు ఎన్. సువర్ణ కుమారి, ఉపాధ్యక్షుడు వై. ప్రసాదరావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# ఏపీ లో ఎస్సీ వర్గీకరణ ఆర్డినెన్స్ పై హర్షం

**ఎస్సీల్లోని అన్ని ఉప కులాలకు మేలు జరిగేలా సమాన అవకాశాలు**

**ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు అడపా మోహన్‌మాదిగ**



**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, ఏప్రిల్ 17 :**

దళితుల్లో సామాజిక న్యాయం, సమాన అవకాశాలు కల్పించేందుకు వీలుగా ఎస్సీ రిజర్వేషన్ అమలు కోసం ఆర్డినెన్స్ తీసుకోరావడం హర్షణీయమని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు అడపా మోహన్‌మాదిగ అన్నారు. గురువారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ ముఖ్య మంత్రి నారా చంద్రబాబునాయుడు ఇచ్చిన హామీని ఆచరణలో చూపి మాదిగ జాతి సంక్షేమం కోసం పాటుపడ్డారని చెప్పారు. మొదటి కమిటీ వేసి నప్పటి నుంచి సుప్రీంకోర్టు తీర్పు వచ్చేవరకు, ఇప్పుడు వర్గీకరణ అమలు చేసే వరకు చంద్రబాబు ఒకే మాటపై నిలచారని గుర్తు చేశారు. ఇందువల్ల ఎస్సీల్లోని అన్ని ఉప కులాలకు మేలు జరిగేలా సమాన అవకాశాలు ఏర్పడతాయని వెల్లడించారు. సీఎం చంద్రబాబు చొరవతో దళితులు అగ్రపథాన నిలిచారని, దళిత వాడల్లో సంపద సృష్టి జరుగుతుందని వివరించారు. సీఎం చంద్రబాబునాయుడు అసమానతలపై ఇంకా పోరాటం చేస్తూ, సామాజిక న్యాయానికి కట్టుబడి ఉన్నారని స్పష్టం చేశారు.

## ఘనంగా అఖండ ఫౌండేషన్ గౌరవ అధ్యక్షులు జీవీఎల్ మోహన్ గౌడ్ జన్మదిన వేడుకలు

**ఫౌండేషన్ సేవలు విస్తృతం చేస్తామన్న అఖండ ఫౌండేషన్ అధ్యక్షులు విన్నకోట సురేష్**





**పెన్ పవర్ బ్యూరో బాపట్ల ఏప్రిల్ 17:**

మంచి మనసు సేవ భావం కలిగిన మనసున్న బిజెపి సీనియర్ నాయకులు అఖండ ఫౌండేషన్ గౌరవ అధ్యక్షులు జివిఎల్ మోహన్ గౌడ్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అఖండ ఫౌండేషన్ అధ్యక్షులు విన్నకోట సురేష్.. కార్యాలయంలో బుధవారం ఫౌండేషన్ గౌరవ అధ్యక్షులు జివిఎల్ మోహన్ గౌడ్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.. ముందుగా ఫౌండేషన్ కుటుంబ సభ్యుల మధ్య కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించారు.. ఈ సందర్భంగా ఫౌండేషన్ అధ్యక్షులు విన్నకోట సురేష్ మాట్లాడుత్మూ మాకు ఎంతో ఆత్మీయులు ఫౌండేషన్ గౌరవ అధ్యక్షులు బిజెపి సీనియర్ నాయకులు మోహన్ గౌడ్ బాపట్ల ప్రాంత ప్రజలకు ఎంతో సుపరిచితులు అటు పార్టీకి ఇటు పౌండేషన్ కి అనేక సేవలను అందిస్తున్నారని వారి జన్మదినం సందర్భంగా ఫౌండేషన్ సభ్యుల మధ్య జరుప కోవడం చాలా ఆనందంగా ఉందని వారి సేవలను కొనియాడారు. ఫౌండేషన్ గౌరవ అధ్యక్షులు జివిఎల్ మోహన్ గౌడ్ మాట్లాడుత్మూ బాపట్ల నియోజకవర్గం లో అఖండ ఫౌండేషన్ సేవలను ప్రజలకు మరింత చేరువ కావాలని ఆ దేవదేవుని మనస్ఫూర్తిగా కోరుకున్నట్లు అఖండ ఫౌండేషన్ గౌరవ అధ్యక్షులు జివిఎల్ మోహన్ గౌడ్ అన్నారు. తన పుట్టిన రోజు సందర్భంగా ఫౌండేషన్ సభ్యులు, మిత్రులతో కలిసి విన్నకోట సురేష్ ఆధ్వర్యంలో వేడుకలను జరుపుకోవడం చాలా ఆనందంగా ఉందని. తనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు. అఖండ ఫౌండేషన్ ద్వారా ఇప్పటికే అనేక సేవా కార్యక్రమాలు చేపట్టామని, వీటిని విస్తృతం చేస్తామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో అఖండ ఫౌండేషన్ సభ్యులు పులిగడ్డ శ్యాంప్రసాద్, గొర్ల ఆంజనేయులు, చేజర్ల సతీష్, ఆరుమళ్ళ సుధాకర్ రెడ్డి, ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో నీటి తీరువా పన్నును అత్యధిక ప్రాధాన్యతతో వసూలు చేయాలి – జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ..!

**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, మచిలీపట్నం, ఏప్రిల్, 17**

బుధవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ నగరంలోని వారి క్యాంపు కార్యాలయంలో సంయుక్త కలెక్టర్ గీతాంజలి శర్మతో కలిసి రెవెన్యూ అధికారులతో వర్చువల్ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 32 కోట్ల రూపాయల నీటి తీరువా పన్ను వసూలు చేయవలసి ఉండగా ఇప్పటివరకు 9 కోట్ల రూపాయలు వసూలు చేశారన్నారు. మిగిలిన పన్ను కూడా రైతుల నుండి సత్వరమే వసూలు చేయుటకు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ పన్ను ద్వారా పంట కాలువల మరమ్మతులు చేపట్టుటకు ఎంతో వీలుంటుందన్నారు. భూముల క్రమబద్ధీకరణ ప్రణాళిక బద్ధంగా చేపట్టాలని అభ్యంతరం లేని పోరంబోకు భూములలో ఎవరైనా అక్రమంగా నివసిస్తూ ఉంటే గుర్తించి వారి చేత క్రమబద్ధీకరణకు దరఖాస్తులు పెట్టించాలని సూచించారు. సబ్ డివిజన్లు సజావుగా చేయాలన్నారు.ఈ వర్చువల్ సమావేశంలో డిఆర్ఓ కె చంద్రశేఖర రావు, మచిలీపట్నం గుడివాడ ఉయ్యూరు ఆర్డిఓ లు స్వాతి, బాలసుబ్రమణ్యం, హేలా షారోన్, తహసిల్దార్లు పాల్గొన్నారు.



# కృష్ణాజిల్లాలో 800 కోట్ల రూపాయల వ్యయంతో పలు విద్యుత్ కేంద్రాలను ఏర్పాటు చేసి ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా విద్యుత్తును సరఫరా చేస్తాం

**రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్**

**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్,మచిలీపట్నం, ఏప్రిల్, 17:**

మచిలీపట్నం పార్లమెంటు సభ్యులు వల్లభనేని బాలశౌరి, పెనమలూరు శాసనసభ్యులు బోడె ప్రసాద్ లతో కలిసి పెనమలూరు నియోజకవర్గం లోని ఉయ్యూరులో టిడ్కో గృహ సముదాయం వద్ద 4.36 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించిన 33/11 కేవీ అవుట్డోర్ విద్యుత్ ఉపకేంద్రం ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు మాట్లాడుతూ ఉయ్యూరు లోని టిడ్కో గృహాలు, శ్రీనివాస్ నగర్, సౌభాగ్యనగర్, శాంతినగర్, వివేకానంద నగర్ ప్రాంతాలకు అవసరమైన విద్యుత్తును ప్రస్తుత విద్యుత్ ఉపకేంద్రం నుండి సరఫరా చేయడం జరుగుతుందన్నారు. ఉయ్యూరు లోనే ఇంకొక 132 కెవి విద్యుత్ ఉపకేంద్రం శంకుస్థాపన చేసి మధ్యలో వదిలేశారని శాసనసభ్యులు చెబుతున్నారని దానికి సంబంధించి కూడా శాఖ పరంగా ఫీజిబిలిటీ నివేదికను తెప్పించుకొని నిర్మించేందుకు తగిన చర్యలు తీసుకుంటామన్నారు. అలాగే పెడన నియోజకవర్గం, ఏపీఐఐసీ పారిశ్రామిక వాడలోను పలు విద్యుత్ ఉప కేంద్రాలు కావాలని కోరుతున్నారన్నారు. అంతే కాకుండా ప్రస్తుతం బందరు ఓడరేవు నిర్మాణం శరవేగంగా జరుగుతోందని దాని కార్యకలాపాలకు విద్యుత్ అవసరాలు చాలా ఉన్నాయన్నారు. ఇందుకోసం కృష్ణాజిల్లాలో 800 కోట్ల రూపాయల వ్యయంతో వివిధ రకాల విద్యుత్ ఉపకేంద్రాలను నెలకొల్పుటకు చర్యలు తీసుకుంటామన్నారు. ప్రతి సంవత్సరం విద్యుత్ వినియోగం 6 నుంచి 8 శాతం పెరుగుతొందన్నారు. అందుకు అనుగుణంగా విద్యుత్తును ఉత్పత్తి చేయాల్సిన అవసరం ఉందన్నారు.రాష్ట్రవ్యాప్తంగా విద్యుత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని అమరావతిలో రాష్ట్ర ముఖ్యమంత్రి చొరవతో 400 కే.వి గెస్సోలిన్ విద్యుత్ ఉప కేంద్రాన్ని 6 వేల కోట్ల రూపాయల వ్యయంతో సాంకేతికతను ఉపయోగించుకొని 80 ఎకరాలకు బదులుగా కేవలం 8 ఎకరాల్లోనే శంకుస్థాపన చేశామన్నారు. దేశంలో గాలిమరలు, సౌరఫలకాల ద్వారా పునరుత్పాదక శక్తిని పెంపొందించుకునేందుకు మన రాష్ట్రం చాలా అనుకూల ప్రాంతంగా ఉందన్నారు. ముఖ్యంగా రాయలసీమ జిల్లాలు, ఇటీవల ప్రకాశం జిల్లా చాలా అనుకూల ప్రాంతాలుగా ఉన్నాయన్నారు. ప్రతి ఇంటికి విద్యుత్ ఖర్చు పెరుగుతుందన్నారు. ప్రధానమంత్రి సూర్య ఘర్ కింద కేంద్ర ప్రభుత్వం 1 కిలోవాటుకు 30 వేల రూపాయలు, రెండు కిలోవాట్లకు 60 వేల రూపాయలు, మూడు కిలోవాట్లకు 78,000 రాయితీలు కల్పిస్తోందన్నారు. ప్రతి ఇంటిపైన సౌరఫలకాలు ఏర్పాటు చేసుకుని ఈ అవకాశాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. రాష్ట్రంలో నాలుగున్నర లక్షల కనెక్షన్లు కావలసి ఉండగా రాష్ట్ర ముఖ్యమంత్రి లేఖ రాయగానే ప్రధానమంత్రి మూడు లక్షల కనెక్షన్లు మంజూరు చేయుటకు చేయడం జరిగిందన్నారు. ఎస్సీ ఎస్టీలకు మన రాష్ట్ర ప్రభుత్వమే ఖర్చుభరిస్తోందని, బీసీలకు మాత్రం 20 వేల రూపాయలు అదనపు సహాయం అందిస్తోందన్నారు. వెండారులను వెంటనే పిలిచి పనులు మొదలు పెట్టాలన్నారు. ఫలితాలు వస్తేనే ప్రజలు మొగ్గు చూపుతారని, ఆ



దిశగా ప్రత్యేక దృష్టి సారించి గ్రామానికి 10 మంది చేత సూర్య ఘర్ సౌరఫలకాలు ఏర్పాటు చేయించాలన్నారు. .రాష్ట్రంలో 20 లక్షల సూర్య ఘర్ కనెక్షన్లు కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసేందుకు సిద్ధంగా ఉందన్నారు. అందులో ప్రతి నియోజకవర్గానికి 10 నుండి 12 వేల కనెక్షన్లు ఏర్పాటు చేసుకోవచ్చన్నారు. ప్రతి విద్యుత్ కేంద్రం వద్ద సౌరఫలకాలను ఏర్పాటు చేసి విద్యుత్ ఉత్పత్తి చేసి రెగ్యులర్ లైనులకు సరఫరా చేస్తామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తుందని రహదారుల కోసం మొదటి దశలో 800 కోట్ల రూపాయలు ఖర్చు చేసిందని, రెండో విడతలో మరల 600 కోట్ల రూపాయలు మంజూరు చేస్తున్నామన్నారు. అసంపూర్తిగా ఉన్న టిడ్కో గృహాల నిర్మాణం అన్ని మౌలిక సదుపాయాలతో త్వరలో పూర్తి చేస్తామని ఇందుకోసం బ్యాంకులతో అనుసంధానం చేస్తున్నామన్నారు. తమ ప్రభుత్వం ప్రజలపై ఎలాంటి విద్యుత్ చార్జీల పెంపు భారం వేయలేదని మీడియా ప్రతినిధులు అడిగిన ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. సాక్షి దినపత్రిక కేవలం తప్పుడు రాతలు రాస్తుందని ఆ రాతలు మానుకోవాలని హితవు పలికారు.గత ప్రభుత్వం ఎఫ్ పి పి సి ఏ చార్జీల కింద వసూలు చేయాలని నిర్ణయించడంతో ఆచార్జీలు వసూలు చేయడం జరుగుతుందన్నారు. అంతేగాని తమ ప్రభుత్వం విద్యుత్ ఛార్జీలు పెంచలేదని స్పష్టం చేశారు. తాము 2019లో మిగులు బడ్జెట్ తో అప్పటి కొత్త ప్రభుత్వానికి అప్పుజెప్పామన్నారు. ప్రజలందరూ ఈ విషయం అర్థం చేసుకోవాలని కోరారు. వ్యవసాయానికి 9 గంటలు, ఇళ్లకు 24 గంటలు విద్యుత్ సరఫరా కోసం దెబ్బతిన్న విద్యుత్ స్తంభాలు, వైర్లు మార్చడానికి రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు కలిసి10 వేలకోట్ల రూపాయలు ఖర్చు చేయడం జరుగుతుందన్నారు. రెండో విడతలో మరో 17 వేల కోట్ల రూపాయలు ఖర్చు చేయనున్నామన్నారు. ఉత్పత్తి అయిన విద్యుత్తు వృధా కాకుండా 1000 మెగావాట్ల బ్యాటరీ స్టోరేజ్ చేసుకునేందుకు వీలుగా ముఖ్యమంత్రి కేంద్ర ప్రభుత్వాన్ని కోరారని అందుకు కేంద్ర ప్రభుత్వం అంగీకరించడంతో త్వరలో టెండర్లు పిలవడం జరుగుతుందన్నారు. మచిలీపట్నం పార్లమెంటు సభ్యులు వల్లభనేని బాలశౌరి మాట్లాడుతూ లో వోల్టేజ్ సమస్యతో బాధపడుతున్న ప్రజలకు ఈ విద్యుత్ ఉప కేంద్రం వలన ఎంతో ప్రయోజనం చేకూరుతున్నదన్నారు. మల్లవల్లి పారిశ్రామికవాడలో 230 కె.వి విద్యుత్ ఉప కేంద్రముల ఏర్పాటు చేయవలసిన అవసరం ఉందన్నారు.బందరు ఓడరేవు నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయని అక్కడ 132, 220, కెవి విద్యుత్ ఉప కేంద్రాల అవసరం చాలా ఉందన్నారు. ఇందుకోసం ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలన్నారు. తద్వారా నియోజకవర్గంలో విద్యుత్ సమస్యలు తీరడమే కాకుండా నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కూడా రాబోతున్నాయన్నారు. ప్రధానమంత్రి సూర్య ఘర్ పథకం పై జిల్లాలో విస్తృతంగా అవగాహన సదస్సులు నిర్వహించి ప్రజలు సద్వినియోగం చేసుకునేలా అధికారులు కృషి చేయాలన్నారు. కాలుష్యం పెరిగిపోయి మనిషి జీవితకాలం తగ్గిపోతోందని, కాలుష్య రహిత ఆంధ్రప్రదేశ్ గా తీర్చిదిద్దేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గ్రీన్ ఎనర్జీని ప్రోత్సహిస్తున్నారన్నారు. జల జీవన్ మిషన్ ద్వారా ఇంటింటికీ కుళాయి వేయించి నీటిని సరఫరా చేసే కార్యక్రమం చేపడుతున్నామన్నారు. పెనమలూరు శాసనసభ్యులు బోడే ప్రసాద్ మాట్లాడుతూ గత మూడు నాలుగు సంవత్సరాలుగా నిర్మాణంలో ఉండి ఈ విద్యుత్ ఉపగేంద్రం ఆగిపోయిందని నేడు నిర్మాణం పూర్తి కావడంతో ఉయ్యూరు చుట్టుపక్కల పరిసర ప్రాంతాల ప్రజలకు మేలు జరుగుతుందన్నారు. ఏ చిన్న గాలి వచ్చినా లో వోల్టేజ్ సమస్యతో ప్రజలు రాత్రంతా చీకట్లో ఉండి చాలా ఇబ్బందులు పడే వారన్నారు. గత ఆరు సంవత్సరాల కిందట శంకుస్థాపన చేసిన132 కెవి విద్యుత్ ఉపకేంద్రం నిర్మాణం మధ్యలో ఆగిపోయిందన్నారు. ఈ కేంద్రం పూర్తయితే ఇంకా రెండు మూడు మండలాల ప్రజలకు విద్యుత్ సమస్యలు తప్పుతాయన్నారు. ఏదైనా విద్యుత్ సమస్య వస్తే విజయవాడ, గంగూరు, పామర్రు విద్యుత్ కేంద్రాల నుండి విద్యుత్తు సరఫరా చేయాల్సి వస్తుందన్నారు.

రాను రాను ఉయ్యూరు పట్టణంలో కూడా విద్యుత్ వినియోగం బాగా పెరిగిందన్నారు. నియోజకవర్గంలో 2500 టిడ్కో గృహాల నిర్మాణం చేపట్టడం జరిగిందని, 90% పూర్తయ్యాయని, అన్ని మౌలిక సదుపాయాలతో వచ్చే మూడు నెలల్లో పూర్తి చేస్తామన్నారు. పి.ఎం సూర్యాఘర్ పథకం చాలా మంచిదని తాను తన కార్యాలయము, ఇంటికి సౌర ఫలకాలు ఏర్పాటు చేసుకుని ఖర్చు తగ్గించుకున్నానని ప్రజలు కూడా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. తమ ప్రభుత్వం వచ్చాక గత ఎనిమిది నెలలుగా నియోజకవర్గంలో 26 కోట్ల రూపాయల ఉపాధి హామీ నిధులతో గ్రామాల్లో పలు అభివృద్ధి పనులు పూర్తి చేశామన్నారు. ఉయ్యూరు మున్సిపాలిటీలో 27 కోట్ల రూపాయల వ్యయంతో వేగంగా అభివృద్ధి పనులు జరిగాయన్నారు. అలాగే తాడిగడప మున్సిపాలిటీలో 10 కోట్ల రూపాయలు వ్యయంతో పనులు జరిగాయి అన్నారు. ఇంకనూ మరో 20 కోట్ల రూపాయల వ్యయంతో గ్రామాల్లో పనులు జరుగుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ చైర్మన్ వల్లభనేని సత్యనారాయణ సిపిడిసిఎల్ ఎస్ ఈ సత్యానందం, మునిసిపల్ కమిషనర్ వెంకటేశ్వరరావు, తహసిల్దారు సురేషు, విద్యుత్ ఈ ఈ లు కృష్ణా నాయక్, సుధా సుధాకర్ తదితర అధికారులు, అనధికారులు పాల్గొన్నారు.

## వైసీపీపై సాహసోపేత పోరాటంతోనే కొల్లూరికి ఏఎంసీ చైర్మన్ పదవి

**ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్..! -ఎమ్మెల్యే కృషి, పట్టుదలతోనే కొల్లూరికి చైర్మన్ పదవి.**

**టీడీపీ నియోజకవర్గ పరిశీలకులు కనపర్తి శ్రీనివాసరావు.**



**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, మచిలీపట్నం, ఏప్రిల్,17:**

వైసీపీ పరిపాలనలో సాహసోపేత పోరాటం చేసిన కొల్లూరి వెంకటేశ్వరరావుకు ఏఎంసీ చైర్మన్ పదవి దక్కిందని అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ అన్నారు. గురువారం అవనిగడ్డలోని ఎమ్మెల్యే కార్యాలయంలో అవనిగడ్డ వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన చైర్మనుగా ఎన్నికైన కొల్లూరి వెంకటేశ్వరరావుకు ఎమ్మెల్యే ఆధ్వర్యంలో ఘన సన్మాన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా వెంకటేశ్వరరావు దంపతులను ఎమ్మెల్యే బుద్ధప్రసాద్, నియోజకవర్గ యువ నాయకులు మండలి వెంకట్రామ్, టీడీపీ నియోజకవర్గ పరిశీలకులు కనపర్తి శ్రీనివాసరావు ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ మాట్లాడుతూ కొల్లూరి వెంకటేశ్వరరావు వైసీపీ పాలనలో అణచివేత వైఖరిని ఎదుర్కొని నాటి పాలనలో అక్రమాలను అడుగడుగునా ప్రశ్నిస్తూ, పార్టీ పిలుపునిచ్చిన ప్రతి కార్యక్రమాన్ని నిర్వహించారన్నారు. పనిచేసే కార్యకర్తకు పదవి దక్కటంతో నియోజకవర్గంలో ప్రతి ఒక్కరూ సంతోషం వ్యక్తం చేస్తున్నారన్నారు. నియోజకవర్గంలో కూటమి ఐక్యత చెక్కుచెదరకుండా ముందుకు సాగడమే ధ్యేయంగా పని చేస్తున్నట్లు తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే ధ్యేయంగా కూటమి నాయకులు తమ గ్రామాల్లోనూ ఐక్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. గొల్లమంద రోడ్డుకు టెండర్ ప్రక్రియ పూర్తయిందని, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ త్వరలో ఆ రోడ్డుకు శంకుస్థాపన చేస్తారని తెలిపారు. ఎదురుమొండి బ్రిడ్జికి కేంద్రం నుంచి పర్యావరణ అనుమతులు రావాల్సి ఉందన్నారు. ఈలోపు ఎవరెవరో వచ్చి ఏవేవో మాటలు చెబితే అవేమి జరిగే పనులు కాదన్నారు. ఇటీవల మాజీ ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ చేసిన విమర్శలపై ఆయన స్పందిస్తూ ఎక్కడైనా అవినీతి జరుగుతుంటే ఫిర్యాదు చేయాలని సూచించారు. టీడీపీ నియోజకవర్గ పరిశీలకులు కనపర్తి శ్రీనివాసరావు మాట్లాడుతూ ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ కృషి పట్టుదలతోనే కొల్లూరి వెంకటేశ్వరరావుకు మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి దక్కిందన్నారు. రాష్ట్రంలో పలు ఏఎంసీ పదవుల కేటాయింపులో ఒకరిద్దరు ఎమ్మెల్యేల అసంతృప్తి వ్యక్తం చేసిన ఘటనలతో పాటు, అవనిగడ్డ ఏఎంసీ కూడా పలు మలుపులు తిప్పేందుకు ప్రయత్నాలు జరిగినప్పటికీ, వాటన్నింటినీ ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ నియంత్రించి కొల్లూరి వెంకటేశ్వరరావుకు చైర్మన్ పదవి దక్కటంలో కీలకపాత్ర పోషించారన్నారు. మాజీ ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ ఇటీవల చేసిన వ్యాఖ్యలపై కనపర్తి శ్రీనివాసరావు స్పందిస్తూ అవనిగడ్డ నియోజకవర్గంలో అభివృద్ధి మండలి వెంకటకృష్ణారావు, మండలి బుద్ధ ప్రసాద్ హయాంలోనే జరిగిందన్నారు. గాలి కబుర్లు చెప్పుకుంటూ సమయం గడపటం మంచి పద్ధతి కాదని హెచ్చరించారు. కార్యక్రమంలో ఏఎంసీ మాజీ చైర్మన్ మండవ బాలవర్ధిరావు, మాజీ సీడీసీ చైర్మన్ రావి నాగేశ్వరరావు, డీసీ వైస్ చైర్మన్ బచ్చు రఘునాథ్ ప్రసాద్, సీనియర్ నాయకులు పర్చూరి దుర్గాప్రసాద్, టీడీపీ మోపిదేవి మండల అధ్యక్షులు నడకుదుటి జనార్ధనరావు, మాజీ ఎంపీపీలు బండే కనకదుర్గ, మోర్ల జయలక్ష్మి, సర్పంచులు పైడిపాముల కృష్ణకుమారి, దిడ్ల జానకీ రాంబాబు, కొల్లూరి కోటేశ్వరరావు, మాజీ వైస్ ఎంపీపీ లుక్కా వెంకట పిచ్చియ్య, ఆసుపత్రి డైరెక్టర్ బచ్చు కృష్ణకుమారి, నీటి సంఘం అధ్యక్షులు రేపల్లె రవీంద్ర, పరిసే చలపతి, నాయకులు కొల్లూరి వాసు, మేడికొండ విజయ్, కంచర్ల ఆనంద్, బుల్లా కిషోర్, మండలి సుధీర్, మురాద్ బేగ్, మెగావత్ గోపీ, గుగ్గిలం శ్యాంకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ‘రన్ఫర్ జీసెస్’ జయప్రదం చేయాలి

**కరపత్రాలు ఆవిష్కరిస్తున్న సంఘకాపరులు, పెద్దలు**

**పెన్ పవర్ బ్యూరో బాపట్ల ఏప్రిల్ 17:**

బాపట్ల ప్రతి ఏడాది వలే ఈ ఏడాది 19వ తేది శనివారం రన్ఫర్ జీసెస్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు ఎఫ్ బ్ల్యు కోల్ తెలిపారు ఈ కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాలను సంఘ ప్రతినిధులతో కలిసి బుధవారం విజయలక్ష్మీపురంలో ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణ, మండల పరిధిలోని సంఘకాపరులు పెద్దలు, విశ్వాసులు, యువత ఈ కార్యక్రమానికి తరలి వచ్చి విజయవంతం చేయాలని కోరారు. ఉదయం 6 గంటలకు సూర్యలంక రోడ్డులోని ఇండెన్ గ్యాస్ గూడెం వద్ద నుంచి ప్రారంభమై విజయలక్ష్మీపురం, కొత్తపేట, దగ్గుమల్లివారిపాలెం, విలియం బూత్, జూనియర్ కళాశాల, అంబేద్కర్ సర్కిల్, పాతబస్టాండ్, కొతబస్టాండ్, విద్యానగర్ వరకు కార్యక్రమాన్ని నిర్వహించి తిరిగి సీబీజెడ్ చర్చ్ వద్ద ఈ కార్యక్రమాన్ని ముగిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో గేరా మణిభూషణ్, దాసరి శ్యామ్ లివింగ్టన్, గడ్డం ఏలియా, జి. జాన్వెస్లీ, కాగిత సుందరదాసు పాల్గొన్నారు.



# ప్రజా సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో విజయవాడలో ఈ నెల 22న జరుగు ప్రదర్శన సభను విజయవంతం చేయండి

**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, మచిలీపట్నం, ఏప్రిల్,17:**

ప్రజా సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో విజయవాడలో ఈ నెల 22న లెనిన్ 15 5 జయంతిని పురస్కరించుకొని మధ్య భారతంలో జరుగుతున్న కగార్ దాడిని ఆపి శాంతిని నెలకొల్పాలని పాలస్తీనాలో జరుగుతున్న నరమేధం అంతం కావాలని కోరుతూ నిర్వహించు శాంతి ర్యాలీని సభను విజయవంతం చేయాలని ప్రజా సంఘాల ఐక్యవేదిక నాయకులు సింగోతు నాగేంద్రరావు పిలుపునిచ్చారు ఆయన కృష్ణా జిల్లా చల్లపల్లిలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ముందుగా ఐక్యవేదిక ఆధ్వర్యంలో విజయవాడలో నిర్వహిస్తున్న శాంతి ర్యాలీ సభ ప్రచార వాల్పోస్టర్ను ప్రజాసంఘాల నాయకులు ఆవిష్కరించారు. అనంతరం రైతు కూలీ సంఘం నాయకులు సింగోతు నాగేంద్రావు మాట్లాడుతూ 15 5 లెనిన్ జయంతిని పురస్కరించుకుని విజయవాడలో నిర్వహించు ర్యాలీ సభలో పెద్ద ఎత్తున ప్రజల పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.ఈ



నెల 22న ఉదయం 10 గంటలకు లెనిన్ సెంటర్లో కగార్ దాడిని ఆపివేయాలని శాంతిని నెలకొల్పాలని పాలస్తీనాలో జరుగుతున్న నరమేధం అంతం కావాలని ప్రభుత్వం చర్చల ద్వారా శాంతి నెలకొల్పాలని కోరుతూ ర్యాలీ నిర్వహించి అనంతరం విజయవాడ ప్రెస్ క్లబ్ లో సభ నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ సభలో ప్రజాసంఘాల నాయకులు పాల్గొని నెత్తురోడుతున్న మధ్య భారత అడవుల్లో ఆదివాసులకు సంఘీభావం ప్రకటించాలని కోరారు 1870లో ప్రపంచంలోనే తొలి సోషలిస్ట్ విప్లవాన్ని విజయవంతం చేసిన మహోపాధ్యాయుడు వి ఐ లెనిన్ జన్మించారని తెలిపారు. సామ్రాజ్యవాదం అంటేనే యుద్ధమని విశ్లేషించి మొదటి ప్రపంచ యుద్ధంతో కొట్లాదిమందిని బలిగొంటున్న అధర్మ యుద్ధాన్ని వ్యతిరేకించారని ఆయన పేర్కొన్నారు 1917 అక్టోబర్లో సోషలిస్ట్ విప్లవాన్ని విజయవంతం చేసి శ్రమజీవుల పాలిట భూలోక స్వర్గాన్ని సృష్టించారని తద్వారా యూరప్ ఖండం అంతటికి గొప్ప విప్లవ ప్రేరణ అందించారన్నారు. ప్రభుత్వం విధ్వంసకరమైన రాజ్యాంగ వ్యతిరేక దాడికి స్వస్తి పలికి శాంతి చర్చలకు సిద్ధం కావాలని ఆదివాసి ప్రజల రక్షణ నిజమైన అభివృద్ధి లక్ష్యంగా ముందుకు రావాలని ఆయన కోరారు ఈ సమావేశంలో ప్రజా సంఘాల ఐక్యవేదిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## 50 మంది మహిళలకు చీరలు పంపిణీ





**కందుకూరు పెన్ పవర్, ఏప్రిల్ 17**

దివివారిపాలెం గ్రామం లో తానికొండ ఆంజనేయులు ఆధ్వర్యంలో ఎస్టీ కాలనీకి చెందిన 50 మంది మహిళలకు చీరల పంపిణీ చేశారు. బుధవారం కందుకూరు పట్టణ పరిధిలోని దివివారిపాలెం గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ సీతా సమేత కోదండరామస్వామి విగ్రహ ప్రతిష్ట మరియు మహా కుంభాభిషేకం మహోత్సవ కార్యక్రమం సందర్భంగా దివివారిపాలెం ఎస్టి కాలనీ వాసులు కి చీరలు పంపిణీ చేసినట్లు తానికొండ ఆంజనేయులు తెలిపారు. ఈ కార్యక్రమం లో దివి తిరుపతి నాయుడు, దివి నరసింగరావు,దివి ప్రసాద్ రావు, తానికొండ ఆంజనేయులు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## న్యాయమైన సమస్యలు పరిష్కరించాలంటూ నిరసన కార్యక్రమం చేపట్టిన సిహెచ్ఓలు

కొమరోలు లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద నిరసన కార్యక్రమం చేపట్టిన సిహెచ్ఓలు.
ట్రాన్స్ఫర్ పాలసీ సిహెచ్ఓ లకు కల్పించాలని, ఈపీఎఫ్ఓ పునరుద్ధరించాలని, ఎన్ హెచ్ యం ఉద్యోగులతో సమానంగా వేతన సవరణ చేయాలని తదితర వాటిని డిమాండ్ చేసిన సిహెచ్ఓలు.




**కొమరోలు పెన్ పవర్ ఏప్రిల్ 17**

తాము ఎదుర్కొంటున్న ఏమైనా సమస్యలను సత్వరమే పరిష్కరించాలని కోరుతూ కొమరోలు మండలం లోని విలేజ్ హెల్త్ క్లినిక్ లో పనిచేస్తున్న సిహెచ్ఓలు గురువారం నిరసన కార్యక్రమం చేపట్టారు. గురువారం కొమరోలు లోని మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి చేరుకున్న సిహెచ్వోలు ప్లే కార్డులు చేతబట్టి నిరసన చేశారు .ఆ సందర్భంగా వారు మాట్లాడుతూ ,ట్రాన్స్ఫర్స్ పాలసీ సిహెచ్ఓలో కూడా కల్పించాలన్నారు. ఈపీఎఫ్ఓ పునరుద్ధరించాలని ,ఎన్ హెచ్ ఎం ఉద్యోగులతో సమానంగా వేతన సవరణ చేయాలని వారు డిమాండ్ చేశారు .పే రెంటల్ మరియు కరెంట్ బిల్లులు చెల్లించాలని, ఆయుష్మాన్ భారత్ నిబంధనల ప్రకారం సిహెచ్ఓ లను క్రమబద్ధీకరించాలని వారు కోరారు. ఎఫ్ ఆర్ ఎస్ నుంచి సిహెచ్ఓ లకు మినహాయింపు ఇవ్వాలని, హెల్త్ క్లినిక్ లలో సిహెచ్ఓలకు అడ్మినిస్ట్రేషన్ బాధ్యతలు కల్పించాలని తదితర న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సిహెచ్ఓలు డిమాండ్ చేస్తూ నిరసన కార్యక్రమం చేపట్టారు. ఆ కార్యక్రమంలో కొమరోలు మండలంలోని రాజుపాలెం, కొమరోలు పిహెచ్సిల పరిధిలోని గ్రామాలలోని విలేజ్ హెల్త్ క్లినిక్లలో పనిచేస్తున్న సి హెచ్ ఓ లు పాల్గొన్నారు. ఆ మేరకు కొమరోలు ప్రభుత్వ వైద్యాధికారి చైతన్య దీపక్ కు వినతిపత్రం సమర్పించి, తమ న్యాయమైన సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి తమకు న్యాయం జరిగేందుకు కృషి చేయాలని వారు విజ్ఞప్తి చేశారు.

# విద్యార్థులు సాంకేతికతను అందిపుచ్చుకోవాలి

## మండల విద్యాశాఖాధికారి సుబ్బారెడ్డి -నాగార్జున పబ్లిక్ స్కూల్లో రోబోటిక్ ల్యాబ్ ఆవిష్కరణ

## విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పన లక్ష్యం -డైరెక్టర్ షాలిని రెడ్డి
















**కందుకూరు పెన్ పవర్, ఏప్రిల్ 17**

విద్యార్థులు కాలానుగుణంగా మారే సాంకేతికతను అందిపుచ్చుకొని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని మండల విద్యాశాఖ అధికారి కూనం సుబ్బారెడ్డి అన్నారు. గురువారం పట్టణంలోని నాగార్జున పబ్లిక్ ఇంగ్లీష్ మీడియం స్కూల్లో రోబోటిక్ ల్యాబ్ ను సుబ్బారెడ్డి ప్రారంభించారు. అనంతరం ల్యాబ్ ను పరిశీలించి అన్ని విషయాలు తెలుసుకొని సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సుబ్బారెడ్డి మాట్లాడుతూ కందుకూరు పట్టణంలో మొట్టమొదటిగా నాగార్జున పబ్లిక్ స్కూల్లో రోబోటిక్ ల్యాబ్ ను ప్రవేశపెట్టడం ఆనందంగా ఉందన్నారు. విద్యార్థులను అన్ని విధాలుగా తీర్చిదిద్దాలని సూచించారు. కాలానుగుణంగా సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధి చెందుతూ ఉందని విద్యార్థులను కూడా అదే విధంగా తయారు చేయాలని అన్నారు. డైరెక్టర్ షాలిని రెడ్డి మాట్లాడుతూ పాఠశాల ప్రారంభంలో అనేక ఒడిదుడుకులను ఎదుర్కొన్నామని భావోద్వేగంతో మాట్లాడారు. పాఠశాల ప్రారంభంలో 250 మంది విద్యార్థులు మాత్రమే ఉండేవారని నిరంతర శ్రమ ప్రణాళిక తో 24 గంటలు కష్టపడి పాఠశాల అభివృద్ధికి కృషి చేశామని తెలిపారు. పాఠశాల ప్రారంభంలో కరోనా కారణంగా అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నామని అన్నారు. ప్రస్తుతం 900 మంది విద్యార్థులతో పాఠశాల నడుస్తుందని తెలిపారు. ఆరో తరగతి నుంచి అడ్వాన్స్డ్ ఐఐటి క్లాసులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు ఇటీవల అడ్వాన్స్ ఐఐటీలో ఆరో తరగతి విద్యార్థి స్టేట్ ఫస్ట్ ర్యాంకు, 8వ తరగతి విద్యార్థి స్టేట్ సెకండ్ ర్యాంకు సాధించినట్లు తెలిపారు. తమ స్కూల్ సాధారణ మధ్యతరగతి విద్యార్థులు ఉండే స్కూల్ అయినప్పటికీ తమ విద్యార్థులకు కార్పొరేట్ విద్యాసంస్థలకు దీటుగా సాంకేతికతను అందజేయాలని సంకల్పంతోనే రోబోటిక్ ల్యాబ్ రూపుదిద్దుకుందని అన్నారు. నిరంతరం మేనేజ్మెంట్ పర్యవేక్షణలో విద్యార్థుల భవిష్యత్తును బంగారు బాటలుగా మార్చేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. పాఠశాల అభివృద్ధిలో తన ఆలోచనలను అమలు చేయడంలో ఆర్థికంగా తన భర్త మల్రెడ్డి ప్రోత్సహిస్తున్నారని తెలిపారు. ఖర్చుకు వెనుకాడకుండా గతంలో లీడ్ కరికులం ప్రవేశపెట్టామని ఈ విద్యా సంవత్సరం నుండి రోబోటిక్ ల్యాబ్ ను ప్రవేశపెట్టినట్లు తెలిపారు. సుమారు దీనికోసం 14 లక్షలు ఖర్చుపెట్టినట్లు తెలిపారు. కరస్పాండెంట్ రమణ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల్లో దాగివున్న మేదో సంపత్తిని వెలికి తీసేందుకు ఇలాంటి రోబోటిక్స్ ల్యాబ్లు ఉపయోగపడతాయని అన్నారు. భారతదేశం ప్రపంచంలోనే సాంకేతికతను ఉపయోగించుకోవడంలో ముందంజలో ఉందని తెలిపారు. భారతదేశ విద్యార్థులు ప్రపంచంలో మంచి స్థాయిలో ఉన్నారని అన్నారు. విజ్ఞాన్ విహార్ పాఠశాల కరస్పాండెంట్ ఘట్టమనేని హరిబాబు మాట్లాడుతూ కందుకూరులో మొట్టమొదటగా రోబోటిక్ ల్యాబ్ ను నాగార్జున పబ్లిక్ స్కూల్ ప్రవేశపెట్టి అందరికీ రోల్ మోడల్ గా నిలిచిందన్నారు. వ్యవసాయ రంగంలోనే అనేక సాంకేతికత పరికరాలు వచ్చాయని ప్రస్తుతం ఉత్పత్తి సాంకేతిక పరిజ్ఞానం వల్ల రెట్టింపు వస్తుందని అన్నారు. అన్ని రంగాల్లో సాంకేతికత ప్రధాన పాత్ర పోషిస్తుందని తెలిపారు. ప్రిన్సిపాల్ బాలబ్రహ్మం మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తు కోసం ఖర్చుకు వెనుకాడకుండా సాంకేతికతను ప్రవేశపెట్టడంలో తమ స్కూలు ముందంజలో ఉండడం వెనుక డైరెక్టర్ షాలిని రెడ్డి పాత్ర ఎంతో ఉందన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీవిద్య స్కూల్ కరస్పాండెంట్ సంగా రమణయ్య, కందుకూరు పబ్లిక్ స్కూల్ కరస్పాండెంట్ వేణు, మల్రెడ్డి, సిఆర్పి రమణారెడ్డి ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# కొమరోలు పోలీస్ స్టేషన్ కానిస్టేబుల్ శివరామకృష్ణను అభినందించిన జిల్లా ఎస్పీ ఈ ఆర్ దామోదర్

**కొమరోలు పట్టణంలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు పనితీరు, నేరాల నియంత్రణ పై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ చేసి వివరించిన కానిస్టేబుల్ శివరామకృష్ణ.**

**స్పందించి శివరామకృష్ణను అభినందించి, ప్రశంసా పత్రాన్ని అందజేసిన జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్.**

**కొమరోలు పెన్ పవర్ ఏప్రిల్ 17.**

కొమరోలు మండలంలో సీసీ కెమెరాల ఏర్పాటుకు సహకరించడమే కాకుండా సీసీ కెమెరాలు ఏర్పాటు వలన కలుగుతున్న శాంతిభద్రల పరిరక్షణ, నేరాల నియంత్రణ, తదితర అంశాలపై అవగాహన కల్పిస్తూ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ చేసిన కొమరోలు కానిస్టేబుల్ శివరామకృష్ణను జిల్లా ఎస్పీ ఈ ఆర్ దామోదర్ అభినందించారు .కొమరోలు పోలీస్ స్టేషన్లో గత ఏడాది ఎస్సైగా పనిచేసిన యం వెంకటేశ్వర్లు నాయక్ కొమరోలు పోలీస్ స్టేషన్లో పనిచేస్తున్న కానిస్టేబుల్ శివరామకృష్ణ తదితరుల సహకారంతో కొమరోలు పట్టణంలో 17 సీసీ కెమెరాలను దాతల సహకారంతో ఏర్పాటు చేశారు. అంతేగాక తాటిచెర్ల మోటు జంక్షన్ పరిసర ప్రాంతాల్లో మరో 10 సీసీ కెమెరాలు దాతల సహకారంతో ఏర్పాటు చేశారు. సీసీ కెమెరాలు ఏర్పాటు చేసినప్పటి నుంచి మండలంలో శాంతిభద్రతలు, నేరాలు, చిన్న చిన్న దొంగతనాలు సైతం నియంత్రణలో ఉన్నాయి. దీంతో ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. కాగా గురువారం మార్కాపురంలోని సౌజన్య కన్వెన్షన్ హాలులో జిల్లాస్థాయి నేర సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆ సమావేశానికి ప్రకాశం జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆ సందర్భంగా కొమరోలు మండలం పురుషోత్తముని పల్లి గ్రామానికి చెందిన ఎన్ఆర్ఐ ముత్యాల రామిరెడ్డి కొమరోలు పోలీస్ స్టేషన్ కు అవసరమైన డ్రోన్ కెమెరాను రెండు లక్షల రూపాయలతో కొనుగోలు చేసి తన సోదరుడు ముత్యాల సుబ్బారెడ్డి తో ఎస్పీ దామోదర్ కి అందజేసే ఏర్పాటు చేశారు. కొమరోలు పోలీస్ స్టేషన్ కు డ్రోన్ కెమెరా అందజేసిన ఎన్ఆర్ఐ ముత్యాల రామిరెడ్డి, ఆయన సోదరుడు సుబ్బారెడ్డిని, దాతల సహకారం కోరి డ్రోన్ కెమెరా ఏర్పాటుకు చర్యలు తీసుకున్న గిద్దలూరు రూరల్ సీఐ జే రామకోటయ్య కొమరోలు ఎస్సై జె నాగరాజులను ఎస్పీ దామోదర్ ప్రత్యేకంగా అభినందించారు .ఆ సందర్భంగా కొమరోలు పోలీస్ స్టేషన్ లో కానిస్టేబుల్ గా పనిచేస్తున్న శివరామకృష్ణ కొమరోలు పోలీస్ స్టేషన్ పరిధిలో నేరాల నియంత్రణ, శాంతిభద్రతల పరిరక్షణ కొరకు సీసీ కెమెరాలు ఎలా దోహదపడుతున్నాయో వివరిస్తూ పవర్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ చేశారు. అందుకు స్పందించిన జిల్లా ఎస్పీ ఆర్ దామోదర్ కొమరోలు పోలీస్ స్టేషన్ కానిస్టేబుల్ శివరామకృష్ణను అభినందించి ప్రశంస పత్రాన్ని అందజేశారు. దీనితో శివరామకృష్ణ జిల్లా ఎస్పీ ఈ ఆర్ దామోదర్ కు ధన్యవాదాలు





తెలిపారు. ఆ కార్యక్రమంలో మార్కాపురం డి.ఎస్.పి నాగరాజు, గిద్దలూరు రూరల్ సిఐ జే రామకోటయ్య కొమరోలు ఎస్సై జి నాగరాజు తదితర పోలీసు అధికారులు పాల్గొని శివరామకృష్ణను అభినందించారు. శివరామకృష్ణ గత జనవరిలో జరిగిన గణతంత్ర దినోత్సవ సందర్భంగా జిల్లా ఎస్పీ ఆర్ దామోదర్ ,జిల్లా ఇన్చార్జి మంత్రి చేతుల మీదుగా ఉత్తమ కానిస్టేబుల్ గా అవార్డు కూడా అందుకొని ఉన్నారు. తాజాగా జిల్లా ఎస్పీ చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు అందుకున్న శివరామకృష్ణను కొమరోలు ఏఎస్ఐ పవన్ కుమార్, పోలీస్ స్టేషన్ లో పనిచేస్తున్న కానిస్టేబుళ్లు, మహిళా కానిస్టేబుళ్లు ,హోంగార్డులు అభినందించారు.

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, Published at D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS, D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Editor: G.APPARAO, (Responsible for selection of news under the PRB Act ) RNI : APTEL/2014/58046 e-mail:penpower9@gmail.com

# పోషణ్ పక్వాడ లో భాగంగా

# పదో రోజు అంగన్వాడీలో అవగాహన కార్యక్రమం







**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, మచిలీపట్నం, ఏప్రిల్, 17:**

మొవ్వ ఐసిడిఎస్ సిడిపిఓ భానుమతి ఆదేశాల మేరకు చల్లపల్లి లక్ష్మీపురం సూపర్వైజర్స్ ఆదిలక్ష్మి విశ్రాంతమ్మ ల పర్యవేక్షణలో బుధవారం అన్ని అంగన్వాడీ కేంద్రాలలో పోషణ పక్వాడ కార్యక్రమాన్ని నిర్వహించారు. గత పది రోజుల నుండి అన్ని అంగన్వాడీ కేంద్రాలలో వివిధ అంశాలపై అంగన్వాడి పిల్లల తల్లులకు గర్భిణీ బాలింతలకు అవగాహన కార్యక్రమం నిర్వహించడంతోపాటు అంగన్వాడీ కేంద్రాలలో ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహార వివరాలను తెలియజేయడం జరిగింది. అంతేకాకుండా అంగన్వాడి పిల్లల బరువుల వివరాలను తల్లులకు తెలపడం పిల్లల పట్ల తల్లులు తీసుకోవలసిన జాగ్రత్తలను వివరించడం జరిగింది పౌష్టికాహారం తీసుకోవడం వలన గర్భిణీ బాలింతలకు కలుగు ఉపయోగాలను వివరించడం వారు తీసుకోవాల్సిన జాగ్రత్తలను సూచించడం జరిగింది ఈ కార్యక్రమం యొక్క ప్రాధాన్యతను తెలియజేస్తూ అంగన్వాడీలకు పిల్లలను తల్లులు క్రమం తప్పకుండా పంపించాలని కోరారు క్రమం తప్పకుండా పిల్లలను అంగనవాడికి పంపించినప్పుడే పిల్లల్లో విద్య నైపుణ్యం పెంపొందించబడటం జరుగుతుందన్నారు పిల్లల తల్లులు పిల్లల పుట్టిన వెంటనే తల్లిపాలను ఇవ్వడం ద్వారా తల్లి బిడ్డ ఆరోగ్యంవంతంగా ఉంటారని తెలిపారు ఈనెల 22 వరకు ప్రభుత్వ ఆదేశాల మేరకు పోషణ పక్వాడ కార్యక్రమాలను అన్ని అంగన్వాడీలలో నిర్వహించడం జరుగుతుందన్నారు. చల్లపల్లి మండలం రామానగరం అంగన్వాడి కేంద్రంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో సుజాత సరిత లీలావతి ధనలక్ష్మి లక్ష్మి లతో పాటు తదితరులు పాల్గొన్నారు. లక్ష్మీపురం పరిధిలోని ఎస్ ఆర్ డి లో జరిగిన పోషణ పక్వాడ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్త పాగోలు వెంకటేశ్వరమ్మ ఆశ కార్యకర్త లతోపాటు హెల్పర్ కిరణ్మయి తదితరులు పాల్గొన్నారు నూకల వారి పాలెం అంగన్వాడీ కేంద్రంలో జరిగిన ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్త కామాక్షి దేవి పాల్గొని పిల్లల తల్లులకు గర్భిణీ బాలింతలకు అవగాహన వివిధ అంశాలపై కల్పించారు చల్లపల్లి మండలం మాజేరు అంగన్వాడీ కేంద్రంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో సర్పంచ్ కల్లేపల్లి లక్ష్మి అంగన్వాడీ కార్యకర్త టి శివ కుమారి ఏఎన్ఎం సబితా అంగన్వాడీ కార్యకర్తలు నాగరా జాకుమారి నాగజ్యోతి ఉమామహేశ్వరి బసవపూర్ణ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## నాటుసారా తయారీ,అమ్మకం మరియు రవాణా వంటి చర్యలకు పాల్పడినట్లయితే చర్యలు తప్పవు





**పెన్ పవర్ బ్యూరో బాపట్ల ఏప్రిల్ 17:**

నవోదయం 2.% కార్యక్రమంలో భాగంగా, గురువారం అసిస్టెంట్ ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ సూపరిండెంట్, బాపట్ల బి.వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో బాపట్ల ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో గల బేతపూడి, స్టువర్టుపురం గ్రామాలలో నాటు సారాయి గురించి గ్రామ ప్రజలకు అవగాహన సదస్సు నిర్వహించడమైనది. తదుపరి వివిధ నాటు సారాయి కేసులలో ముద్దాయిలుగా ఉన్నటువంటి వారి ఇళ్లకు వెళ్ళి వారికి కౌన్సెలింగ్ ఇవ్వడమైనది. నాటు సారాయి తయారీ, అమ్మకం మరియు రవాణా వంటి చర్యలకు పాల్పడినట్లయితే చట్ట పరమైనటువంటి కఠిన చర్యలు తీసుకుంటామని తెలపడం జరిగింది. అదే విధంగా గవర్నమెంట్ యొక్క నవోదయం 2.0 పాంప్లెట్ లను వారికి ఇవ్వడం జరిగింది. సదరు కార్యక్రమం నందు బాపట్ల ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ పి గీతిక , బాపట్ల రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ హరికృష్ణ , వెదుల్లపల్లి సబ్ ఇన్స్పెక్టర్ పి. భాగ్యరాజు , మరియు బాపట్ల ఎక్సైజ్ సబ్ ఇన్స్పెక్టర్లు డి.ప్రభుదాస్, ఎస్.మౌనిక, స్టూవర్టుపురం వి ఆర్ ఓ విజయలక్ష్మి , బేతపూడి వి ఆర్ ఓ వలి మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## చీరాలలో డ్రోన్‌లతో నిఘా

### అసాంఘిక కార్యకలాపాలపై పోలీసుల ప్రత్యేక దృష్టి





**చీరాల,పెన్ పవర్,ఏప్రిల్ 16**

చీరాల పట్టణంలో అసాంఘిక కార్యకలాపాలను అరికట్టేందుకు పోలీసులు సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తున్నారు. ముఖ్యంగా రైల్వే స్టేషన్, బస్టాండ్, ఇతర ప్రధాన ప్రాంతాల్లో డ్రోన్‌ల ద్వారా నిఘా పెట్టారు. వన్‌టౌన్,సీఐ సుబ్బారావు, టూ టౌన్ సీఐ, నాగభూషణం ఇతర పోలీస్ సిబ్బంది పర్యవేక్షణలో ఈ ప్రత్యేక నిఘా కార్యక్రమాన్ని నిర్వహించారు. నిర్మానుష్య ప్రదేశాలు, బహిరంగ ప్రదేశాల్లో గంజాయి, మద్యం సేవిస్తున్నవారిని గుర్తించి చర్యలు తీసుకునే దిశగా నిఘాను మరింత కఠినతరం చేశారు. ప్రజల భద్రత, శాంతి భద్రతల పరిరక్షణ దృష్ట్యా ఈ చర్యలు చేపట్టినట్టు పోలీసులు తెలిపారు. ప్రజల సహకారం ద్వారా చీరాలలో శాంతి భద్రతలను మరింత బలోపేతం చేయాలని వారు కోరారు.

## ఈస్టర్ పండుగను పురస్కరించుకొని ప్రత్తిపాటి ఆదేశాలతో శ్మశాన వాటికల్లో జంగిల్ క్లియరెన్స్

**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, ఏప్రిల్ 17 :**



చిలకలూరిపేట : ఈనెల 20-04-2025 వ తారీకు జరగబోవు క్రైస్తవ సమాజానికి ప్రధానమైన పండుగఅయిన "ఈస్టర్" పండుగ సందర్భంగా స్మశానవాటికలు అభివృద్ధి పరచాలని మాజీమంత్రి స్థానిక శాసన సభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు దృష్టికి పట్టణ తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి మద్దుమాల రవి, కొండ వీరయ్య, కొండేపాటి రమేష్, తదితర తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ నాయకులు తీసుకెళ్లడంతో, ఈస్టర్ పండుగను జరుపుకునే విధంగా శ్మశాన వాటికలలోని పిచ్చి మొక్కలను తొలగించి బోర్ల మరమ్మతులు చేపట్టాలని మున్సిపల్ అధికారులకు ప్రత్తిపాటి పుల్లారావు ఆదేశాలు ఇవ్వడం జరిగిందని,ఆయన ఆదేశాల మేరకు పట్టణంలోనిఏ.ఎం.జి.పక్కనున్న స్మశాన వాటిక, ఆది ఆంధ్ర కాలనీకి సంబంధించిన పురుషోత్తం పట్నంలోని స్మశాన వాటిక, రాగన్నపాలెం స్మశాన వాటిక, చీరాల రోడ్డు వెంగళ రెడ్డి నగర్ స్మశాన వాటిక శారద హైస్కూల్ పక్కన ఉన్న శ్మశాన వాటికలను పూర్తి స్థాయి లో జంగిల్ క్లియరెన్స్ చేయడం జరుగుతుందని అధికారులు తెలుపుతున్నారు . శ్మశాన వాటికలలో జరుగుతున్న పనులను మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని,టీడీపీ నాయకులు మద్దుమాల రవి,కొండ వీరయ్య, గట్టుపల్లి మాణిక్యాలరావు , మచ్చు వెంకటేశ్వర్లు,ముకిరి వీరాంజనేయులు, కొండె పాటి రమేష్ లు శ్మశాన వాటికలలో జరుగుతున్న పిచ్చి మొక్కల తొలగింపు పనులు పరిశీలించారు. ఈ సందర్భంగా శానిటరీ ఇన్స్పెక్టర్ లు రమణారావు మాట్లాడుతూ పట్టణంలో ఉన్న శ్మశాన వాటికలు అన్ని జంగిల్ క్లియరెన్స్ చేయడం జరిగింది. టెలిగ్రాఫ్ ఆఫీసు ఎదురు ఏ.ఏం.జి పక్కనున్న శ్మశాన వాటిక రెండు రోజుల్లో జంగిల్ క్లియరెన్స్ చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ శ్మశాన వాటికలో యంత్రాల తో కాకుండు మనుషులు ద్వారా పిచ్చి మొక్కలు,గడ్డి తొలగించటం వలన ఆలస్యం అవుతుందని పండగకు అన్ని పనులు పూర్తి చేయడం జరుగుతుందనీ తెలిపారు.

## కుటుంబ సాధికార సారథుల ఏర్పాటు వేగవంతంగా చేయాలి...!

### టిడిపి బలోపేతానికి సమష్టిగా కృషి చేయాలి..



**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, ఏప్రిల్ 17 :**

చిలకలూరిపేట : కుటుంబ సాధికార సారథుల ఏర్పాటు వేగవంతంగా పూర్తి చేయాలని పార్టీ నియోజకవర్గ పరిశీలకులు దాసరి ఉషారాణి అన్నారు.మాజీమంత్రి స్థానిక శాసన సభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు ఆదేశాల మేరకు గురువారం నాడు స్థానిక ప్రత్తిపాటి క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గ పరిధిలోని సాధికార సారథులు నియామకాలపై సమీక్షా జరిపారు. ఈ సందర్భంగా ఉషారాణి మాట్లాడుతూ ఈ నేల 20 తేదీ లోపు సాధికార సారథుల నియామకాలు పూర్తి చేయాలని రాష్ట్ర పార్టీ ఆదేశాలివ్వడం జరిగిందని నాయకులకు తెలిపారు. ఈ సందర్భంగా టీడీపీ నాయకులు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ప్రభుత్వ సేవలు ప్రజలకు చేరువ చేసేందుకే కుటుంబ సాధికార సారథుల నియామకాలకు తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు,నవ్యాంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శ్రీ కారం చుట్టారని తెలిపారు. సాధికార సారథుల నియామకాలు ఏర్పాటు పూర్తి చేసి తెలుగుదేశం పార్టీ బలోపేతానికి సమష్టిగా కృషి చేయవలసిన అవసక్యత ఉందని రాబోయే పార్టీ సంస్థాగత ఎన్నికలు..స్థానిక సంస్థల ఎన్నికలకు పార్టీ శ్రేణులను సన్నద్ధం చేయాలని ప్రత్తిపాటి పుల్లారావు గారు ఇచ్చిన ఆదేశాల మేరకు కుటుంబ సాధికార సారథుల నియామకాలు త్వరతిగతిన పూర్తి చేయనున్నట్లు వారు తెలిపారు ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ యార్డు చైర్మన్ నెల్లూరి సదాశివరావు, రాష్ట్ర తెలుగు దేశం పార్టీ కార్యనిర్వహక కార్యదర్శి షేక్ కరిముల్లా, మండల పార్టీ అధ్యక్షుడు జవ్వాజి మదన్మోహన్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ గంగా శ్రీనివాసరావు, పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు పఠాన్ సమద్ ఖాన్, పట్టణ తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి మద్దు మాల రవి, మాజీ కౌన్సిలర్ ఏలూరి తిరుపతయ్య, తదితర నాయకులు పాల్గొన్నారు.

## క్రీడలతో శారీరకధారుఢ్యంతో పాటు మానసిక ప్రశాంతత : మాజీమంత్రి ప్రత్తిపాటి

### అంతర్జాతీయ క్రీడల నిర్వహణతో అమరావతి పేరుప్రఖ్యాతులు ప్రపంచానికి తెలియచేసేందుకే రాజధానిలో స్పోర్ట్స్ సిటీ నిర్మాణం : ప్రత్తిపాటి

### రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీల బహుమతి ప్రదానంలో విజేతల్ని, నిర్వాహకుల్ని ప్రత్యేకంగా అభినందించిన ప్రత్తిపాటి.








**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, ఏప్రిల్ 17 :**

యువత సాంకేతిక పరిజ్ఞానంతో పాటు క్రీడలపై కూడా దృష్టిపెట్టాలని, దానివల్ల శారీరక ధారుఢ్యంతో పాటు, మానసిక ప్రశాంతత కూడా ఉంటుందని, తద్వారా అనారోగ్యసమస్యలు దరిచేరవని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా పట్టణంలోని తూర్పుమాలపల్లిలో మూడు రోజులుగా జరుగుతున్న రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీల ముగింపు కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. కూటమిప్రభుత్వం క్రీడలకు, క్రీడాకారులకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పిస్తోందని, పాఠశాలస్థాయి నుంచే విద్యార్థులు క్రీడలపై మక్కువ పెంచుకునేలా చర్యలు తీసుకుంటోందన్నారు. ముఖ్యమంత్రికి చంద్రబాబు క్రీడలంటే ఎంతో మక్కువని, గతంలో ఉమ్మడి రాష్ట్ర సీఎంగా ఆయన క్రీడారంగంలో అనేక సంస్కరణలు అమలుచేశారన్నారు. క్రీడాకారులకు విద్య, ఉద్యోగాల్లో తగిన ప్రాధాన్యత ఇచ్చి ప్రోత్సహించారన్నారు. అమరావతిలో స్పోర్ట్స్ సిటీ నిర్మాణంతో అంతర్జాతీయస్థాయి క్రీడల నిర్వహణకు రాజధానిని వేదికగా మార్చాలన్నదే ముఖ్యమంత్రి ఆలోచనని ప్రత్తిపాటి తెలిపారు. పోటీల్లో ఓటమి పాలైన వారు నిరుత్సాహపడకుండా రెట్టింపు ప్రతిభతో తరువాతి పోటీల్లో రాణించాలని ప్రత్తిపాటి సూచించారు. కబడ్డీపోటీల్లో విజేతలకు బహమతులు ప్రదానం చేసిన ప్రత్తిపాటి వారిని ప్రత్యేకంగా అభినందించారు. క్రీడాకారులకు ఇబ్బంది లేకుండా పోటీలు సమర్ధవంతంగా నిర్వహించిన అంబేద్కర్ మెమోరియల్ కమిటీ నిర్వాహకుల్ని ప్రత్తిపాటి ప్రశంసించారు. కార్యక్రమంలో నాయకులు షేక్ టీడీపీ కరీముల్లా, పఠాన్ సమాధ్ ఖాన్, మోహన్, మద్దుమలా రవి, గంగా శ్రీనివాసరావు, కందుల రమణ, గట్టినేని రమేష్, ముల్లా కరిముల్లా, మురకొండ మల్లిబాబు, చిన్న బాబు, పిల్లి కోటి, మైల గణేష్, గెరా రాము, గట్టుపల్లి మాణిక్యరావు, పిల్లి లెనిన్, వార్డు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పేట పురపాలక సంఘం పరిధిలో ఉన్న సమస్య లకు చెక్ పెట్టనున్న కమిషనర్

**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, ఏప్రిల్ 17 :**



చిలకలూరిపేట: పట్టణ పరిధిలో వీధి దీపాలసమస్య, త్రాగునీరు, పారిశుధ్య పనులు, మరే ఇతర సమస్య లున్న వెంటనే మున్సిపల్ కమిషనర్ కు సమాచారం అందించవచ్చు ఫోన్ నెంబర్ 08647-253994 కు పట్టణ ప్రజలు ఫోన్ చేసి సమస్య వివరించవచ్చని కోరిన కమిషనర్ ఉదయం 10గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు ఫోన్ చేయవచ్చని కమిషనర్ శ్రీహరి తెలిపారు.

# స్వచ్ఛంద్రా - స్వచ్ఛదివాస్ అవగాహన కార్యక్రమం

**పెన్ పవర్ బ్యూరో బాపట్ల17:**

కర్లపాలెం మండలం దమ్మన్నవారిపాలెంలో గురువారం స్వచ్ఛంద్రా - స్వచ్ఛదివాస్ కార్యక్రమం - నిర్వహించారు. ఈ సందర్భంగా 11 గ్రామాల కార్యదర్శులు, క్లాప్ మిత్రులు, షెడ్ మిత్రులకు అవగాహన కల్పించారు. గ్రామ సర్పంచ్ గురపసాల వెంకటేశ్వరమ్మ మాట్లాడుతూ గ్రామాలను శుభ్రంగా ఉంచడంలో ప్రతి ఒక్కరి పాత్ర కీలకమన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ అద్దురి శ్రీనివాసరావు, ఈఓపీఆర్డీ ఇనంపూడి శ్రీనివాసరావు పాల్గొన్నారు.



పెన్ పవర్
గుంటూరు । బాపట్ల । పల్నాడు

## బూమన కరుణాకర్ రెడ్డిని గత వైసీపీ ప్రభుత్వం

# టిటిడి ఛైర్మన్‌గా నియమించడమే ఒక పెద్ద నేరం

## బావుడా ఛైర్మన్ సలగల రాజశేఖర్ బాబు





**పెన్ పవర్ బ్యూరో బాపట్ల ఏప్రిల్ 17:**

బాపట్ల పట్టణం లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో బావుడా ఛైర్మన్ సలగల రాజశేఖర్ బాబు ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ బూమన కరుణాకర్ రెడ్డి అనేటువంటి ఒక పెద్ద మనిషి తిరుమల తిరుపతి దేవస్థానంలో చనిపోయినటువంటి ఆవుల సంఖ్యను గురించి అబూత కల్పనలు చెబుతూ అసత్య ప్రచారం చేస్తూ దానికి ఒక రకమైన మత కుల రంగును అంటగట్టే దాని కొరకు ఒక దుర్మార్గమైనటువంటి ప్రయత్నం చేస్తా ఉన్నాడు. వాస్తవానికి నాస్తికుడని ప్రకటించుకున్నటువంటి భూమన కరుణాకర్ రెడ్డి గారిని గత వైసిపి ప్రభుత్వం టిటిడి ఛైర్మన్ గా నియమించడమే ఒక పెద్ద నేరం పాపం అని నేను భావిస్తున్నాను. అదే కరుణాకర్ రెడ్డి వాళ్లు చేసినటువంటి వాళ్ళ పార్టీ చేసినటువంటి వారు ప్రభుత్వంలో ఉన్నప్పుడు జరిపినటువంటి అకృత్యాలకు వ్యతిరేకంగా అన్యాయాలకు వ్యతిరేకంగా ప్రజా హింస పాలనకు వ్యతిరేకంగా నియంత పాలనకు వ్యతిరేకంగా మరి ఎన్ని రకాలైనటువంటి దుర్మార్గాలు ఆకృత్యాలు ప్రభుత్వాన్ని అడ్డం పెట్టుకొని చేయవచ్చు అన్ని రకాలైనటువంటి ఆకృత్యాలు చేసినటువంటి వైసీపీ ప్రభుత్వాన్ని ప్రజలు ఏకపక్షంగా తిరస్కరించి 160,150 స్థానాల నుంచి 11 స్థానాలకు దిగజార్చినటువంటి సత్యాన్ని వాళ్లు మర్చిపోయి వాళ్ళ యొక్క దుర్మార్గమైనటువంటి పరిపాలన గురించి పురాలోచన చేసుకోవలసినటువంటి వాస్తవాన్ని మరిచిపోయి ప్రజలు ఎందుకు తిరస్కరించారు అని ఆత్మ పరిశీలన చేసుకోవలసినటువంటి విషయాన్ని మర్చిపోయి ఎదుటి వాడి మీద గడ్డేసి అధికారంలోకి రావాలని దుర్మార్గం అయినటువంటి ఆలోచన ఇప్పటివరకు కూడాను వాళ్లలో నుంచి వీడకపోవడం చాలా దురదృష్టకరం. అదృష్టం కొద్ది వైసిపి అనేటటువంటి ఒక రాజకీయ పార్టీ రాష్ట్రంలో మనుగుణ సాగించటం అనేది చాలా దుర్మార్గమైనటువంటి విషయం గతంలో నాయకుడికి అత్యంత సన్నిహితంగా ఉన్నటువంటి శ్రీ కరుణాకర్ రెడ్డి గారు తన కోల్పోయినటువంటి ప్రాబల్యాన్ని నాయకుడు దగ్గర తిరిగి సంపాదించుకునే దానికోసం ఇంత నీచానికి దిగజారాల్చినటువంటి అవసరం లేదు దయచేసి ఇప్పటికైనా ఆత్మ పరిశీలన చేసుకోండి. పుట్టినటువంటి ప్రతివాడు సరిపోక తప్పదు మూగజీవాలు అక్కడున్నటువంటి పరిస్థితుల్లో యావరేజ్న గత ఎన్ని సంవత్సరాల నుంచి మన యావరేజ్ చేసుకున్న నెలకి ఒక పది జీవాలు సరిపోతా ఉన్నాయనేది జగమెరిగినటువంటి సత్యం అది ఏ ప్రభుత్వం టిటిడి ఛైర్మన్గా ఎవరైనా ఉండనివ్వండి దానికి మతపు రంగు లేదా మరొక కొరకు రంగు మరొక రంగు పులిమి రాజకీయ లబ్ధి పొందాలని చేసేటువంటి కరుణాకర్ రెడ్డి గారి దుర్మార్గమైనటువంటి ప్రయత్నాన్ని నేను ఖండిస్తా ఉన్నా. వెంకటేశ్వర స్వామి మీద నమ్మకం లేని నాస్తికుడు అయినటువంటి నీవు నల్లరాయి అక్కడ ఉన్నది ఆ నల్ల రాయికి శక్తి ఏముంది ఇప్పుడు నేను వెళ్లి చెప్పులు విసురుతాను చెప్పిన ప్రకటన చేసినటువంటి నీవు నీ నాయకుడి మెప్పు పొందడం కోసం ఆయనతో శభాష్ జరిపించుకో దానికోసం ఓవర్ నైట్ భక్తుడు అయిపోయి కుల మత విద్వేషాలు రెచ్చగొట్టి రాజకీయ పబ్బం కడుక్కోవడానికి చేసేటువంటి ప్రయత్నాన్ని మనస్ఫూర్తిగా ఖండిస్తూ ఇప్పటికైనా ఇటువంటి దుర్మార్గం అయినటువంటి ఆలోచనలను మానుకొని ప్రజాహితమైనటువంటి కార్యక్రమాలకు మీరు కనీసం నాంది పలుకోవాల్సిందిగా విజ్ఞప్తి చేస్తున్నాను అని అన్నారు. ఈ కార్యక్రమంలో బాపట్ల పట్టణ అధ్యక్షులు గొల్లపల్లి శ్రీనివాసరావు,తెలుగుదేశం పార్టీ నాయకులు తానికొండ దయా బాబు,ఫరీద్ మస్తాన్,మదపాటి ఆంద్రెయ,గుడిపల్లి సాంబశివరావు, యలమంద, పరిస రమేష్ గౌడ్, నాగరాజు, రాఘవేంద్ర, ప్రసాద్, శ్రీనివాసరావు,తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలతో మానసిక, శారీరక దారుఢ్యం

## అంబేద్కర్ స్ఫూర్తితో కబడ్డీ పోటీల నిర్వహణ అభినందనీయం

## జనసేన పార్టీ నాయకులు మండలనేని చరణ్‌తేజ



**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, ఏప్రిల్ 17 :**

చిలకలూరిపేట : క్రీడలు మానసిక ఉల్లాసానికి, శారీరక దారుఢ్యానికి దోహదపడతాయని జనసేన పార్టీ నాయకులు మండల నేని చరణ్‌తేజ చెప్పారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా పట్టణంలోని తూర్పు మాలపల్లెలో బీ.ఆర్.అంబేద్కర్ మెమోరియల్ కమిటీ ఏర్పాటుచేసిన రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలను బుధవారం చరణ్‌తేజ సందర్శించారు. కార్యక్రమానికి వచ్చిన చరణ్‌తేజ ను కమిటీ సభ్యులు, క్రీడాకారులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఓటమి మరో గెలుపునకు నాంది పలుకుతుందని, పోటీల్లో ఓడిన వారు నిరుత్సాహం చెందకుండా రాబోయే ఆటల్లో గెలుపే లక్ష్యంగా ముందుకు వెళ్లాలన్నారు. విద్య అనేది మనిషికి జ్ఞానాన్ని ఇచ్చి ఎలా మెరుగుపరుస్తుందో అదే విధంగా క్రీడలు కూడా మన జీవితానికి ఎన్నో పాఠాలు నేర్పిస్తాయన్నారు. విద్యతో పాటు క్రీడలు కూడా మనలో భాగస్వామ్యం అయినప్పుడు పరిపూర్ణత గల మనిషిగా అభివృద్ధి చెందుతారన్నారు. కూటమి ప్రభుత్వం క్రీడలతో పాటు విద్య, ఉద్యోగాలకు మొదటి ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. కబడ్డీ పోటీలకు పెద్ద ఎత్తున్న క్రీడాకారులు హాజరుకావడం శుభ సూచికమన్నారు. కార్యక్రమంలో జనసైనికులు ,కమిటీ సభ్యులు తదితరులు ఉన్నారు.

# అగ్నిప్రమాద బాధితుల్ని పరామర్శించిన మాజీమంత్రి ప్రత్తిపాటి

## పని ప్రదేశంలో జాగ్రత్తగా ఉండాలని బాధితులకు సూచించిన ప్రత్తిపాటి.

## ధైర్యంగా ఉండాలని, అండగా ఉంటామని కుటుంబసభ్యులకు భరోసా ఇచ్చిన ప్రత్తిపాటి.









**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, ఏప్రిల్ 17**

పట్టణంలోని భావనారుషి నగర్లోని హోటల్లో జరిగిన అగ్నిప్రమాదంలో గాయాలపాలై ఆసుపత్రిలో చికిత్సపొందుతున్న బాధితుడు చిన్నం ఆదిబాబుని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు పరామర్శించారు. భాధితుడితో మాట్లాడి అతనికి, కుటుంబసభ్యులకు ధైర్యం చెప్పిన మాజీమంత్రి .. ప్రమాదతీరుని అడిగి తెలుసుకున్నారు. ఆదిబాబుకి మెరుగైన వైద్యం అందించి, త్వరగా కోలుకునేలా చూడాలని ప్రత్తిపాటి వైద్యులకు సూచించారు. ప్రభుత్వం తరుపున సాయం అందేలా చూస్తామని కుటుంబసభ్యులకు భరోసా ఇచ్చారు. ప్రమాదంలో గాయపడి చికిత్స అనంతరం, ఇళ్లలో విశ్రాంతి తీసుకుంటున్న బాధితుల్ని కలిసిన ప్రత్తిపాటి వారి యోగక్షేమాలు తెలుసుకున్నారు. కాలిన గాయాలు బాధిస్తాయని, జాగ్రత్తగా ఉండాలని ఆహారనియమాలు పాటించాలని ప్రత్తిపాటి వారికి సూచించారు. ప్రమాదతీరుపై బాధితుల్ని అడిగి ప్రత్తిపాటి వివరాలు తెలుసుకున్నారు. గ్యాస్ లీకేజీ వల్లే ప్రమాదం జరిగిందని వారు మాజీమంత్రికి చెప్పారు. పని ప్రదేశాల్లో జాగ్రత్తగా ఉండాలని, ఎండలు అధికంగా ఉన్నందున వంటచేసేటప్పుడు, పొయ్యిలవద్ద తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ప్రత్తిపాటి వారికి సూచించారు. అగ్నిప్రమాద బాధితులైన పూజ శ్రీనివాసరావు, సీతారావమ్మ, ప్రగడ జాలయ్య, వెంకటరమణ, కోటేశ్వరరావులతో మాట్లాడిన ప్రత్తిపాటి, అండగా ఉంటామని, ధైర్యంగా ఉండాలని కుటుంబసభ్యులకు సూచించారు. మాజీమంత్రి వెంట నాయకులు నెల్లూరి సదాశివరావు, షేక్ టీడీపీ కరీముల్లా, ఇనగంటి జగదీష్, వార్డు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఎవ్వరిని ఎదగనీయకుండా విశ్వరూపం

**ఏలూరు, ఏప్రిల్ 17, పెన్ పవర్:** మర్రి చెట్టు నీడలో ఏ చెట్టూ ఎదగదంటారు.. అంబేద్కర్ కోనసీమ జిల్లాలో వటవృక్షంతో మాజీ మంత్రి విశ్వరూప్ కుటుంబాన్ని ఆ పార్టీలోనే కొందరు నేతలే ఉదాహరణగా చెప్పుకుంటున్న వేళ.. వైసీపీ అధిష్టానం అందరికీ షాక్ ఇచ్చే న్యూస్ విడుదల చేసింది. వైసీపీ అధికారంలో వచ్చిన తరువాత మంత్రి పదవిని దక్కించుకున్న విశ్వరూప్.. ఆ తరువాత మంత్రివర్గ విస్తరణలో వైసీపీలో హేమాహేమీలుగా ముద్ర వేసుకున్న పేర్ని నాని, కొడాలి నాని లాంటి వాళ్లే మంత్రి పదవిని కోల్పోయినా విశ్వరూప్ మాత్రం మళ్లీ మంత్రి పదవిని కాపాడుకోవడమే కాకుండా ఇంకా మంచి పోర్టుపోలియో దక్కించుకున్నారు. పార్టీ టిక్కెట్టు విషయంలో టిక్కెట్టు దక్కించుకున్న విశ్వరూప్ ఓటమి తరువాత వైసీపీ జిల్లా అధ్యక్షునిగా పదవిని సొంతం చేసుకున్నారు. ఇదిలా ఉంటే తాజాగా వైసీపీ విడుదల చేసిన ఓ ప్రకటనలో అమలాపురం పార్లమెంటు నియోజకవర్గ సమన్వయకర్తగా విశ్వరూప్, అమలాపురం అసెంబ్లీ నియోజకవర్గ సమన్వయకర్తగా ఆయన తనయుడు శ్రీకాంత్‌ను నియమిస్తూ పార్టీ అధినేత జగన్ నిర్ణయం తీసుకోవడం తీవ్ర చర్చనీయాంశం అయ్యింది..ఎస్సీ రిజర్వుడు నియోజకవర్గం అయిన అమలాపురంలో విశ్వరూప్ పార్టీలో ఎస్సీ సామాజికవర్గానికి చెందిన ద్వితీయశ్రేణి నాయకులను ఎవ్వరినీ ఎదగనీయరన్న ఆరోపణలు ఆ పార్టీ నుంచే వినిపిస్తున్నాయి. రేపన్నాక పార్టీలో టిక్కెట్టు రేసులో అడ్డువస్తారన్న ఆలోచనతోనే ఆర్థికంగా, సామాజికంగా బలం ఉన్నవారు ఎవ్వరైనా పార్టీలో క్రియాశీలకంగా పనిచేస్తుంటే ఏదోలా వారిని తన అనుచరగణంతో అడ్డుకట్టవేసే ప్రయత్నం చేస్తుంటారన్న విమర్శలున్నాయి. స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీలో చురుగ్గా ఉండే దళిత నాయకులకు పోటీచేసే అవకాశం కల్పించకపోవడం, వారిని కలుపుకోకుండా పక్కనపెట్టడం వంటి చర్యలుతో చేదు అనుభవాన్ని చవిచూసిన వారు చాలా సందర్భాల్లో అసంతృప్తిని వ్యక్తం చేసిన సందర్భాలు నియోజకవర్గంలో కనిపించాయి. ఈ కారణంచేతనే చాలా మంది పార్టీని వీడి వేరే పార్టీల్లోకి వెళ్లిపోయారని చెబుతుంటారు. తాజాగా వైసీపీ ప్రకటించిన పార్టీ పదవుల్లో పార్లమెంటు, అసెంబ్లీ నియోజకవర్గాల సమన్వయకర్త పదవులు దక్కించుకోవడంపై వైసీపీలోనే అసంతృప్తి జ్వాలలు నివురుగప్పిన నిప్పులా మారాయి.కోనసీమలో దళిత వర్గం నుంచి వైసీపీలో కీలక నేతగా ఉన్న పినిపే విశ్వరూప్ ఆపార్టీ చాలా ప్రాధాన్యతనిస్తూ వచ్చింది. ఈ క్రమంలోనే దళిత వర్గంలోనే చాలా మంది ఔత్సాహిక కీలక నాయకులున్నా వారు కేవలం పార్టీ కార్యకర్తలుగానే మిగిలిపోతున్నామన్నది వారి వాదన కాగా తాజా పరిణామాలను పరిశీలిస్తే కోనసీమలో ఎస్సీ వర్గం నుంచి విశ్వరూప్ కుటుంబం తప్ప వేరే ఆప్షన్ లేదన్నట్లుగా రెండు కీలక పదవులు కట్టబెట్టడం చూస్తే ఇదే ఆలోచనలో ఉందా అన్నది స్పష్టం అవుతుంది. అయితే పార్టీ తీసుకున్న ఈనిర్ణయం పట్లా సొంత పార్టీలోనే విమర్శలు ఎదురవుతున్నాయి.. విశ్వరూప్ తనయుడు శ్రీకాంత్ వాలంటీర్ జనుపల్లి దుర్గాప్రసాద్ అనే వాలంటీరు హత్యకేసులో అభియోగాలను ఎదుర్కొన్నారు. ఈ కేసులో ప్రధాన నిందితునిగా

ఉన్నారు కూడా. అయితే అవేమీ వైసీపీ పట్టించుకోకుండా తాజాగా ప్రకటించిన పదవుల్లో డాక్టర్ శ్రీకాంత్‌కు కీలకమైన అమలాపురం అసెంబ్లీ నియోజవర్గ సమన్వయకర్త పదవిని కట్టబెట్టింది.

గత కొన్ని రోజులుగా జిల్లా అధ్యక్షుడ్ని మారుస్తారన్న ప్రచారం జోరుగా సాగినా అమలాపురం అసెంబ్లీ నియోజకవర్గ సమన్వయకర్తగా విశ్వరూప్‌నే కొనసాగిస్తారని, ఆయన తనయుడు శ్రీకాంత్ విషయంలో వాలంటీర్ హత్య కేసు అభియోగాలు అడ్డంకిగా మారతాయని అంతా భావించారు. అయితే వైసీపీ అధిష్టానం నిర్ణయం స్థానికంగా చర్చకు దారితీసింది. మొన్నటి సాధారణ ఎన్నికల్లో అమలాపురం వైసీపీ అసెంబ్లీ టిక్కెట్టు విషయంలో తండ్రీ కొడుకుల మధ్య వార్ నడిచిందని గుసగుసలు వినిపించాయి. ఒక దశలో తన తండ్రి అనారోగ్యంతో ఇబ్బందులు పడుతున్న దృష్ట్యా టిక్కెటు తనకే కేటాయించాలని శ్రీకాంత్ కోరినట్లు వార్తలు వచ్చాయి. అయితే అమలాపురంలో పోటీచేసేది నేనే అంటూ విశ్వరూప్ ప్రకటించడంతో ఆ వివాదం సద్దుమణిగింది. అయితే ఆ తరువాత శ్రీకాంత్ నియోజకవర్గానికి దూరం అయ్యారు. అయితే దీనిపై కూడా పలు విమర్శలు వచ్చాయి. తండ్రికి అమలాపురం, కుమారునికి పి.గన్నవరం టిక్కెట్టు కేటాయిస్తారనే ఈతరహా మైండ్ గేమ్ ఆడారన్న గుసగుసలు వినిపించాయి..

# కరకట్ట గెస్ట్ హౌస్ లలో ఏం జరుగుతున్నాయి...

**విజయవాడ, ఏప్రిల్ 17, పెన్ పవర్:**

ఆంధ్రప్రదేశ్ అధికార వర్గాల మధ్య నెలకొన్న విభేదాలు ముదిరి పాకాన పడ్డాయి. ఈ క్రమంలో ఒకరిపై ఒకరు పట్టు సాధించే క్రమంలో జరుగుతున్న పరిణామాలు ప్రభుత్వానికి తలవొంపులు తెచ్చేవిగా మారుతున్నాయి. నిఘా వర్గాలకు తెలిసినా పూర్తి స్థాయి సమాచారాన్ని ఉన్నత స్థాయిలో నివేదించక పోవడంతో ప్రభుత్వ ప్రతిష్ట మసకబారుతోందనే విమర్శలు ఉన్నాయి. .ఏపీ ముఖ్యమంత్రి ఉండవల్లి నివాసానికి కూతవేటు దూరంలో. కరకట్ట వెంబడి ఉన్న కొన్ని గెస్ట్‌హౌస్‌ల్లో జరుగుతున్న కార్యకలాపాలపై సందేహాలు వ్యక్తమవుతున్నాయి. కొన్ని సార్లు అసాంఘిక కార్యకలాపాలు జరుగుతున్నాయనే ఆరోపణలు ఉన్నాయి. వీటిలో జరుగుతున్న పార్టీల్లో ఇటీవల ఓ ఉన్నతాధికారిని హనీ ట్రాప్ చేశారనే వార్తల నేపథ్యంలో పార్టీల వ్యవహారం వెలుగులోకి వచ్చింది.కృష్ణా కరకట్ట వెంబడి ఉన్న కొన్ని గెస్ట్‌హౌస్‌లతో పాటు, మంగళగిరి ప్రాంతంలో వారాంతాల్లో ఉన్నత స్థాయి అధికారుల కోసం ఏర్పాటు చేస్తున్న పార్టీల వ్యవహారం తాజాగా వెలుగులోకి వచ్చింది. ప్రభుత్వంలో ఉన్నత స్థాయిలో పనులు చక్కబెట్టే పవర్ బ్రోకర్లు వీటిని నిర్వహిస్తున్నారనే ఆరోపణలు వస్తున్నాయి.కృష్ణానది వెంబడి ఉన్న గెస్ట్‌హౌస్‌లతో పాటు స్విమ్మింగ్ పూల్స్, శిక్షణా కేంద్రాలు ఉన్నాయి. కొందరు ఉన్నతాధికారులు వ్యాయామం కోసం, విరామ సమయాల్లో ఇక్కడ సేదతీరుతున్నట్టు తెలుస్తోంది. ఈ క్రమంలో కొద్ది రోజుల క్రితం జరిగిన పార్టీపై ప్రభుత్వానికి ఫిర్యాదులు అందాయి.అర్ధరాత్రి వరకు సాగిన ఈ పార్టీ వీడియోలను కొందరు సేకరించి ప్రభుత్వానికి చేరవేశారు. ఇదంతా పథకం ప్రకారం జరిగిందనే ఆరోపణలు కూడా ఉన్నాయి. కరకట్ట వెంబడి ఉన్న వనంలో జరిగిన పార్టీపై నిఘా వర్గాలు ప్రభుత్వానికి నివేదిక ఇవ్వడంతో కొందరు అధికారుల బదిలీలు జరిగాయి.మరోవైపు పథకం ప్రకారం పార్టీకి ఆహ్వానించి తనను బలి చేశారని ప్రభుత్వ ఆగ్రహానికి గురైన అధికారి సన్నిహితుల వద్ద వాపోతున్నారు. ఇదంతా కుట్రలో భాగంగా జరిగిందని ఆయన చెబుతున్నారు.కరకట్ట పార్టీలో పాల్గొన్న వారి వ్యవహార శైలిపై ప్రభుత్వం ఆగ్రహంతో ఉన్నా అక్కడ జరిగిన పార్టీ, దాని నిర్వాహకులపై ఎలాంటి చర్యలు లేకపోవడంపై సందేహాలు వ్యక్తం అవుతున్నాయి.ముఖ్యమంత్రి నివాసానికి చేరువలో తరచూ ఈ తరహా కార్యక్రమాలు జరుగుతున్నా వాటిని కట్టడి



చేయక పోవడం వెనుక గుట్టు అంతు చిక్కడం లేదు. ప్రభుత్వంలో కీలక స్థానాల్లో ఉన్న అధికారులకు వల వేసి వారిని ఉచ్చులోకి దించుతున్నారనే ఆరోపణలు వస్తున్నాయి. ప్రభుత్వ శాఖల్లో త పనులు చక్కబెట్టుకోడానికి వారిని ప్రలోభాలకు గురి చేసి పబ్బం గడుపుకుంటున్నారని ప్రచారం జరుగుతోంది.ఇటీవల కృష్ణా తీరంలో జరిగిన పార్టీపై ప్రభుత్వం తీవ్రంగానే స్పందించినా అక్కడ ఏమి జరిగిందో బయటకు పొక్కనివ్వకుండా జాగ్రత్త పడ్డారు. పార్టీలో మద్యానికి మాత్రమే పరిమితమయ్యారా, చట్ట విరుద్ధమైన పనులకు పాల్పడ్డారా అనే దానిపై స్పష్టత రాలేదు. చట్ట విరుద్ధమైన కార్యక్రమాలు జరిగితే ఘటన జరిగిన ప్రదేశంలో పోలీసులు ఏం చర్యలు చేపట్టారనే దానిపై కూడా స్పష్టత లేదు. ఈ తరహా కార్యక్రమాల నిర్వాహకుల్ని కట్టడి చేస్తున్న దాఖలాలు కూడా లేవు. హై ప్రొఫైల్ వ్యక్తుల కనుసన్నల్లో ఈ కార్యక్రమాలు జరుగుతున్నాయనే ఆరోపణలు ఉన్నాయి.ఏపీలో కొందరు అధికారుల తీరుపై తీవ్ర స్థాయిలో విమర్శలు వచ్చినా అవి ముఖ్యమంత్రి వరకు చేరడం లేదనే ఆరోపణలు ఉన్నాయి. కొందరు అధికారులు సన్నిహితులతో కలిసి వసూళ్లకు పాల్పడుతున్నారంటూ ఇటీవల పత్రికల్లో కథనాలు సైతం వెలువడ్డాయి.ఈ క్రమంలో అవినీతి ఆరోపణలు వచ్చిన అధికారులపై ఎలాంటి చర్యలు తీసుకోక పోవడం కూడా చర్చనీయాంశంగా అయ్యింది. కొందరు అధికారుల భార్యలు విజయవాడ నగరంలోని స్టార్ హోటళ్లలో ప్రత్యేకంగా కార్యాలయాలను, బొటిక్‌లు నిర్వహిస్తూ ప్రభుత్వ పనులు చక్కబెడుతున్నారని ప్రతి పనికి రేట్ ఫిక్స్ చేసి వసూలు చేస్తున్నట్టు ప్రచారం జరిగింది.ఆరేడుగురు అధికారులపై తీవ్రమైన అవినీతి ఆరోపణలు వచ్చినా, ఎలాంటి చర్యలు తీసుకోకుండా వారికి క్లీన్ చిట్ ఇచ్చేశారని ఐఏఎస్ అధికారులు గుర్తు చేస్తున్నారు. 2018లో ఓ అధికారి క్రమశిక్షణా రాహిత్యంపై అప్పటి డీజీపీ ఠాకూర్ నివేదిక ఇచ్చినా వాటిపై చర్యలు తీసుకోలేదని, నివేదికలో ఉన్న ఆరోపణల్ని వ్యక్తిగత అంశాలుగా పరిగణించి వదిలేశారని సదరు అధికారి ఇప్పుడు కీలక బాధ్యతల్లో ఉన్నారని, వ్యక్తిగత అలవాట్ల ఆధారంగా కొందరిని టార్గెట్ చేయడం ఏమిటనే చర్చ జరుగుతోంది.

# చెల్లెమ్మకు దారేదీ...

**హైదరాబాద్ పెన్ పవర్:**

వైఎస్ షర్మిల పయనమెటో తెలియడం లేదు. కాంగ్రెస్ పార్టీలో ఉండి ఆమెకు రాజకీయంగా ఎలాంటి పదవి లభించే అవకాశాలు కనిపించడం లేదు. దేశంలో ఇండి కూటమి వచ్చే సంకేతాలు అస్సలు కనిపించడం లేదు. అదే సమయంలో ఆంధ్రప్రదేశ్ లో కూడా కాంగ్రెస్ ఇక కోలుకునే పరిస్థితి లేదు. నాయకులు లేరు. క్యాడర్ లేని పార్టీని ప్రజలు ఆదరించరన్నది అందరికీ తెలిసిందే. మరొక వైపు వైఎస్ షర్మిల నాయకత్వంపై ఉన్న నేతల్లోనూ అసంతృప్తి నెలకొంది. ఆమె మీడియాకు మాత్రమే పరిమితమవుతున్నారని, పీసీసీ చీఫ్ గా పార్టీ బలోపేతానికి ఎలాంటిచర్యలు తీసుకోవడం లేదన్న ఆరోపణలు బలంగా వినిస్తున్నాయి. అనేక మంది కాంగ్రెస్ నేతలు ఇప్పటికే పార్టీని వీడి వెళ్లిపోతున్నారు.. అప్పుడప్పుడు హైదరాబాద్ నుంచి విజయవాడకు రావడం వైఎస్ జగన్ పై తీవ్ర స్థాయిలో విమర్శలు చేయడం, చంద్రబాబు ప్రభుత్వంపై నామమాత్రపు ఆరోపణలకు దిగుతూ ఆమె మమ అనిపించేస్తున్నారు. ఇప్పటికే ముఖ్యమైన నేతలందరూ పార్టీని వదిలి వెళ్లిపోయారు. సొంత జిల్లాలోనూ ఆమెకు గ్రిప్ దొరకడం లేదు. గత ఎన్నికల్లో జగన్ ను ఓడించగలిగానన్న తృప్తి మినహాయించి ఆమెకు రాజకీయంగా ఒరిగిందేమీ లేదు. కాంగ్రెస్ పార్టీలో తన తెలంగాణ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని విలీనం చేసినప్పుడు రాజ్యసభ పదవి ఇస్తామని చెప్పారన్న ప్రచారం జరిగింది. కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ హామీ మేరకే షర్మిల ఈ స్టెప్ తీసుకున్నారని కూడా చెబుతారు. అయితే ఇప్పుడు వైఎస్ షర్మిలను కేంద్ర నాయకత్వం కూడా పట్టించుకునే పరిస్థితి కనిపించడం లేదు. డీకే శివకుమార్ ను ఇటీవల కలసినప్పుడు కూడా ఆయన కూడా రాజ్యసభ విషయంలో తన నిస్సహాయతను వ్యక్తం చేసినట్లు సమాచారం. ఏమీలేని రాష్ట్రంలో చీఫ్ గా ఉన్న నేతకు రాజ్యసభ పదవి ఇవ్వడం అనవసరమని బహుశ కేంద్ర నాయకత్వం భావించి ఉండవచ్చు. కాంగ్రెస్ లో సీనియర్ నేతలు అనేక మంది ఉన్నారు. రాహుల్ గాంధీ, సోనియాకు అత్యంత ఆప్తులైన నేతలు అనేక మంది పెద్దల సభలో తమకు స్థానం దక్కుతుందని భావిస్తున్నారు. ఇటువంటి పరిస్థితుల్లో టెన్ జన్ పథ్ వైఎస్ షర్మిల వైపు చూసే అవకాశాలు కనిపించడం లేదు. ఇప్పుడు కాదు కదా.. వచ్చే ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ పార్టీ ఆంధ్రప్రదేశ్ లో కనీసం ఒక్క స్థానాన్ని కూడా గెలుచుకునే అవకాశాలు కనిపించడం లేదు. పదిహేనే ళ్లన నుంచి అంటే 2014 రాష్ట్ర విభజన జరిగిన తర్వాత కాంగ్రెస్ పార్టీ కోలుకునే పరిస్థితి లేదు. ఇక కోలుకోనే అవకాశాలు కూడా లేవు. టీడీపీ, వైసీపీ వంటి బలమైన పార్టీలు కూడా కాంగ్రెస్ ను కలుపుకుని పోయేందుకు ప్రయత్నించవు. అందుకే తమకు దగ్గరగా ఉన్న ఏమీ ఓటు బ్యాంకులేని కాలం చెల్లిన సిద్ధాంతాలతో పయనిస్తున్న కమ్యునిస్టులతోనే ప్రయాణం సాగించాల్సి ఉంటుంది. అందుకే వైఎస్ షర్మిలకు రాజకీయ భవిష్యత్ కనుచూపు మేరలో కనిపించడం లేదు. ఆమె మరి ఎలాంటి నిర్ణయం తీసుకుంటారన్నది చూడాలి.

# ఏబీవీ లెక్కేంటో...

**కాకినాడ, ఏప్రిల్ 17, పెన్ పవర్:** 2019 ఎన్నికలకు ముందు విశాఖ ఎయిర్ పోర్టులో వైసీపీ అధినేత జగన్మోహన్ రెడ్డిపై జరిగిన కోడికత్తి దాడి కేసుపై కొత్త రాజకీయం ప్రారంభమయింది. రిటైర్డ్ ఐపీఎస్ అధికారి ఏబీ వెంకటేశ్వరరావు అమలాపురంలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన కోడికత్తి శీను కుటుంబాన్ని పరామర్శించారు. శీను తప్పు చేసి ఉండవచ్చు కానీ.. జగన్ మోహన్ రెడ్డి వైఖరి వల్ల ఆ కుటుంబం తీవ్రంగా నష్టపోయిందన్నారు. ఈ అంశంపై వైఎస్ఆర్‌సీపీకి చెందిన పత్రికలో ఓ కథనం వచ్చింది. జగన్ కోడికత్తి శీను దాడి చేసినప్పుడు ఇంటలిజెన్స్ చీఫ్ గా ఏబీవీనే ఉన్నారు. జగన్ పై కోడికత్తి దాడి వెనుక ఆయన ఉన్నారని ఇదే సాక్ష్యమని.. ఆరోపించింది. వైసీపీ నేత గడికోట శ్రీకాంత్ రెడ్డి కూడా అదే ప్రకటన చేశారు. వెంటనే ఏబీ వెంకటేశ్వరరావు సోషల్ మీడియాలో స్పందించారు. జగన్ పై జరిగిన కోడికత్తి దాడి కేసు గురించి, శీనుకు జరిగిన అన్యాయం గురించి, విచారణ గురించి మొత్తం చర్చించడానికి తాను రెడీ అయినా.. అది సాక్షి టీవీలో అయినా సరే సిద్ధమని ప్రకటించారు. జగన్ పై కోడికత్తితో జనపల్లి శ్రీనివాసరావు దాడి చేసినప్పుడు కేసును రాష్ట్ర పోలీసులు దర్యాప్తు చేశారు. అయితే అప్పట్లో పోలీసులపై నమ్మకం లేదని కేంద్ర దర్యాప్తు సంస్థలకు ఇవ్వాలని జగన్ , వైసీపీ తరపున హైకోర్టులో పిటిషన్లు దాఖలయ్యాయి. ఈ విచారణ జరుగుతున్న సమయంలోనే కేంద్రం తాము నేషనల్ ఇన్వెస్టిగేషన్ ఏజెన్సీ తో దర్యాప్తు చేయిస్తామని తెలిపింది. దాంతో కేసు ఏపీ పోలీసుల నుంచి ఎన్ఐఏకు బదిలీ అయింది. ఎన్ఐఏ సహజంగా.. జాతీయ భద్రతతో సంబంధం ఉన్న కీలక కేసుల్నే చూస్తుంది. ప్రస్తుతం మోస్ట్ వాంటెడ్ టెర్రరిస్టు తహవ్వూర్ రాణాను అమెరికా నుంచి తీసుకు వచ్చేలా ఏళ్ల తరబడి ప్రయత్నించి సక్సెస్ అయిన ఇప్పుడు ప్రశ్నిస్తోంది. అలాంటి ఎన్ఐఏ.. జగన్ పై దాడి కేసును సమగ్రంగా పరిశోధించింది. కోడికత్తి శీను దాడి చేయడానికి ఎవరూ పురికొల్పలేదని తేల్చారు. అయితే ఎనఐఏ లాంటి దిగ్గజ సంస్థ దర్యాప్తులో నిజాలు తేలలేదని వైఎస్ఆర్‌సీపీఆరోపిస్తోంది. జగన్ బాధితుడిగా సాక్ష్యం చెప్పడానికి కూడా కోర్టుకు హాజరు కావడం లేదు. దీనిపై తీవ్ర విమర్శలు ఎదుర్కొంటున్నారు. ఆరేళ్లకుపైగా జనపల్లి శ్రీనివాసరావు జైలుకే పరిమితమయ్యారు. జగన్ వీరాభిమాని అయిన జనపల్లి శీను జగన్ కు భారీ మెజార్టీ రావడానికి.. సానుభూతి వచ్చేలా దాడి చేశానని చెబుతూ వస్తున్నారు. కానీ ఆయనపై వైసీపీ నేతలకు మాత్రం అభిమానం లేదు. ఆయన టీడీపీ కుట్ర కారణంగా దాడి చేశారని నమ్ముతున్నారు.

# విజయసాయిరెడ్డికి... వయా బీజేపీనా...

**నెల్లూరు, ఏప్రిల్ 17, పెన్ పవర్:** ఆంధ్రప్రదేశ్ లో రాజ్యసభ ఎన్నికకు సంబంధించి షెడ్యూల్ విడుదలయింది. వైసీపీ ఎంపీ గా ఉన్న విజయసాయిరెడ్డి రాజీనామాతో ఏర్పడిన ఖాళీగా ఉన్న స్థానాన్ని ఎన్నికల కమిషన్ భర్తీ చేయాలని నిర్ణయించింది. ఇందుకోసం ఎన్నికల కమిషన్ షెడ్యూల్ విడుదల చేసింది. ఈ నెల 29వ తేదీ వరకూ ఈ ఎన్నిక కోసం నామినేషన్లను స్వీకరించనున్నారు. 30వ తేదీన నామినేషన్లను పరిశీలించనున్నారు. మే 2వ తేదీ వరకూ నామినేషన్ల ఉపసంహరణకు గడువుగా నిర్ణయించారు. మే 9వ తేదీన ఎన్నికను నిర్వహించనున్నారు. అదే రోజు ఐదు గంటల నుంచి ఓట్ల లెక్కింపు జరగనుంది. దీంతో ఈ స్థానానికి ఎవరు ఎంపిక అవుతారన్న దానిపై పెద్దయెత్తున చర్చ మొదలయింది. ఇప్పటికే అనేక మంది ఆశావహులు మూడు పార్టీల్లోనూ ఉన్నారు. ఇప్పటి వరకూ రాజ్యసభలో జనసేనకు ప్రాధాన్యత లేదు. అయితే ఈసారి జనసేనకు అవకాశమిస్తారా? లేదా టీడీపీ ఈ స్థానం తీసుకుంటుందా? అన్నది చూడాలి. మరోవైపు రాజ్యసభలో తాను సొంతంగా బలం పెంచుకోవడానికి బీజేపీ ఈ రాజ్యసభ స్థానాన్ని కోరే అవకాశాలు ఎక్కువగా కనిపిస్తున్నాయి. ఎందుకంటే విజయసాయిరెడ్డిని ఒప్పించి రాజీనామా చేయించింది బీజేపీ కావడంతో ఆ స్థానాన్ని తమకే ఇవ్వాలని బీజేపీ కోరనుంది. అయితే ఇటీవల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ మాజీ అధ్యక్షుడు సోము వీర్రాజుకు అవకాశం కల్పించాము కాబట్టి ఈ స్థానాన్ని తమకు ఇవ్వాలని టీడీపీ కోరనున్నట్లు తెలిసింది. మరొకవైపు జనసేనకు రాజ్యసభలో అభ్యర్థులు ఎవరూ లేకపోవడంతో ఆ పార్టీ కూడా ఈ స్థానాన్ని కోరే అవకాశాలు ఎక్కువగా కనిపిస్తున్నాయి. అయితే చివరకు బీజేపీదే పై చేయి అవుతుందన్నది రాజకీయ విశ్లేషకుల అంచనాగా వినిపిస్తుంది. ప్రస్తుతం రాష్ట్ర రాజధాని నిర్మాణం, పోలవరం ప్రాజెక్టు పనులు త్వరిత గతిన పూర్తి కావాలంటే కొన్ని పదవులు త్యాగం చేయాల్సి వస్తుందని చంద్రబాబు భావిస్తున్నారు. అందుకే బీజేపీకే విజయసాయిరెడ్డి రాజీనామా చేసిన స్థానాన్ని ఇచ్చే అవకాశముందన్న అంచనాలు కూడా ఎక్కువగా వినిపిస్తున్నాయి. ఈరోజు ఢిల్లీకి వెళుతున్న చంద్రబాబు నాయుడు కేంద్ర పెద్దలతో మాట్లాడే అవకాశముందని కూడా చెబుతున్నారు. సాయిరెడ్డి ఒకే అంటే... మరొక వైపు ఈ స్థానంలో తిరిగి విజయసాయిరెడ్డి పోటీ చేసే విషయాన్ని కూడా కొట్టిపారేయాలేమంటున్నారు. గతంలో వైసీపీ రాజ్యసభ పదవికి రాజీనామా చేసిన ఆర్. కృష్ణయ్య తరహాలోనే విజయసాయిరెడ్డి కూడా తిరిగి బీజేపీలో చేరి రాజ్యసభకు పోటీ చేసేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయన్న ప్రచారం పెద్దయెత్తున జరుగుతుంది. అదే జరిగితే విజయసాయిరెడ్డికే తిరిగి బీజేపీ టిక్కెట్ ఇచ్చే అవకాశాలున్నాయి. విజయసాయిరెడ్డికి బీజేపీ ఢిల్లీ పెద్దలతో ఉన్న సంబంధాలతో ఈ ప్రచారం నిజమయ్యే అవకాశాలు లేకపోలేదు. విజయసాయిరెడ్డి కాకుంటే మాత్రం ఆంధ్రప్రదేశ్ నుంచి మరో కీలక నేతను ఈ పదవికి ఎంపిక చేసే అవకాశాలున్నాయన్నది అందుతున్న సమాచారాన్ని బట్టి తెలుస్తోంది.

# గంటాకు వార్నింగ్...

**విశాఖపట్టణం, ఏప్రిల్ 17, పెన్ పవర్:** మ్మెల్యే గంటా శ్రీనివాసరావుపై టీడీపీ అధినాయకత్వం ఆగ్రహం వ్యక్తం చేసింది. గంటా శ్రీనివాసరావు చేసిన ట్వీట్ ఆంధ్రప్రదేశ్ పరువు తీసేలా ఉందని టీడీపీ అధినాయకత్వం అభిప్రాయపడింది. నిన్న గంటా శ్రీనివాసరావు చేసిన ట్వీట్ వైరల్ గా మారింది. "ఆంధ్రప్రదేశ్ ఆర్థిక రాజధాని విశాఖ నుంచి ఆంధ్రప్రదేశ్ పరిపాలన రాజధాని అమరావతి చేరాలంటే తెలంగాణ రాజధాని హైదరాబాద్ మీదుగా వెళ్లాల్సి రావడం బాధాకరం.ఉదయం 8 గంటలకు విశాఖ ఎయిర్ పోర్టు వచ్చిన నేను విమానంలో హైదరాబాద్ ఎయిర్ పోర్టుకు చేరి అక్కడినుంచి విజయవాడ విమానం క్యాచ్ చేసి గన్నవరం ఎయిర్ పోర్టులో దిగేసరికి మధ్యాహ్నం 1 గంట అయ్యింది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారితో సాయంత్రం సమావేశం కావడానికి విశాఖ నుంచి బయలుదేరిన సీఐఐ, ఫిక్కీ వంటి ట్రేడ్ ప్రతినిధులు కూడా నాలానే హైదరాబాద్ మీదుగా విజయవాడ చేరారు. విశాఖ – విజయవాడ మధ్య ఉదయం వేళల్లో నడిచే రెండు విమానాలు రద్దు చేయడంతో ఈ పరిస్థితి వచ్చింది. దురదృష్టవశాత్తు ఈరోజు మంగళవారం కావడంతో వందేభారత్ రైలు కూడా లేకపోవడంతో రెండు విమానాలు మారి విజయవాడ చేరాల్సి వచ్చింది. ఇది విశాఖ విమాన ప్రయాణీకుల దుస్థితి" అంటూ ట్వీట్ చేశారు.అయితే ఈ ట్వీట్ పై టీడీపీ అధినాయకత్వం గుర్రుగా ఉంది. ఆంధ్రప్రదేశ్ లో అధికారంలో ఉన్న సొంత పార్టీపై ఇలాంటి ట్వీట్లు చేయడం ఏంటని టీడీపీ నాయకత్వం ప్రశ్నిస్తుంది. ఇలా చేయడం పార్టీతో పాటు ప్రభుత్వం పరువు కూడా తీసినట్లవుతుందని అభిప్రాయపడింది. కేంద్రంలోనూ, రాష్ట్రంలోనూ కూటమి ప్రభుత్వం అధికారంలో ఉంది. అలాగే పౌర విమానయానశాఖ మంత్రి కూడా కింజారపు రామ్మోహన్ నాయుడు ఉన్నారు. పార్టీ అంతర్గత సమావేశాల్లోనైనా ఈ విషయాలు మాట్లాడాలి. లేకుంటే నేరుగా తెలుగుదేశం పార్టీకి చెందిన రామ్మోహన్ నాయుడు దృష్టికి తీసుకెళ్లాలి. అంతే తప్పించి ఇలా సోషల్ మీడియాలో పోస్టులు పెట్టి పరువును బజారు కీడ్చటమేంటని టీడీపీ నాయకత్వం ప్రశ్నిస్తుంది. నిన్న గంటా శ్రీనివాసరావు చేసిన ట్వీట్ పై టీడీపీ నాయకత్వం వివరణ ఇవ్వాలని కోరనున్నట్లు తెలిసింది.కావాలనే గంటా శ్రీనివాసరావు ఈ ట్వీట్ చేసినట్లు అర్ధ మవుతుందని అభిప్రాయం వ్యక్తం అవుతుంది. మరోసారి ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలంటూ టీడీపీ అధినాయకత్వం గంటా శ్రీనివాసరావుకు గట్టి వార్నింగ్ ఇచ్చినట్లు సమాచారం. ట్వీట్ ను చూస్తుంటే కావాలని, ప్రభుత్వాన్ని, పార్టీని ఇరుకున పెట్టాన్న ప్రయత్నమే ఆయనలో కనపడుతుందని చంద్రబాబు నాయుడు కూడా ఆగ్రహం వ్యక్తం చేసినట్లు తెలిసింది. మొత్తం మీద టీడీపీ ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు చేసిన ఈ ట్వీట్ మాత్రం పార్టీలో పెద్దయెత్తున చర్చకు దారితీసింది.

# దుబాయి హతుల వారసులకు ఔట్ సోర్సింగ్ ఉద్యోగాలు

## జపాన్ పర్యటన నుంచి స్పందించిన సీఎం రేవంత్ రెడ్డి

మృత దేహాలను త్వరగా స్వదేశానికి తెప్పించాలని అధికారులను ఆదేశించిన సీఎం

ఇటీవల దుబాయిలో హత్యకు గురైన ఇద్దరు తెలంగాణ యువకుల కుటుంబ సభ్యులకు ఔట్ సోర్సింగ్ లో ఉద్యోగాలు ఇవ్వాలని జపాన్ పర్యటన నుంచి ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారని తెలంగాణ రాష్ట్ర ఖనిజాభివృద్ధి కార్పోరేషన్ చైర్మన్, మాజీ ఎమ్మెల్యే అనిల్ ఈరవత్రి ఒక ప్రకటనలో తెలిపారు. నిర్మల్ జిల్లా సోన్ మండల కేంద్రానికి చెందిన అష్టపు ప్రేమ్ సాగర్ తో పాటు, జగిత్యాల జిల్లా ధర్మపురి మండలం దమ్మన్నపేట కు చెందిన స్వర్గం శ్రీనివాస్ లు దుబాయి లో హత్యకు గురైన విషయం తెలిసిందే. దుబాయి నుంచి మృత దేహాలను త్వరగా స్వదేశానికి తెప్పించడానికి చర్యలు తీసుకోవాలని సీఎం అధికారులను ఆదేశించారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి దుబాయి లోని భారత రాయబార కార్యాలయానికి, ఢిల్లీ లోని విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖకు లేఖలు రాశారు. ఎన్నారై అడ్వయిజరీ కమిటీ చైర్మన్ డా. బిఎం వినోద్ కుమార్ బృందం, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్, మాజీ ఎమ్మెల్సీ టి. జీవన్ రెడ్డి లు మృతుల కుటుంబాలను పరామర్శించారు.

# స్టెయిన్ చెప్పిన రోజు వచ్చేసింది.. వాంఖడేలో 300 పరుగులు ఖాయమా..



**హైదరాబాద్ పెన్ పవర్:** సౌతాఫ్రికా దిగ్గజ ఫాస్ట్ బౌలర్ డేల్ స్టెయిన్ ఐపీఎల్ 2025 ప్రారంభమైన రెండు రోజులకే ఏ మ్యాచ్ లో 300 పరుగులు వస్తాయో జోస్యం తెలిపాడు. 2025 మార్చి 24 న "చిన్న జోస్యాన్ని చెబుతున్నాను. ఏప్రిల్ 17 న ఐపీఎల్ లో మనం తొలిసారి 300 పరుగుల స్కోర్ ను చూస్తాము". అని స్టెయిన్ తన ఎక్స్ లో రాసుకొచ్చాడు. స్టెయిన్ చెప్పిన రోజు రానే వచ్చింది. ఐపీఎల్ 2025 లో భాగంగా గురువారం (ఏప్రిల్ 17) ముంబై ఇండియన్స్ తో, సన్ రైజర్స్ హైదరాబాద్ తలపడనుంది. ముంబై వాంఖడే వేదికగా జరగనున్న ఈ మ్యాచ్ లో పరుగుల వరద ఖాయంగా కనిపిస్తుంది. ఇరు జట్లలో పవర్ ఫుల్ హిట్టర్లు ఉండడంతో స్టెయిన్ ఈ మ్యాచ్ లో 300 పరుగులు వస్తాయని అంచనా వేశాడు. హెడ్, అభిషేక్ శర్మ, క్లాసన్, ఇషాన్ కిషాన్, నితీష్ రెడ్డిలతో సన్ రైజర్స్ దుర్భేధ్యంగా ఉంది. మరోవైపు ముంబై జట్టులో రోహిత్ శర్మ, విల్ జాక్స్, సూర్య కుమార్ యాదవ్, తిలక్ వర్మ, హార్దిక్ పాండ్య వంటి అంతర్జాతీయ స్టార్లు ఉన్నారు. ఆదివారం (మార్చి 23) సన్ రైజర్స్, రాజస్థాన్ రాయల్స్ జట్ల మధ్య జరిగిన మ్యాచ్ లో ఏకంగా 528 పరుగులు నమోదయ్యాయి. ఆ తర్వాత పంజాబ్ కింగ్స్, సన్ రైజర్స్ హైదరాబాద్ జట్ల మధ్య జరిగిన మ్యాచ్ లో 492 పరుగులు వచ్చాయి. నేడు జరగనున్న మ్యాచ్ లో 300 పరుగులు రాకపోయినా ఈ రెండు భారీ స్కోర్ వచ్చేలా ఉంది. ఐపీఎల్ ఇప్పటివరకు 300 పరుగులు నమోదు కాలేదు. చాలా జట్లు 250 కి పైగా పరుగులు సాధించినా 300 పరుగుల స్పెషల్ మ్యాజిక్ ఫిగర్ ను ఇప్పటివరకు ఏ జట్టు టచ్ చేయలేదు. బ్యాటింగ్ పిచ్ లు, బ్యాటర్ల హవాతో

ఐపీఎల్ లో బౌలర్ల కష్టాలు కొనసాగుతున్నాయి. భారీ హిట్టింగ్ తో బౌలర్లను బ్యాటర్లు దడిపిస్తున్నారు. ప్రస్తుతం జరుగుతున్న ఐపీఎల్ సీజన్ లో 300 పరుగులు బాదడం ఖాయంగా కనిపిస్తుంది. అభిమానులు కూడా ఈ సారి 300 పరుగులు వస్తాయని ధీమా వ్యక్తం చేస్తున్నారు. ఈ టోర్నీలో సన్ రైజర్స్ హైదరాబాద్ జట్టుతో పాటు ముంబై ఇండియన్స్ తడబడుతుంది. రెండు జట్లు కూడా ఆడిన 6 మ్యాచ్ ల్లో 2 విజయాలు సాధించి.. మరో నాలు మ్యాచ్ ల్లో ఓడిపోయాయి. ఈ రోజు జరగబోయే మ్యాచ్ కు ఇరు జట్లకు అత్యంత కీలకం. ఈ మ్యాచ్ లో ఓడిపోయిన జట్టు ప్లే ఆఫ్ అవకాశాలను సంక్లిష్టం చేసుకుంటుంది.

# రోహిత్‌ను చూసి చాలా నేర్చుకున్నా: ట్రావిస్ హెడ్

**ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ రోహిత్‌పై హెడ్ ప్రశంసలు**

**హిట్‌మ్యాన్ ఆటను చూస్తూ ఎంజాయ్ చేస్తానన్న సన్‌రైజర్స్ ఓపెనర్**



**హైదరాబాద్ పెన్ పవర్:** ముంబయి ఇండియన్స్ (ఎంఐ) మాజీ కెప్టెన్ రోహిత్ శర్మపై సన్‌రైజర్స్ హైదరాబాద్ (ఎస్ఆర్‌హెచ్) ఓపెనర్ ట్రావిస్ హెడ్ ప్రశంసలు కురిపించాడు. ముంబయిలోని వాంఖడేలో ఈరోజు ఇరుజట్లు తలపడనున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఈ విధ్వంసకర ఓపెనర్ ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ... "హిట్‌మ్యాన్‌తో ఎప్పుడూ సమయం స్పెండ్ చేయలేకపోయినా అతడిని చూసి చాలా నేర్చుకున్నా. రోహిత్ క్రికెట్ ఆడే విధానం చాలా ప్రత్యేకం. అతడి ఆటను చూస్తూ ఎంజాయ్ చేస్తా. రెండేళ్లుగా కెప్టెన్‌గా, ఓపెనర్‌గా టీమిండియాను నడిపిస్తున్న విధానం స్ఫూర్తిదాయకం" అని హెడ్ చెప్పుకొచ్చాడు. ఇక ఈ సీజన్‌లో ఎంఐ, ఎస్ఆర్‌హెచ్ రెండు జట్లు కూడా ఇప్పటివరకు ఆశించిన స్థాయిలో రాణించలేదనే చెప్పాలి. ముంబయి ఆడిన 6 మ్యాచ్‌లలో రెండు విజయాలతో పాయింట్ల పట్టికలో ఏడో స్థానంలో కొనసాగుతుంటే... హైదరాబాద్ తొమ్మిదో స్థానంలో ఉంది. అయితే, ఈ రెండు టీమ్స్ తాము ఆడిన తమ ఆఖరి మ్యాచ్‌లను విజయాలతో ముగించాయి. అంతకుముందు వరుస పరాజయాలతో సతమతమైన ఇరు జట్లు ఎట్టకేలకు గెలుపు బాటపట్టాయి. దీంతో ఇవాళ్టి మ్యాచ్ ఆసక్తికరంగా ఉంటుందనడంలో ఎలాంటి సందేహం లేదు.

# ఢిల్లీ బౌలింగ్ కోచ్‌కు బీసీసీఐ భారీ జరిమానా.. ఎందుకంటే..?




**హైదరాబాద్ పెన్ పవర్:** ఐపీఎల్ 2025 లో బుధవారం (ఏప్రిల్ 16) రాజస్థాన్ రాయల్స్, ఢిల్లీ క్యాపిటల్స్ మధ్య జరిగిన మ్యాచ్ క్రికెట్ ఫ్యాన్స్ ను థ్రిల్ కు గురి చేసింది. అత్యంత ఉత్కంఠ భరితంగా జరిగిన ఈ మ్యాచ్ మొదట టై అయింది. సూపర్ ఓవర్ థ్రిల్లర్ లో రాజస్థాన్ రాయల్స్ పై ఢిల్లీ క్యాపిటల్స్ అద్భుత విజయాన్ని నమోదు చేసింది. 12 పరుగుల లక్ష్య ఛేదనలో ఢిల్లీ ఒక రెండు బంతులు మిగిలి ఉండగానే థ్రిల్లింగ్ విక్టరీ కొట్టింది. సూపర్ ఓవర్ జరుగుతున్న సమయంలో ఢిల్లీ క్యాపిటల్స్ బౌలింగ్ కోచ్ మునాఫ్ పటేల్ ఐపీఎల్ రూల్ కోడ్ ఉల్లంఘించినట్టు తేలింది.

డగౌట్ లో నాలుగో అంపైర్ తో గొడవ పడ్డాడు. బౌండరీ బయట ఉన్న మునాఫ్ పటేల్.. తన జట్టులో ఒక ప్లేయర్ కు ఏదో మెసేజ్ చెప్పి అతడిని గ్రౌండ్ లోకి పంపేందుకు ప్రయత్నించాడు. అయితే అక్కడే ఉన్న నాలుగో అంపైర్ పర్మిషన్ ఇవ్వలేదు. దీంతో ఢిల్లీ బౌలింగ్ కోచ్ అంపైర్ తో వాగ్వాదానికి దిగాడు. ఆర్టికల్ 2.20 ప్రకారం మునాఫ్ పటేల్ ఆట రూల్స్ కు విరుద్ధంగా ప్రవర్తించినట్టు తేలింది. ఢిల్లీ క్యాపిటల్స్ బౌలింగ్ కోచ్ మునాఫ్ పటేల్ కు బీసీసీఐ భారీ జరిమానా విధించింది. ఐపీఎల్ రూల్స్ బ్రేక్ చేసినందుకు మునాఫ్ కు మ్యాచ్ ఫీజులో 25% ఫైన్ వేశారు. దీంతో పాటు ఒక డీమెరిట్ పాయింట్ విధించబడింది. జేమ్స్ హెూప్స్ స్థానంలో 2025 సీజన్‌కు ఢిల్లీ క్యాపిటల్స్ బౌలింగ్ కోచ్ గా మునాఫ్ పటేల్ ను నియమించారు. 2018లో ప్రొఫెషనల్ క్రికెట్ నుంచి రిటైరైన మునాఫ్ తన కెరీర్‌లో తొలిసారి హై ప్రొఫైల్ కోచింగ్ బాధ్యతలు చేపడుతున్నాడు. మునాఫ్ ఇండియా తరపున అన్ని ఫార్మాట్లలో 86 ఇంటర్నేషనల్ మ్యాచ్‌లు ఆడి 125 వికెట్లు పడగొట్టాడు. ఐపీఎల్‌లో రాజస్తాన్ రాయల్స్ (2008), ముంబై ఇండియన్స్ (2013)కు ప్రాతినిథ్యం వహించాడు.

# ట్రెడిషనల్ టచ్ లో దిశా పటాని హై గ్లామర్ ట్రీట్



కృతి శెట్టి తన సమ్మర్ చిక్ లుక్‌లో మెరుస్తోంది

బాలీవుడ్ గ్లామర్ డాల్ దిశా పటానీ ఎంత స్టైలిష్‌గా ఉండాలో మరోసారి నిరూపించింది. తాజాగా ఆమె ఓ ఈవెంట్‌కు హాజరైన సమయంలో ధరించిన ఆరెంజ్ కలర్ ఔట్‌ఫిట్ ఇప్పుడు సోషల్ మీడియాలో ట్రెండ్ అవుతోంది. అందమైన చీరకు మ్యాచింగ్ బ్లౌజ్, డీప్ నెక్ డిజైన్‌తో క్లాసీగా, మోడరన్‌గా కనిపించిన దిశా పటానీ లుక్కు నెటిజన్లను ముగ్ధులను చేస్తోంది. ఈ ఫొటోల్లో దిశా కవర్ చేసిన ఎక్స్‌ప్రెషన్స్, ఆమె హుందా చిరునవ్వు చూసిన వారెవ్వరైనా ఫిదా అవ్వాల్సిందే. అందంతో పాటు స్టైల్‌కు ప్రాధాన్యత ఇచ్చే దిశా.. ఈసారి తన గ్లామర్ టచ్తో ఆకట్టుకుంది. కేప్ పైను వర్క్ ఉన్న ఈ దుస్తులు ఆమెపై ఎంతో గ్రేస్‌ని చూపించాయి. జ్యూవెలరీ, వేవీ హేర్ స్టైల్‌తో ఆమె లుక్ మరింత మెరిసిపోయింది. దిశా పటానీ కెరీర్ విషయానికొస్తే.. మోడలింగ్‌తో తన ప్రయాణం మొదలుపెట్టి, 'లోఫర్' సినిమా ద్వారా తెలుగు ప్రేక్షకులను పలకరించింది. ఆ తర్వాత బాలీవుడ్‌కు వెళ్లిన దిశా, 'ఎమ్.ఎస్.ధోనీ: ది అన్‌టోల్డ్ స్టోరి', 'బాఘీ 2', 'మలంగ్', 'ఏక్ విలన్ రిటర్న్స్' వంటి సినిమాల్లో నటించి స్టార్ హీరోయిన్‌గా గుర్తింపు తెచ్చుకుంది. ఆమె స్టంట్స్, డ్యాన్స్‌లు కూడా యువతలో మంచి ఫాలోయింగ్ తెచ్చాయి. ప్రస్తుతం దిశా పటానీ పాన్ ఇండియా ప్రాజెక్ట్స్ మీద దృష్టి పెట్టింది. ప్రభాస్‌తో 'కల్కి 2898 ఏ.డి.'లో కూడా ఆమె కీలక పాత్రలో కనిపించిన విషయం తెలిసిందే. ఆమె నటనతో పాటు గ్లామర్ అందాల గురించి కూడా సోషల్ మీడియాలో నిత్యం చర్చ జరుగుతూనే ఉంటుంది. ఇప్పుడు వచ్చిన ఈ ఫొటో షూట్ కూడా దిశా హాట్ ఇమేజ్‌ను మరింత పెంచేసింది. ఇక ఈ లుక్స్ చూసిన నెటిజన్లు "ఫైర్!", "అందానికి నిర్వచనం ఈమె", "ఎక్స్‌ప్రెషన్‌లో క్లాస్", అంటూ కామెంట్స్ పెట్టుతు న్నారు. నిజంగానే దిశా ఈ ఫొటో లుక్‌తో మరోసారి హాట్ టాపిక్ అయ్యింది. తెరపైనే కాకుండా సోషల్ మీడియా లెవెల్లోనూ ఆమె జోరు అదే స్థాయిలో నడుస్తోంది.





బ్లూ లెహంగాలో దివి యొక్క క్లాసీ లుక్ హృదయాలను గెలుచుకుంది

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, Published at D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS, D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Editor: G.APPARAO, (Responsible for selection of news under the PRB Act ) RNI : APTEL/2014/58046 e-mail:penpower9@gmail.com